www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
దినపత్రిక
ప్రజల గొంతుక...
ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్   సంపుటి : 16   సంచిక : 141   ఆదివారం, ఫిబ్రవరి 15, 2026, పేజీలు - 12   వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad






**తెలంగాణలో మారుతున్న సమీకరణాలు**
**కనీసం 20 కైవసం చేసుకునేలా కసరత్తు**
**మంత్రులు, పార్టీ నేతలతో సిఎం రేవంత్ సమీక్ష**
**ఆయారామ్ గయారామ్‌ల హడావిడి**
**సిఎం రేవంత్‌తో భేటీ అయిన వడ్డేపల్లి కౌన్సిలర్లు**




## హంగ్ మున్సిపాలిటీలపై
# కాంగ్రెస్ నజర్

**హైదరాబాద్,ఫిబ్రవరి 14 :** మున్సిపల్ ఎన్నికల ఫలితాల తరవాత సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. మరోవైపు ఛైర్మన్లు, వైఎస్ ఛైర్మన్ల ఎంన్నికపై అనుసరించాల్సిన వ్యూహంపై సిఎం రేవంత్ రెడ్డి సమీక్షించారు. ప్రధానంగా రాష్ట్రంలో హంగ్ ఏర్పడిన మున్సిపాలిటీల్లో స్వతంత్ర అభ్యర్థులే కీలకంగా మారనున్నారు. మ్యాజిక్ ఫిగర్ దాటని మున్సిపాలిటీలను హస్తగతం చేసుకునేందుకు అధికార కాంగ్రెస్ పార్టీ కసరత్తు ముమ్మరం చేసింది. ఈ క్రమంలోనే జూబ్లీహిల్స్‌లోని సిఎం క్యాంపు కార్యాలయంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రులతో సీఎం రేవంత్‌రెడ్డి సమావేశమయ్యారు. మున్సిపాలిటీ, కార్పొరేషన్ ఎన్నికల ఫలితాలు.. తదుపరి కార్యాచరణపై చర్చించారని సమాచారం. మిగతా2లో...

## ఉన్నంతలో మెరుగైన బడ్జెట్
# అందించాం


**● ఆదాయం తక్కువ - ఖర్చులు ఎక్కువ ● అది వారసత్వంగా వస్తున్న ప్రక్రియ ● బడ్జెట్‌పై సిఎం చంద్రబాబు వ్యాఖ్యలు**



**అమరావతి,ఫిబ్రవరి 14 :** ప్రస్తుత పరిస్థితుల్లో మెరుగైన బడ్జెట్‌ను ప్రవేశపెట్టామని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. రెండుమూడేళ్లలో మరింత మెరుగైన బడ్జెట్ ప్రవేశపెడతామన్నారు. వైకాపా విధ్వంసం నుంచి కోలుకోవడానికి ఇంకా సమయం పడుతుందని చెప్పారు. రాష్ట్ర బడ్జెట్‌పై ఆయన స్పందిస్తూ.. ఇబ్బందులు అధిగమించి ఇప్పుడిప్పుడే ట్రాక్ ఎక్కుతున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో సమస్యలు ఇంకా చాలా ఉన్నాయని చెప్పారు. ఆదాయం తక్కువ - ఖర్చులు ఎక్కువ అనేది వారసత్వంగా వచ్చింది. కేంద్ర సహకారంతో మేనేజ్ చేసుకుంటూ వస్తున్నాం. వ్యవసాయం, సేవారంగాల నుంచి ఎక్కువ మిగతా2లో...

## దేశ భద్రతను కాంగ్రెస్ ప్రమాదంలో
# పడేస్తుంది

**ఈశాన్య ప్రాంతాన్ని అష్టలక్ష్మిగా పరిగణిస్తున్నాం!**
**అసోంకు కీలకం కానున్న రాబోయే ఐదేళ్లు**
**ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు**



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 14 :** కాంగ్రెస్ ఎల్లప్పుడూ దేశ భద్రతను ప్రమాదంలో పడేస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు. దేశాన్ని ముక్కలు చేయాలని కలలు కనేవారిని, ఈశాన్య ప్రాంతాన్ని భారత్ నుంచి వేరు మిగతా2లో...

## అమెరికా ఒప్పందంతో
# రైతులకు తీవ్ర నష్టం

**● వస్త్ర పరిశ్రమ, పత్తి రైతులు తీవ్రంగా నష్టపోతారు ● ఒప్పందంపై భ్రమలు కల్పిస్తున్న ప్రధాని మోదీ ● కాంగ్రెస్ లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ**



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 14 :** అమెరికాతో మోదీ సర్కార్ చేసుకున్న ఒప్పందం కారణంగా దేశంలో వస్త్ర పరిశ్రమ, పత్తి రైతులు తీవ్రంగా నష్టపోతారని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మరోసారి ఆరోపించారు. ప్రధాని, ఆయన కేబినెట్ మంత్రులు ప్రజల్లో భ్రమలు కల్పిస్తున్నారని ఆయన ఎక్స్‌లో దుయ్యబట్టారు. అమెరికా నుంచి పత్తిని దిగుమతి చేసుకుంటేనే, భారత వస్త్ర పరిశ్రమకు సుంకాల మినహాయింపు మిగతా2లో...

## కరీంనగర్ మేయర్ పీఠం
# బిజెపిదే

**కాంగ్రెస్, బిఆర్ఎస్ కుమ్మక్కు రాజకీయాలను తిప్పికొడుతాం**
**ప్రజాతీర్పును కాలరాసేలా కుట్రలు**
**కేంద్రమంత్రి బండి సంజయ్**



**హైదరాబాద్,ఫిబ్రవరి 14 :** అధికార పార్టీ కాంగ్రెస్‌తో బీఆర్ఎస్, ఎంఐఎం అనైతిక పొత్తులు పెట్టుకొని భాజపాని మున్సిపల్ ఎన్నికల్లో ఓడించాలని చూసినా.. ప్రజలు మాత్రం తమని ఆశీర్వదించారని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించిన ఆయన.. అత్యధిక స్థానాలు చేజిక్కించుకున్న తామే కరీంనగర్ మేయర్ పీఠం పక్కా ప్లాన్‌తో వ్యూహాత్మకంగా దక్కించుకోబోతున్నామని స్పష్టం చేశారు. ప్రజల నిర్ణయానికి వ్యతిరేకంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ వ్యవహరిస్తే.. వారి మధ్య ఉన్న లోపాయికారి ఒప్పందం మిగతా2లో...



## మున్సిపల్ ఫలితాల ప్రభావం అసెంబ్లీపై ఉండదు

**ఇవి స్థానిక రాజకీయాల ఆధారంగా జరిగినవే**
**అయినా గణనీయంగా తమ బలాన్ని పెంచుకున్నాం**
**మీడియాతో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్**

**హైదరాబాద్,ఫిబ్రవరి 14 :** తెలంగాణలో ఇటీవల జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాల ప్రభావం రానున్న అసెంబ్లీ ఎన్నికలపై ఉండదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ ఫలితాల ప్రభావం అసెంబ్లీ ఎన్నికలపై ఉండదని వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో ఫలితాలే దీనికి స్పష్టమైన ఉదాహరణ అని ఆయన అన్నారు. పార్లమెంట్ ఎన్నికల నుంచి పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గణనీయంగా మెరుగుపడిందని కేటీఆర్ తెలిపారు. మిగతా2లో...

## రూ.1,60,504 కోట్ల విలువైన పనులకు
# కేబినేట్ ఆమోదం

**● అస్సాంలో అండర్ వాటర్ రివర్ టన్నెల్ నిర్మాణం**
**● ఢిల్లీ- అంబాల మధ్య మూడు, నాలుగో రైల్వే లైన్ ఏర్పాటు**




**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 14 :** ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన శనివారం జరిగిన కేంద్ర సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ భేటీకి కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా, అశ్విని వైష్ణవ్ తదితరులు హాజరయ్యారు. ప్రధానంగా ప్రధానమంత్రి కార్యాలయం పేరును 'సేవతీర్థ్'గా మార్చాలని నిర్ణయం తీసుకున్నారు. అలాగే రూ.1,60,504 కోట్ల విలువైన పనులను చేపట్టాలని కేంద్ర సర్కార్ నిర్ణయించింది. అస్సాంలో అండర్ వాటర్ రివర్ టన్నెల్ నిర్మాణానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. రోహుపూర్ -నుమాలిఘర్ మధ్య అండర్ వాటర్ రోడ్డు టన్నెల్ ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదించింది. 34 కిలోమీటర్ల మేర అండర్ మిగతా2లో...

## ఎక్స్ అఫీషియో సభ్యులకు
# ఓటు హక్కు




**- రాష్ట్ర ఎన్నికల సంఘం స్పష్టీకరణ**

**హైదరాబాద్,ఫిబ్రవరి 14 :** మున్సిపల్ పరోక్ష ఎన్నికలపై రాష్ట్ర ఎన్నికల సంఘం కీలక ప్రకటన జారీ చేసింది. మేయర్, డిప్యూటీ మేయర్, మున్సిపల్ ఛైర్‌పర్సన్, వైస్ ఛైర్‌పర్సన్ ఎన్నికల్లో ఎక్స్‌అఫీషియో సభ్యుల ఓటుహక్కుపై స్పష్టతనిచ్చింది. తెలంగాణ మున్సిపాలిటీస్ చట్టం-2019 ప్రకారం.. రాజ్యసభ సభ్యులు, ఎమ్మెల్సీలు, ఇతర ఎక్స్‌అఫీషియో సభ్యులకు ఓటు హక్కు తప్పనిసరి అని తెలిపింది. మున్సిపల్ పరిధిలో ఓటరుగా నమోదు కానివారు ఓటు వేసేందుకు అనర్హులని సీఈసీ స్పష్టం చేసింది. హైకోర్టు తీర్పు మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం కొత్త మార్గదర్శకాలు విడుదల చేసింది. మున్సిపల్ పరిధిలో ఓటరుగా నమోదు కాకుండా ఎక్స్‌అఫీషియో సభ్యులుగా ఓటువేసే వారిని అనర్హులుగా పరిగణిస్తారని, వారి ఓట్లు చెల్లవని న్యాయస్థానం తెలిపింది. మిగతా2లో...

# హంగ్ మున్సిపాలిటీలపై కాంగ్రెస్ నజర్

(మొదటి పేజీ తరువాయి)

ప్రధానంగా 38 హంగ్ మున్సిపాలిటీలపై చర్చ జరగనుంది. వీటిలో ఎక్కువ స్థానాలు కాంగ్రెస్ దక్కించుకునేలా మంత్రులకు సీఎం దిశానిర్దేశం చేసినట్లుగా ప్రచారం సాగుతోంది. 20కిపైగా హంగ్ మున్సిపాలిటీలు 'హస్త'గతం అవుతాయని ఆ పార్టీ నాయకత్వం అంచనా వేస్తోంది. ఈ సమావేశానికి పలువురు సీనియర్ నేతలూ హాజరయ్యారు. ఇకపోతే తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల ఫలితాల అనంతరం ఎన్నికల్లో గెలిచిన పలువురు స్వతంత్ర అభ్యర్థులు తమకు నచ్చిన పార్టీల్లో చేరుతున్నారు. ఇంద్రేశం మున్సిపాలిటీ 2వ వార్డు కౌన్సిలర్ లావణ్య, ఇస్నాపూర్ 10వ వార్డు కౌన్సిలర్ రాహుల్‌రెడ్డి బీఆర్ఎస్‌లో చేరారు. మరోవైపు నారాయణపేట పదో వార్డు స్వతంత్ర కౌన్సిలర్ జయశ్రీ భాజపాలో చేరారు. హైదరాబాద్‌లో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు సమక్షంలో కాషాయం కండువా కప్పుకొన్నారు. నారాయణపేటలో మొత్తం 24 స్థానాలకు భాజపా 11 స్థానాలు గెలుచుకుంది. స్వతంత్ర అభ్యర్థి చేరికతో భాజపా సభ్యుల సంఖ్య 12కి చేరింది. దీంతో నారాయణపేట మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఎన్నికలో ఎక్స్ అఫిషియో ఓటు కీలకం కానుంది.

ఇప్పటికే బెల్లంపల్లి మున్సిపాలిటీలో కాంగ్రెస్‌కు చెందిన ఇద్దరు, భాజపాకు చెందిన ఒక కౌన్సిలర్ కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. అక్కడ మొత్తం 34 స్థానాలు ఉండగా.. కాంగ్రెస్‌కు 14, బీఆర్ఎస్‌కు 14, స్వతంత్రులకు 5, భాజపాకు 1 స్థానం దక్కాయి. దీంతో ఆ పార్టీ బలం 17కు చేరింది. ఈ నెల 16న ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నిక నిర్వహించనున్నారు. మరోవైపు జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మున్సిపాలిటీని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ కైవసం చేసుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఫార్వర్డ్ బ్లాక్‌కు చెందిన 8 మంది కౌన్సిలర్లు హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. వడ్డేపల్లి శ్రీనివాస్ నేతృత్వంలో కౌన్సిలర్లు కుర్వ పావని, శారద, మంజుల, యుగేందర్‌రెడ్డి, దేవమ్మ, విజయ్‌భాస్కర్, జయశ్రీ, తిమ్మప్ప నగరానికి చేరుకొని సీఎంతో భేటీ అయ్యారు. మీడియాతో కౌన్సిలర్లు మాట్లాడుతూ.. తాము కాంగ్రెస్ పార్టీలో చేరట్లేదని స్పష్టం చేశారు. మున్సిపాలిటీ అభివృద్ధి కోసమే సీఎంను కలిసినట్లు చెప్పారు. తెలంగాణ జాగృతి పార్వర్డ్ బ్లాక్ ద్వారా పోటీ చేసింది. అయితే అభివృద్ధికి సహకరిస్తామని సీఎం హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

# దేశ భద్రతను కాంగ్రెస్ ప్రమాదంలో పడేస్తుంది

(మొదటి పేజీ తరువాయి)

చేయాలని నినాదాలు చేసేవారిని హస్తం పార్టీ సమర్థిస్తుందని విమర్శించారు. దేశాన్ని విభజించాలనుకునేవారే కాంగ్రెస్ ఆరాధకులుగా మారుతారని అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో ముస్లిం లీగ్ దేశాన్ని విభజించిందని, ఇప్పుడు నేటి కాంగ్రెస్ 'ముస్లిం లీగ్ మావోయిస్టు కాంగ్రెస్'గా మారిందని దుయ్యబట్టారు. అందుకే కాంగ్రెస్ పట్ల అసోం ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అసోంలోని గువాహటిలో జరిగిన ర్యాలీలో ఈ మేరకు మోదీ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అసోం ఆకలితో అలమటించిందని ప్రధాని మోదీ ఆరోపించారు. అలాగే భయం గుప్పిట్లో ఉందన్నారు. అభివృద్ధి కోసం నిధులు ఇవ్వకుండా తప్పించుకునే హస్తం పార్టీ అసోంను అభివృద్ధి చేయగలదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో కేంద్రం నుంచి అసోం పన్ను వాటాగా రూ.10,000 కోట్లు మాత్రమే అందుకునేదన్నారు. ఇప్పుడు బీజేపీ సర్కార్ హయాంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో కన్నా 5 రెట్లు ఎక్కువను పన్ను వాటాగా అందుకుంటోందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ విస్మరించిన ఈశాన్య ప్రాంతాలకు తాము భక్తితో సేవ చేస్తున్నామని పేర్కొన్నారు. కాంగ్రెస్ అసంతృప్తికి అతిపెద్ద కారణం ఓటు బ్యాంకు రాజకీయాలే. హస్తం పార్టీ ఎప్పుడూ అసోంను ఎన్నికల కోణంలోనే చూసింది. ఆ పార్టీ హయాంలో కేంద్ర ప్రభుత్వ పథకాలు అసోంకు చేరడానికి సంవత్సరాల కాలం పట్టింది. కానీ బీజేపీ ఎల్లప్పుడూ అసోం, ఈశాన్య ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూనే ఉంది. కొంతకాలం క్రితం దేశంలో మొట్టమొదటి స్లీపర్ వందే భారత్ రైలు అసోం నుంచే ప్రారంభమైంది. సెమీకండక్టర్ రంగంలో అసోం వృద్ధి ఇంజిన్‌గా మారుతోంది. ఇక్కడ తయారయ్యే చిప్‌ల గురించి అసోం టీ లాగా ప్రపంచవ్యాప్తంగా చర్చించుకునే రోజు ఎంతో దూరంలో లేదు. ఆ రాష్ట్ర వృద్ధి ప్రయాణాన్ని చాయ్ నుంచి చిప్స్ వరకు చూడవచ్చని అన్నారు. కాంగ్రెస్ హయాంలో 3జీ, 4జీ టెక్నాలజీ వచ్చిందని, అలాగే 2+ స్కామ్ కూడా వచ్చిందని మోదీ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ దశాబ్దాల పాలనలో ఎయిమ్స్‌ల గురించి పట్టించుకోలేదన్నారు. కనెక్టివిటీ పెరిగే కొద్దీ ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయి. ఇటీవల గువాహటిలో పరీక్ష పే చర్చ కార్యక్రమం జరిగింది. బ్రహ్మపుత్ర నదిపై క్రూయిజ్‌లో విద్యార్థులతో నేను చర్చించాను. రాబోయే ఐదేళ్లు అసోంకు చాలా కీలకం." అని మోదీ పేర్కొన్నారు. అసోం అభివృద్ధిలో, ప్రజల జీవితాల్లో బ్రహ్మపుత్ర నదిది ప్రముఖ పాత్ర అని మోదీ పేర్కొన్నారు. కానీ కాంగ్రెస్ 70 ఏళ్ల పాలనలో బ్రహ్మపుత్ర నదిని దాటడం ఎల్లప్పుడూ పెద్ద సవాలుగా ఉండదేదని ఆరోపించారు. దాదాపు 7 దశాబ్దాల పాలనలో ఆ పార్టీ బ్రహ్మపుత్ర నదిపై కేవలం 3 వంతెనలను మాత్రమే నిర్మించాయన్నారు. గత 10-11 ఏళ్లలో బీజేపీ సర్కార్ బ్రహ్మపుత్ర నదిపై ఐదు పెద్ద వంతెనలను పూర్తి చేసిందని తెలిపారు. కాంగ్రెస్ అసోంకు సమస్యలను మాత్రమే ఇచ్చిందని, బీజేపీ మాత్రం వాటికి పరిష్కారాలను చూపిందన్నారు.

# అమెరికా ఒప్పందంతో రైతులకు తీవ్ర నష్టం

(మొదటి పేజీ తరువాయి)

ఉంటుందనే విషయాన్ని ఎందుకు దాచారని ఆయన ప్రశ్నించారు. బంగ్లాదేశ్ కూడా భారత్ నుంచి పత్తి దిగుమతులను నిలిపివేసే సంకేతాలు ఇస్తోందని, తద్వారా రైతులకు నష్టం జరుగుతుందని రాహుల్ గాంధీ ఆరోపించారు. దూరదృష్టి గల ప్రభుత్వం అయితే పత్తి రైతులు, టెక్స్‌టైల్ ఎగుమతిదారుల ప్రయోజనాలను కాపాడేలా ఒప్పందం చేసుకునేదని రాహుల్ అన్నారు. భారత్‌లోని టెక్స్‌టైల్ రంగం 5 కోట్ల కుటుంబాలకు ఉపాధినిస్తోంది. నరేంద్ర మోదీ అమెరికాతో చేసుకున్న ఒప్పందం భారత టెక్స్‌టైల్ రంగాన్ని అంతం చేస్తుంది. ఈ విషయం నరేంద్ర మోదీకి, మొత్తం భారతదేశానికి తెలుసు. అదే నేను పార్లమెంటులో చెప్పాను. బంగ్లాదేశ్‌కు 0% పన్ను, భారత్‌కు 18% పన్ను విధిస్తున్నారు. అందువల్ల భారత టెక్స్‌టైల్ పరిశ్రమను బంగ్లాదేశ్ టెక్స్‌టైల్ పరిశ్రమ దెబ్బతీస్తుంది. మనకు కూడా ఆ రాయితీ కావాలంటే అమెరికా నుంచి పత్తిని దిగుమతి చేసుకోవాలని కేంద్రమంత్రి ఒకరు చెప్పారు. కానీ అసలు నిజం ఏమిటంటే మన పత్తి బంగ్లాదేశ్‌కు వెళ్తుంది. మన పత్తి ద్వారానే భారత్‌లో టెక్స్‌టైల్ మిల్లులు నడుస్తున్నాయి. ఒకవేళ మనం బంగ్లాదేశ్ లాగా అమెరికా పత్తిపై ఆధారపడితే మన దేశంలో పత్తి రైతులు, వస్త్ర పరిశ్రమ నాశనమైపోతాయి. ఒకవేళ మనం అమెరికా పత్తిని దిగుమతి చేసుకోకపోతే మన టెక్స్‌టైల్ పరిశ్రమ దెబ్బతింటుంది. ఇదే అసలు నిజం. పీయూష్ గోయల్ అబద్ధాలు చెప్పవద్దు. అందుకే 'సరెండర్' అంటున్నాను. ఎందుకంటే ఈ ఒప్పందం వల్ల పత్తి రైతు నష్టపోతాడని అన్నారు. ఒకవేళ మోదీ ప్రభుత్వం జాతీయ ప్రయోజనాల కోసం ఆలోచించి ఉంటే పత్తి రైతులు, వస్త్ర ఎగుమతిదారుల శ్రేయస్సును రక్షించే విధంగా చర్చలు జరిపి ఉండేదని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. మోదీ, ఆయన ప్రభుత్వం కలిసి రెండు రంగాలకు తీవ్ర నష్టం కలిగించే విధంగా ఒప్పందం కుదుర్చుకున్నారని ఆరోపించారు. ఈ ఒప్పందం కారణంగా పత్తి, వస్త్ర పరిశ్రమ రంగాలపై ఆధారపడి ఉన్న కోట్లాది మంది భారతీయుల కుటుంబాలను నిరుద్యోగం, ఆర్థిక సంక్షోభం అనే గొయ్యిలోకి నెట్టివేశారని రాహుల్ గాంధీ విమర్శించారు.

# తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త

## గూడె బేల్లూరు - మహబూబ్‌నగర్ నాలుగు లైన్ల రోడ్డు

## 3,175 కోట్ల ఖర్చుతో నిర్మాణానికి క్యాబినెట్ ఆమోదం



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 14 :** కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. ఇందులో భాగంగానే కర్ణాటకలోని గూడె బేల్లూరు- తెలంగాణలోని మహబూబ్‌నగర్ సెక్షన్ మధ్య రూ. 3,175 కోట్ల ఖర్చుతో నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. జాతీర రహదారి 167 కింద సుమారు 80 కి.మీ మేర ఈ రోడ్డు నిర్మాణం కానుంది. రాయచూర్, నారాయణపేట, దేవరకద్ర, మహబూబ్ నగర్ మీదుగా హైదరాబాద్‌కు ఉన్న ఈ కనెక్టివిటీకి ఈ కొత్త నాలుగు లైన్‌ల హైవేను అటాచ్ చేస్తూ నిర్మాణం చేపట్టనున్నారు. దీంతో పాటు హైదరాబాదు పనాజీ కారిడార్‌లో భాగంగా కొత్త నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు సైతం కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. దమాసియా బిటాడ నర్సాపూర్మలోత సెక్షన్ మధ్య నాలుగు లైన్ల నిర్మాణానికి 4,584 కోట్ల రూపాయలను ఖర్చు పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అలాగే గోతి- త్రిమ్బక్ -- పాల్గర్ సెక్షన్ అబ్రిడేషన్ కోసం 3320 కోట్ల రూపాయలు కేంద్రం ఖర్చు చేయనుంది. అలాగే రూ. 2,254 కోట్లతో నోయిడా మెట్రో ఆక్వా లైన్ 11.6 కిమి పొడిగింపుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. నోయిడా బొటానికల్ గార్డెన్ నుంచి నోయిడా సెక్టార్ 142 వరకు మెట్రో లైన్ పొడిగింపునకు నిర్ణయం తీసుకుంది. నాలుగేళ్లలో ఈ ప్రాజెక్టు పూర్తి చేయాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యం పెట్టుకుంది. అలాగే రూ. లక్ష కోట్లతో అర్బన్ చాలెంజ్ ఫండ్ కి కేబినెట్ ఆమోదం తెలిపింది. పట్టణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు రాష్ట్రాలకు రుణసాయం చేయాలని నిర్ణయించింది. స్టార్టప్ ఇండియా ఫండ్ 2.0 కి 10 వేల కోట్ల కేటాయింపునకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. మూడోసారి కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత 13.3 లక్షల కోట్ల ప్రాజెక్టులకు కేంద్ర ఆమోదం తెలిపింది. 2024 లో మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రూ. 1,89,601 కోట్లతో 49 రైల్వే ప్రాజెక్టులకు , రూ. 2,48,053 కోట్లతో 24 జాతీయ రహదారుల ప్రాజెక్టులును కేంద్రం చేపట్టింది. అలాగే రూ. 1,15,406 కోట్లతో 9 మెట్రో ప్రాజెక్టులు, రూ. 7,339 కోట్లతో నాలుగు నూతన ఎయిర్పోర్టుల నిర్మాణానికి కేంద్రం నిర్ణయం తీసుకుంది. రూ. 1,45,945 కోట్లతో పోర్టు నిర్మాణానికి, రూ. 6,811 కోట్లతో రెండు రోప్ వే ప్రాజెక్టుల నిర్మాణాన్ని కేంద్రం చేపట్టింది. అలాగే 3 హైడ్రో ప్రాజెక్టులకు గాను బడ్జెట్‌లో రూ. 28,432 కోట్ల నిధులను కేటాయించింది. అంతేకాకుండా రూ. 28,602 కోట్లతో 12 ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీలకు అమోదం తెలిపింది. పీఎం ఆవాస్ యోజనకు కింద రూ. 5,36,137 కోట్లు కేటాయింపు చేసింది.

# ఉన్నంతలో మెరుగైన బడ్జెట్ అందించాం

(మొదటి పేజీ తరువాయి)

ఆదాయం రావాలి. రెండుమూడేళ్లలో అమరావతికి ఒక రూపు వస్తుంది. అక్కడి రోడ్లను జాతీయ రహదారికి అనుసంధానిస్తున్నాం. అమరావతికి రాకపోకలు పెరిగి ఆదాయమూ వస్తుంది. అమరావతికి పశ్చిమ బైపాస్‌తో యాక్సెస్ పెరిగింది. ఇన్నర్, ఔటర్ రింగురోడ్డుతో మరింత పెరుగుతుంది. హార్టీకల్చర్ హబ్‌కు రూ.30వేల కోట్లు కేటాయించడం బాగుంది. రాయలసీమలో ఒకప్పుడు పశువులకు నీరు కూడా దొరికేది కాదు. 2014-19 మధ్య కూడా రెయిన్ గన్స్‌తో పంటలు కాపాడే పరిస్థితి ఉండేది. అప్పుడే హంద్రీనీవాను సీరియస్‌గా తీసుకున్నాం. రాయలసీమ ముఖచిత్రం మార్చింది మేమే. దేశంలోనే నాణ్యమైన పండ్లు రాయలసీమ నుంచి వస్తున్నాయి. ఇక్కడ పండే దానిమ్మకు మంచి డిమాండ్ ఉంది. ఎమ్మెల్యేలకు సీల్డ్ కవర్‌లో ఇచ్చే నివేదిక వారి పనితీరుకు నిలువుటద్దం. నేను గతంలో ఉన్నట్లు నిక్కచ్చిగానే ఉంటా. మారకపోతే వాళ్లకే నష్టం. మొత్తం 9 పారామీటర్లలో సర్వే చేయించి వారికి నివేదిక ఇస్తున్నా. వారికి తెలియని ఇంకొన్ని పారామీటర్లు కూడా నా వద్ద ఉన్నాయి. లోకేశ్ తన పని తాను చేస్తున్నాడు. నా పని నేను చేస్తున్నా. నేతలతో మానవీయ సంబంధం, మోటివేషన్.. భయం-భక్తిలా ఉండాలి. మంగళగిరి చీరలకు లోకేశ్ బాగా బ్రాండింగ్ కల్పిస్తున్నారని చంద్రబాబు తెలిపారు.

# రూ.1,60,504 కోట్ల విలువైన పనులకు కేబినేట్ ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

వాటర్ టన్నెల్ నిర్మాణం చేపట్టాలని నిర్ణయం తీసుకుంది. ఈ టన్నెల్ నిర్మాణంతో 250 కిలోమీటర్ల దూరం తగ్గనుంది. ఈ టన్నెల్ నిర్మాణం ద్వారా 6 గంటల సమయం పట్టే గమ్యస్థానాన్ని కేవలం 20 నిమిషాల్లోనే చేరుకునే అవకాశం ఉంది. బ్రహ్మపుత్ర నది కింద రైల్వేలైన్, నేషనల్ హైవే కోసం టన్నెల్‌ని నిర్మించనుంది. అలాగే కసారా-మన్మాడ్ మూడు, నాలుగో రైల్వేలైన్ ప్రాజెక్ట్‌కు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఢిల్లీ- అంబాల మధ్య మూడు, నాలుగో రైల్వే లైన్ ఏర్పాటుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. బళ్లారి-హోస్పేట మధ్య రూ.2,372 కోట్లతో 3, 4 రైల్వేలైన్ల ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదించింది. గూడె బేల్లూరు నుంచి మహబూబ్‌నగర్ సెక్షన్ మధ్య రూ.3,175 కోట్ల ఖర్చుతో నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణానికి ఆమోదం తెలిపింది. మహబూబ్‌నగర్ , నారాయణపేట, రాయచూర్, దేవరకద్ర, హైదరాబాద్‌కు ఈ కనెక్టివిటీ ఉంది. హైదరాబాద్-పనాజీ కారిడార్‌లో భాగంగా కొత్త నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణం చేపట్టనుంది. 80 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికి రూ.3175 కోట్ల ఖర్చు చేయనుంది. దమాసియా- బిటాడ నర్సాపూర్ మలోత సెక్షన్ మధ్య నాలుగు లైన్ల నిర్మాణానికి రూ.4,584 కోట్లను ఖర్చు చేయనుంది. గోతి- త్రిమ్బక్ - పాల్గర్ సెక్షన్ అబ్రిడేషన్ కోసం రూ.3320 కోట్లని కేంద్ర ప్రభుత్వం ఖర్చు చేయనుంది.

# కరీంనగర్ మేయర్ పీఠం బిజెపిదే

(మొదటి పేజీ తరువాయి)

బయట పెడతానని తేల్చి చెప్పారు. ప్రతి ఎన్నికల్లోనూ కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు అనుసంధానకర్తగా ఎంఐఎం పనిచేస్తుందని ఆరోపించారు. కరీంనగర్‌లో కార్యకర్తల కష్టం, ప్రధాని మోదీ ఆశీస్సులతో గెలవడం సంతోషంగా ఉందని కేంద్రమంత్రి హర్షం వ్యక్తం చేశారు. స్వతంత్ర అభ్యర్థులు భాజపాలో చేరారని, మేయర్ పీఠానికి అవసరమైన మ్యాజిక్ ఫిగర్ దాటేశామని వెల్లడించారు. మున్సిపల్ పీఠం ఎన్నికలో కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎంతో పొత్తు ఉండదని స్పష్టం చేశారు. కరీంనగర్ స్మార్ట్ సిటీ అభివృద్ధి కోసం ఇప్పటివరకూ రూ.1,400 కోట్ల పనులు చేశామని తెలిపారు. ఎన్నికల్లో భాజపా అభ్యర్థులను గెలిపించినందుకు కరీంనగర్ ప్రజలకు బండి కృతజ్ఞతలు చెప్పారు. ఎంఐఎం రివైవల్ డే నిర్వహించడంపై కేంద్రమంత్రి బండి సంజయ్ మండిపడ్డారు. దేనికోసం రివైవల్ డే చేస్తున్నారని ప్రశ్నించారు. రజాకర్ల రాజ్యం తెస్తారా.. మహిళలను కించపరిచి బతుకమ్మ ఆడిస్తారా.. పాత రాజ్యం తెస్తామని ఎంఐఎం రివైవల్ డే చేస్తుందా అని నిలదీశారు.

వారి ఆటలు సాగనివ్వమని స్పష్టం చేశారు. ఎంఐఎం ప్రాబల్యం ప్రతి ఎన్నికల్లో తగ్గుతుందని, భాజపా బలపడుతూ వస్తోందని చెప్పారు. రాష్ట్రంలో భాజపా జెండా ఎగరేస్తామని ధీమా వ్యక్తం చేశారు. భాజపా అభ్యర్థుల విజయం పట్ల రాష్ట్ర పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులతో కలిసి ఆయన మిఠాయిలు పంచుకుని ఆనందం వ్యక్తం చేశారు.

# మున్సిపల్ ఫలితాల ప్రభావం అసెంబ్లీపై ఉండదు

(మొదటి పేజీ తరువాయి)

శనివారం మీడియాతో మాట్లాడుతూ.. ఎక్స్‌అఫీషియో ఓట్ల నమోదు విషయంలో సీఎస్, రాష్ట్ర ఎన్నికల సంఘంతో మాట్లాడినట్లు ఆయన తెలిపారు. బీఆర్ఎస్ 30 మున్సిపాలిటీలకు పైగా సులువుగా గెలుచుకుంటుందని అనుకున్నప్పటికీ, కొంత తగ్గిందని కేటీఆర్ అన్నారు. హంగ్ వచ్చిన ప్రాంతాల్లో కూడా పరిస్థితి తమకు అనుకూలంగా ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీకి కూడా ఆశించిన మేర మున్సిపాలిటీలు రాలేదని ఆయన పేర్కొన్నారు. కరీంనగర్, నిజామాబాద్ ప్రాంతాల్లో మినహాయించి బీజేపీ ప్రభావం ఎక్కడా అంతగా లేదని కేటీఆర్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు కాబట్టి అక్కడి పరిస్థితులను బట్టే పొత్తులు ఉంటాయని తెలిపారు. ఫార్ములా కేసులో ఏమీ లేదని ఏసీబీ అధికారులే చెబుతున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. ఫార్ములా-ఈ, ఫోన్ ట్యాపింగ్ కేసులో ఐదుసార్లు విచారణకు పిలిచారని, మళ్లీ పిలిస్తే వెళ్తానని చెప్పారు. ప్రభుత్వం అరెస్టు చేయాలనుకుంటే అరెస్ట్ అవుతానని ఆయన వ్యాఖ్యానించారు. సింగరేణి కార్మికులకు స్పష్టమైన సందేశం ఇవ్వాలనే ఆలోచనతోనే కొత్తగూడెంలో సీపీఐకి మద్దతు ఇస్తామని చెప్పినట్లు కేటీఆర్ వెల్లడించారు.

# ఎక్స్ అఫీషియో సభ్యులకు ఓటు హక్కు

(మొదటి పేజీ తరువాయి)

కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులకు సీఈసీ సర్క్యులర్ జారీ చేసింది. నిబంధనలను పక్కాగా అమలు చేయాలని ఆదేశించింది. దీంతో స్థానిక ఓటు హక్కు ఉంటేనే ఎంపీలు, ఎమ్మెల్సీలు.. మేయర్/ఛైర్ పర్సన్ పదవుల ఎన్నికల్లో ఓటువేసి ఫలితాలను ప్రభావితం చేసే అవకాశం ఉంటుంది.

# ఫార్ములా-ఈ కార్ రేసులో కీలక పరిణామం

● ఐఎఎస్ అధికారి అరవింద్ కుమార్ విచారణకు అనుమతి



**హైదరాబాద్,ఫిబ్రవరి 14 :** ఫార్ములా-ఈ కార్ రేసు కేసు కీలక మలుపు తిరిగింది. సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్‌ను ప్రాసిక్యూషన్ చేసేందుకు కేంద్ర ప్రభుత్వం నుంచి అధికారికంగా అనుమతి లభించింది. ప్రాసిక్యూషన్ విషయంపై రాష్ట్రానికి కేంద్రం సమాచారం ఇచ్చింది. ఫార్ములా-ఈ రేసింగ్ ఒప్పందాల్లో నిబంధనల ఉల్లంఘన జరిగిందని తెలంగాణ అవినీతి నిరోధక శాఖ గతంలోనే కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. ఫార్ములా-ఈ కార్ రేస్ కేసులో మాజీ మంత్రి కేటీఆర్ ని విచారించడానికి తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అనుమతి ఇచ్చిన విషయం తెలిసిందే. తాజాగా అరవింద్ కుమార్ విషయంలో కేంద్రం అనుమతి ఇవ్వడంతో.. ఇప్పుడు ఏసీబీ ఆయనపై కోర్టులో ఛార్జ్‌షీట్ దాఖలు చేసేందుకు పూర్తి స్వేచ్ఛ పొందింది. కాగా, ఈ కేసులో ఏ1గా మాజీ మంత్రి కేటీఆర్, ఏ2గా ఐఏఎస్ అధికారి అరవింద్ ఉన్నారు.

# మహాశివరాత్రి ఉత్సవాలను జయప్రదం చేయండి

### ఆలయ కమిటీ



**ములుగు జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 14 (పీపుల్స్ న్యూస్)**ములుగు పట్టణ కేంద్రంలోని నగరేశ్వర స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శనివారం రోజున మహాశివరాత్రి ఉత్సవ కరపత్రాన్ని ఆవిష్కరించారు. నగరేశ్వర స్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు సిరికొండ బలరాం మాట్లాడుతూ స్థానిక నగరేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవ ఏర్పాట్లను పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. ఆదివారం ఉదయం 5 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు శివపార్వతులకు ప్రత్యేక పూజలు అభిషేకములు జరుగుతాయని తెలిపారు. సాయంత్రం 6 గంటల నుండి 8 గంటల వరకు శివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా ఆలయ ప్రాంగణంలో జరుపబడున్నారు. జాగరణ చేసే భక్తులకు రాత్రి 10 గంటల నుండి ఉదయం 5 గంటల వరకు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమాలలో హనుమకొండలోని తాండూరు రేణుక శిష్య బృందం చే కూచిపూడి, భరతనాట్యం, కళా ప్రదర్శన పేరణి శివతాండవం నిర్వహించబడును. పొన్నం రాణా ప్రతాప్ చే బిగ్ బాక్సింగ్, బంజారా రమేష్ కళాబృందం చే మిమిక్రీ, ఆర్టిస్ట్ అనుకరణ, దామెర ప్రదీప్ సాగర్ ఆధ్వర్యంలో వినసోంపైన ఆ శివయ్య భక్తి గీతాల తోపాటు స్థానిక కళాకారులచే విద్య

## స్థానిక ములుగులోని కేజీబీవీ పాఠశాలలో జనని ఫౌండేషన్, ఆధ్వర్యంలో

### ములుగు వారి సమన్వయంతో 20 మంది అనాథ/సెమీ అనాథ బాలికలకు స్టేషనరీ సామగ్రిని అందజేత







**ములుగు జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 14( పీపుల్స్ న్యూస్)**ఈ సందర్భంగా పరీక్షలకు అవసరమైన ఎగ్జామ్ ప్యాడ్లు, పెన్నులు, పెన్సిళ్లు, జ్యామెట్రీ బాక్సులు, కలర్ పెన్నులు, స్కేల్స్ తదితర సామగ్రిని విద్యార్థినులకు పంపిణీ చేశారు.జనని ఫౌండేషన్ వ్యవస్థాపకులు డా. రాజా మాట్లాడుతూ, ములుగు జిల్లాలోని నిరుపేదలకు తమ సంస్థ ద్వారా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గత నెలలో 8వ, 9వ, 10వ తరగతి బాలికలకు హైజీన్ కిట్లు అందజేశామని, భవిష్యత్తులో కూడా అవసరమైన సహాయాన్ని అందించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జి సి డి పి ఓ రజిత మేడం చేతుల మీదుగా స్టేషనరీ పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా ఫేర్‌వెల్ డే వేడుకలను కూడా ఘనంగా నిర్వహించారు. కేజీబీవీలకు ఉపయోగకరమైన కార్యక్రమాలు నిర్వహిస్తున్న జనని ఫౌండేషన్ ములుగు వారికి వారు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జనని ఫౌండేషన్ సిబ్బంది బిక్షపతి గౌడ్ ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## భక్త రామదాసు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో అపర మేధావి డా. గుగ్గిళ్ళ దివ్య మూర్తికి ఘన సన్మానం.



**నేలకొండపల్లి / ఖమ్మం/ ఫిబ్రవరి 14/( పీపుల్స్ న్యూస్ )**అపరమేధావి డా. గుగ్గిళ్ళ దివ్యమూర్తిని నేలకొండపల్లికి చెందిన భక్తరామదాసు ప్రెస్ క్లబ్ సభ్యులు శనివారం నాడు నూతనంగా ప్రారంభించిన ప్రెస్ క్లబ్ కార్యాలయంలో స్వాగతించి పుష్పగుచ్ఛం చేతికిచ్చి శాలువాతో ఘనంగా సన్మానించారు. ప్రెస్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ దివ్యమూర్తి తనకున్నటువంటి ప్రతిభతో అనేకమంది విద్యార్థులను, ప్రజలను చైతన్య పరుస్తున్నాడని దాన్ని గుర్తించి ఈ సన్మానం చేస్తున్నట్లు చెప్పారు. ఈ సన్మానం జరగడం తనకు సంతోషంగా ఉందని డాక్టర్ దివ్యమూర్తి తెలియజేశారు. ఇప్పటివరకు తనకు 119 వేదికల మీద సన్మానం జరిగిందని దివ్యమూర్తి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎల్లుట్ల సైదులు, ఉపాధ్యక్షులు పంబ సూర్యనారాయణ, ప్రధాన కార్యదర్శి దుడ్డెల సంజయ్ ,కోశాధికారి తూటిపల్లి వీరభద్రం,సభ్యులు అవుట మధు, sdl విజయ్ దళపతి, పంబ రవి, నంద్యాల శివాజీ, యడవల్లి సైదులు, కే సద్గుణ్, ప్రసాద్, కుక్కల తిరుపతిరావు, ఉత్తమ సామాజిక సేవా జాతీయ అవార్డు గ్రహీత బొడ్డు బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

## పుల్వామా అమరవీరుల త్యాగం మరువలేనిది

### కుత్బుల్లాపూర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు కట్టా కుమార్









**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 14, (పీపుల్స్ న్యూస్ ) :** పుల్వామా అమరవీరుల త్యాగం మరువ లేనిదని కుత్బుల్లాపూర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు కట్టా కుమార్ అన్నారు. దేశం కోసం ప్రాణాల ర్పించిన పుల్వామా అమరవీరులకు ఘన నివాళులర్పిస్తూ శని వారం కుత్బుల్లాపూర్ డివిజన్ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో భారీ క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు కట్టా కుమార్, కుత్బుల్లాపూర్ డివిజన్ బిజెపి పార్టీ బూత్ అధ్యక్షుడు రాజశేఖర్లు పాల్గొని మాట్లాడుతూ, 2019లో ఇదే రోజున పుల్వామాలో జరిగిన ఉగ్రదాడిలో 40 మందికి పైగా సిఆర్పిఎఫ్ జవాన్లు వీరమరణం పొందడం దేశవ్యాప్తంగా ప్రతి ఒక్కరినీ కలిచివేసిందని అన్నారు. వారి త్యాగాలను స్మరించుకోవడం మన బాధ్యత అని పేర్కొన్నారు.అమర జవాన్ల ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ, పార్టీ నాయకులు కార్యకర్తలు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి, "భారత్ మాతా కి జై", "అమరవీరులకు జోహార్లు" అంటూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ బీజేపీ నాయకులు, కార్యకర్తలు , స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించారు.

# పుల్వామా అమరవీరులకు అమరావతి విద్యాలయం హై స్కూల్లో నివాళులు







**ములుగు (వెంకటాపూర్) జిల్లా ప్రతినిధి 14 (పీపుల్స్ న్యూస్)**2019 ఫిబ్రవరి 14న జరిగిన పుల్వామా దాడిలో అమరులైన 40 మంది భారత సైనికులను స్మరించుకుంటూ అమరావతి విద్యాలయం హై స్కూల్లో ఘనంగా శ్రద్ధాంజలి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది సమక్షంలో అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరగాని రాజయ్య,డైరెక్టర్లు వీరగని ఆనందం, మూల రాజయ్య, అంతటి సుమలత మాట్లాడుతూ పుల్వామా దాడి దేశాన్ని కలచివేసిన దుర్ఘటనగా నిలిచిందని, దేశ రక్షణ కోసం తమ ప్రాణాలను అర్పించిన సైనికుల త్యాగం ఎప్పటికీ భారత ప్రజల హృదయాల్లో నిలిచిపోతుందని పేర్కొన్నారు. వారి ధైర్యసాహసాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిగా నిలుస్తాయని, దేశభక్తి భావనను విద్యార్థులు అలవరచుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులు అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ దేశభక్తి నినాదాలు చేశారు. చివరగా అమరవీరుల ఆత్మలకు శాంతి చేకూరాలని కోరుతూ విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి రెండు నిమిషాల మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ములుగు మున్సిపల్ పీఠం ఎవరికి ?

### కాంగ్రెస్ లో నలుగురు మహిళ కౌన్సిలర్ల మధ్య పోటీ
### మంత్రి సీతక్క నిర్ణయం పై రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ
### బీసీ మహిళకు రిజర్వ్ కావడంతో పెరిగిన ఆసక్తి చైర్మన్ పీఠానికి
### ఆశావులుగా లాబీయింగ్ ముమ్మరం



**ములుగు జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 14 (పీపుల్స్ న్యూస్):**మున్సిపాలిటీ చైర్మన్ ఎన్నిక ఈనెల 16న జరగనున్న నేపథ్యంలో అధికార కాంగ్రెస్ పార్టీతో చైర్మన్ పీఠం కోసం పోటీ తీవ్రంగా మారింది కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీలో చైర్మన్ పదవి బీసీ మహిళకు రిజర్వు కావడంతో కాంగ్రెస్కు చెందిన నలుగురు మహిళలు కౌన్సిలర్ పీఠం కోసం ప్రయత్నాలు ముమ్మరంగా చేశారు నాలుగో వార్డు నుంచి గెలిచిన గుంట్టోజు పావని నిరంజన్ చారి మూడో వార్డు నుంచి గెలిచిన యాసం వసంత రవికుమార్ ఆరో వార్డు నుంచి గెలిచిన చింత నొప్పుల చంద్రకళ బిక్షపతి 8 వ వార్డు నుంచి గెలిచిన నల్లెల స్వాతి భరత్ కుమార్ ల మధ్య గట్టి పోటీ నెలకొంది మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ స్వచ్ఛమైన అత్యధికం సాధించడంతో చైర్మన్ పదవి కాంగ్రెస్ ఖాతాలోకి వెళ్లడం ఖాయం అయింది మొత్తం 20 వార్డులో కాంగ్రెస్ 12 వార్డులు గెలుచుకోగా బీఆర్ఎస్ 5 స్వతంత్రులు 2 బిజెపి ఒక స్థానాన్ని దక్కించుకున్నాయి

చైర్మన్ పీఠం కోసం లాబీయింగ్ ముమ్మరం

చైర్మన్ పదవిని దక్కించుకునేందుకు ఆశావాహులుగా తమ తమ వర్గాల మద్దతుతో మంత్రి సీతక్క ను కలుస్తూ ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం నల్లెల స్వాతి భరత్ కుమార్ కుటుంబానికి ప్రాంతీయంగా రాజకీయ ప్రాధాన్యత ఉండగా మాజీ సర్పంచ్ మాజీ ఎంపీటీసీగా పనిచేసిన వారి కుటుంబానికి పదవి ఇవ్వాలని అనుచరులు కోరుతున్నట్లు తెలిసింది అలాగే స్వాతంత్ర సమరయోధుడు గుంట్టోజు నరసయ్య కుటుంబానికి చెందిన పావని నిరంజన్ చారి కుటుంబ సభ్యులు కూడా చైర్మన్ పై ఆశలు పెట్టుకున్నారు మంత్రి సీతక్కతో దీర్ఘకాల రాజకీయ అనుబంధం కలిగిన యాసం వసంత రవికుమార్ కుటుంబం కూడా కూడా చైర్మన్ పీఠం కోసం గట్టిగా ప్రయత్నిస్తుంది మరోవైపు మంత్రి సీతక్క కు సన్నిహితంగా గుర్తింపు పొందిన నాయకుడు బిక్షపతి తన సతీమణికి చైర్మన్ పదవి ఇవ్వాలని కోరుతున్నట్లు సమాచారం జరుగుతుంది

మంత్రి నిర్ణయంపై ఆసక్తి చైర్మన్ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లను క్యాంపులో ఉన్నట్లు సమా చారం పార్టీ అధిష్టానం నిర్ణయాన్ని అనుసరించి చైర్మన్ ఎంపిక జరుగుతున్నట్లు తెలుస్తుంది నలుగురు మహిళ కౌన్సిలర్ల మధ్య ఒకటి ఉత్కంఠంగా మారడంతో మంత్రి సీతక్క ఎవరికి అవకాశం ఇస్తారన్న దానిపై రాజకీయ వర్గాల్లో అసత్య నెలకొంది సోమవారం జరగనున్న చైర్మన్ ఎన్నిక పలితాలపై జిల్లా నాయ కులు పార్టీ కార్యకర్తలు ఎదురుచూస్తున్నారు ములుగు మున్సిపల్ పీఠం ఎవరికి దక్కుతుందన్న రాజకీయంగా కీలకంగా మారింది

# "పార్టీ కోసం కష్టపడితే గుర్తింపు ఖాయం : మంత్రి సీతక్క

### ఏటూరునాగారం మండల కేంద్రానికి చెందిన ఒక నిరుపేద కుటుంబ సభ్యురాలి సేవలను గుర్తించి, వారికి గౌరవప్రదమైన ఆత్మ చైర్మన్ పదవిని మంత్రి ధనసరి అనసూయ అందించారు.



**(ఏటూరు నాగారం ) ములుగు జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 14 (పీపుల్స్ న్యూస్)** నిరుపేద కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తూ, పార్టీ కోసం కష్టపడ్డ కుటుంబాలను గుర్తించి ప్రోత్సహించే నాయకత్వం సీతక్క మరోసారి చాటుకున్నారు. మంత్రి ధనసరి అనసూయ (డాక్టర్ సీతక్క). పార్టీ బలోపేతానికి అహర్నిశలు శ్రమించిన ఏటూరునాగారం మండల కేంద్రానికి చెందిన ఒక నిరుపేద కుటుంబ సభ్యురాలు కర్ల అరుణ సేవలను గుర్తించి, వారికి గౌరవప్రదమైన ఆత్మ చైర్మన్ పదవి అందజేశారు. ఈ సందర్భంగా ఆ కుటుంబం మంత్రి సీతక్కని కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు.మంత్రి సీతక్కకి కృతజ్ఞతలు తెలియజేస్తూ, అక్కకు శాలువాతో ఘనంగా సత్కరించి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ పార్టీ కోసం నిస్వార్థంగా కష్టపడిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు తప్పకుండా లభిస్తుంది. నిరుపేదల అభ్యున్నతే నా లక్ష్యం" అని తెలిపారు. స్థానిక ప్రజలు మంత్రి సీతక్క నిర్ణయాన్ని అభినందిస్తూ, సామాన్యుల పట్ల ఆమె చూపుతున్న ప్రేమ, నిబద్ధతకు ప్రశంసలు కురిపించారు. పార్టీకి కష్టపడిన వారికి గౌరవం నిరుపేదలకు ఆశ్రయం ఇదే సీతక్క నాయకత్వం అని కార్యకర్తలు పేర్కొన్నారు."

# ప్రజా హక్కులపై పోరాడే ఆయుధం కలం

### ఘనంగా భక్త రామదాసు ప్రెస్ క్లబ్ ఆవిర్భావం



**నేలకొండపల్లి/ ఖమ్మం/ ఫిబ్రవరి 14/ (పీపుల్స్ న్యూస్)**ప్రజాస్వామ్యాన్ని బ్రతికించి నిలబెట్టే,నాలుగో స్థంభంగా మీడియా రంగంలో నూతన అధ్యాయానికి పునాదిపడింది. నేలకొండపల్లి పట్టణంలో శనివారం ఘనంగా ఏర్పాటు చేసిన భక్త రామదాసు ప్రెస్ క్లబ్ ఆవిర్భావ వేడుకలు పాత్రికేయ లోకానికి కొత్త ఉత్సాహాన్ని నింపాయి. ప్రజల గుండె చప్పుడును శక్తిగా మలిచే వేదికగా ఈ భక్త రామదాసు ప్రెస్ క్లబ్ రూపుదిద్దుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ బీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతరాములు, నేలకొండపల్లి సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి, స్థానిక తహసీల్దార్ వెంకటేశ్వర్లు హాజరై ప్రెస్ క్లబ్ ను ఘనంగా ఆవిర్భవించారు.ప్రెస్ క్లబ్ ప్రజా సమస్యలకు ప్రతిధ్వని కావాలి: బీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై భక్తరామదాసు ప్రెస్ క్లబ్ ను ఆవిష్కరించవల్సియుండగా.. బిజీ షెడ్యూల్ చేత వారి ప్రతినిధిగా మీ అందరి అభీష్టం మేరకు నన్ను హాజరవ్వాలని ఆదేశించారని తెలియజేశారు.ఈ ప్రారంభోత్సవాన్ని ఉద్దేశించి బీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... "ప్రెస్ క్లబ్ అనేది కేవలం భవనం కాదు... అది ఆలోచనల ఆవాసమని, ప్రజా సమస్యలకు ప్రతిధ్వని" అని పేర్కొన్నారు. ప్రెస్ క్లబ్ ఆవిర్భావంతో స్థానిక సమస్యలు మరింత స్పష్టంగా వెలుగులోకి వస్తాయని, ప్రజా ప్రతినిధులు -- అధికారులు బాధ్యతగా స్పందించే వాతావరణం ఏర్పడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.సత్యం కోసం కలం పని చేయాలి,తహసీల్దార్ వెంకటేశ్వర్లు పాత్రికేయులకు కచ్చితమైన మార్గనిర్దేశంతో పాటు నైతిక విలువలతో కూడిన జర్నలిజాన్ని పెంపొందించుకోవాలని సూచించారు."సత్యం కోసం కలం... సమాజం కోసం ప్రెస్ క్లబ్" అనే నినాదంతో ప్రారంభమైన ఈ వేదిక, భవిష్యత్తులో ప్రజాస్వామ్య రక్షణకు కీలకంగా మారాలని ఆకాంక్షించారు.వెన్నెపూసల సీతరాములు మాట్లాడుతూ..ప్రెస్ క్లబ్ ఆవిర్భావం కేవలం ఒక సంఘటన కాదు... అది జర్నలిస్టుల ఐక్యతకు ప్రతీక, ప్రజా ప్రయోజనాల కోసం పోరాటానికి నూతన అధ్యాయమని నైతిక విలువలతో కూడిన జర్నలిజం అభివృద్ధికి ఈ క్లబ్ కృషి చేయాలని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మేజర్ పంచాయతీ సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి, ఉప సర్పంచ్ మద్దినేని మహేష్, కొత్త కొత్తూరు ఉప సర్పంచ్ వల్లాల రాధాకృష్ణ, బిజెపి మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ మధు, ఫారెస్ట్ ఆఫీసర్ డానియేలు, అపర మేధావి గుగ్గిల్ల దివ్యమూర్తి, కాంగ్రెస్ యువజన నాయకులు కొమ్మూరి నరేష్, దోసపాటి రామదాసు, పసుపులేటి ఉపేందర్, మాల మహానాడు నాయకులు బట్టపోతుల ప్రకాశం, ఉత్తమ సామాజిక అవార్డు గ్రహీత బొడ్డు బాబురావు, రాజకీయ పుర ప్రముఖులు, కుల సంఘనాయకులు, మేధావులు,పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలో పోటీ చేసి ఓడిపోయిన అభ్యర్థులను పరామర్శించిన ఎమ్మెల్యే





**అలేరు, ఫిబ్రవరి 14, (పీపుల్స్ న్యూస్ ):** ఆలేరు మున్సిపాలిటీ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు స్వల్ప మెజారిటీతో ఓడిపోయిన అభ్యర్థులను శనివారం ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్, డిసిసి అధ్యక్షులు బీర్ల ఐలయ్య , రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్పర్సన్ బండ్రు శోభారాణి లు పాల్గొని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో చింతకింద మురళి,చింతలపాని శ్రీనివాస్ రెడ్డి,పాము అనిత, సందుల సురేష్ లను పరామర్శించారు.

# గులాబీ గూటికి ఇద్దరు స్వతంత్ర కౌన్సిలర్లు

### పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే జిఎంఆర్





**పటాన్ చెరు, ఫిబ్రవరి 14, (పీపుల్స్ న్యూస్ ) :** ఇంద్రేశం, ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలో స్వతంత్ర అభ్యర్థులుగా విజయ సాధించిన ఇద్దరు కౌన్సిలర్లు పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని 10వ వార్డు కౌన్సిలర్ ఎల్లకొండ రాహుల్ రెడ్డి, ఇంద్రేశం మున్సిపల్ పరిధిలోని 2వ వార్డు కౌన్సిలర్ సార లావణ్యలకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ మార్గ దర్శకత్వంలో. పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి నాయకత్వంలో నియోజక వర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులు చూసి ఆకర్షితులై బి ఆర్ ఎస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ప్రజల ఆశీర్వాదం.. కార్యకర్తల కృషితో పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మున్సిపాలిటీలలో బిఆర్ఎస్ పార్టీ అధికారం చేపట్టబోతుందని ఎమ్మెల్యే జిఎంఆర్ తెలిపారు.

# సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్ ఆడిటోరియం లో ప్రత్యేక "డీ-ఫ్రీజ్ ఖాతాల మేళా.









**సైబరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, ఫిబ్రవరి 14, (పీపుల్స్ న్యూస్ ) :** నిజమైన ఖాతాదారులను గుర్తించి, చట్టపరమైన విధానాలను అనుసరించి వారి ఖాతాలను డీ-ఫ్రీజ్ చేశామని సైబరాబాద్ సైబర్ క్రైమ్స్ డీసీపీ టి. సాయి మనోహర్ అన్నారు. సైబర్ నేరాల దర్యాప్తులో భాగంగా బ్యాంక్ అకౌంట్ ఫ్రీజ్ అయిన ఖాతాదారులకు ఉపశమనం కల్పించేందుకు శనివారం సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్ లోని ఆడిటోరియం లో నిర్వహించిన ప్రత్యేక "డీ-ఫ్రీజ్ ఖాతాల మేళా"లో ఎన్ఓసీ లు అందజేశారు. సైబరాబాద్ సైబర్ క్రైమ్స్ డీసీపీ టి. సాయి మనోహర్ మాట్లాడుతూ.. ఈ మేళా సందర్భంగా ఎన్సీఆర్పీ ద్వారా ఫ్రీజ్ చేసిన 110 బ్యాంక్ ఖాతాలను పరిశీలించి ఖాతాదారుల వివరాలు, లావాదేవీలపై సైబర్ క్రైమ్స్ పోలీసులు సవివరంగా ధృవీకరణ, విశ్లేషణ నిర్వహించామని తెలిపారు. నిజమైన ఖాతాదారులను గుర్తించి, చట్టపరమైన విధానాలను అనుసరించి వారి ఖాతాలను డీ-ఫ్రీజ్ చేశామన్నారు. నిజమైన ఖాతాదారుల సమస్యలను పరిష్కరించేందుకు, వారికి త్వరితగతిన న్యాయం చేసేందుకు ఈ ప్రత్యేక డీ-ఫ్రీజ్ ఖాతాల మేళాను నిర్వహించామన్నారు. ఖాతాదారులకు సురక్షిత బ్యాంకింగ్ విధానాలు, ఖాతాల దుర్వినియోగాన్ని నివారించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించామన్నారు. ఈ కార్యక్రమం ద్వారా అసలైన ఖాతాదారులకు ఉపశమనం లభించడంతో పాటు, సైబర్ నేరస్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సైబర్ మోసాల కేసుల్లో బాధితులు వెంటనే జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నంబర్ 1930 కు కాల్ చేయడం లేదా జాతీయ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ లో ఫిర్యాదు నమోదు చేయాలన్నారు. ఈ ఫిర్యాదుల ఆధారంగా, మోసానికి సంబంధం ఉన్న అనుమానిత లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాలను గుర్తించి, మోసపోయిన డబ్బు మరింతగా మళ్లించకుండా, బాధితుల నిధులను రక్షించేందుకు వెంటనే ఫ్రీజ్ చేస్తారన్నారు. ఈ దర్యాప్తు ప్రక్రియలో భాగంగా, కొన్ని బ్యాంక్ ఖాతాలు లావాదేవీల సంబంధాల కారణంగా ముందస్తు చర్యగా ఫ్రీజ్ చేసినప్పటికీ, ఆ ఖాతాదారులు నేరుగా మోసాలకు సంబంధం లేని వ్యక్తులని గుర్తించామని తెలిపారు. ఎన్ఓసిష అందుకున్న ఖాతాదారులు సంతోషం వ్యక్తం చేశారు. సైబర్ మోసం జరిగిన వెంటనే 1930 కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. https://www.cybercrime.gov.in పోర్టల్లో ఫిర్యాదు నమోదు చేయాలన్నారు. బ్యాంక్ ఖాతా వివరాలు, ఓటీపీ లు లేదా వ్యక్తిగత సమాచారాన్ని అపరిచితులతో పంచుకోవద్దన్నారు. అనుమానాస్పద కాల్స్, మెసేజ్లు లేదా ఆన్లైన్ ఆఫర్లపై జాగ్రత్తగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్స్ ఏసీపీ రవీందర్ రెడ్డి, సైబర్ క్రైమ్స్ ఇన్ స్పెక్టర్లు విజయ్ కుమార్, శివప్రసాద్, దుర్గా రామలింగప్రసాద్, రామిరెడ్డి, రాఘవేందర్, మధు, సైబర్ క్రైమ్స్ సబ్ ఇన్ స్పెక్టర్లు చంద్రశేఖర్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ కట్ట రాంపూర్‌లో రియల్ ఎస్టేట్ ముసుగులో కోట్లు మాయం!

### "భూమి ఇప్పిస్తాం" అంటూ లక్షల్లో వసూలు,, ఏళ్లు గడిచినా ప్లాట్లు కనిపించవు, డబ్బులు తిరిగి రావు




**కరీంనగర్, ఫిబ్రవరి 14 (పీపుల్స్ న్యూస్)::** కట్ట రాంపూర్ ప్రాంతంలో రియల్ ఎస్టేట్ పేరిట నడిచిన భారీ మోసం బట్టబయలవుతోంది. ఆకర్షణీయమైన బ్రోచర్లు, లేఅవుట్లు చూపించి "త్వరలో రిజిస్ట్రేషన్... వెంటనే ప్లాట్ హ్యాండోవర్" అంటూ ప్రజల నుంచి ముందుగానే లక్షల రూపాయలు వసూలు చేసిన నిర్వాహకులు, తర్వాత కనీసం ఫోన్ కూడా ఎత్తడం లేదని బాధితులు ఆరోపిస్తున్నారు.

ఆకర్షణీయ వాగ్దానాలు... ఆ తర్వాత మౌనం

ప్రారంభంలో భారీ ప్రకటనలు, "లిమిటెడ్ ప్లాట్స్ -- ఇప్పుడే బుక్ చేసుకోండి" అంటూ ప్రచారం. భూమి తక్షణమే రిజిస్టర్ చేసి ఇస్తామని హామీ. కొందరి నుంచి అడ్వాన్స్ పేరుతో 5 నుంచి 10 లక్షలు, మరికొందరి నుంచి అంతకంటే ఎక్కువ మొత్తాలు వసూలు చేసినట్లు సమాచారం.

కానీ సంవత్సరాలు గడిచినా ప్లాట్ల జాడ లేదు. రిజిస్ట్రేషన్ తేదీలు మారుతూనే ఉన్నాయి.

ఫోన్ చేస్తే స్పందన లేదు... ఆఫీసు మూసివేత

బాధితులు పలుమార్లు ఫోన్ చేసినా స్పందన లేదని, ఆఫీసుకు వెళ్తే తాళం వేసి ఉంటుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. "డబ్బులు అడిగితే రేపు... ఎల్లుండి అంటూ తప్పించుకుంటున్నారు. ఇప్పుడు పూర్తిగా అందుబాటులో లేరు" అని ఒక బాధితుడు తెలిపారు.

వందల కోట్లు ఎక్కడికి?

ఈ స్కీమ్ పేరుతో వందలాది మంది నుంచి కోట్ల రూపాయలు వసూలు చేసినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. సరైన అనుమతులు, లేఅవుట్ క్లియరెన్స్ లేకుండానే డీల్స్ చేసినట్టు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆ మొత్తాలు ఎక్కడికి మళ్లాయన్న దానిపై స్పష్టత లేదు.

బాధితుల ఆవేదన -- చట్టపరమైన చర్యలకు సిద్ధం

డబ్బులు పెట్టి ప్లాట్ కోసం ఎదురుచూస్తున్న కుటుంబాలు తీవ్ర ఆందోళనలో ఉన్నాయి. తమ కష్టార్జిత సంపాదన మాయం కావడంతో కొందరు అప్పుల బారిన పడినట్టు చెబుతున్నారు.


ఇప్పుడు సమష్టిగా ముందుకు వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేయాలని బాధితులు సిద్ధమవుతున్నారు.

అధికారుల దృష్టికి తీసుకెళ్లాలి రియల్ ఎస్టేట్ పేరుతో అమాయకులను మోసం చేసే ఇలాంటి వ్యవహారాలపై సంబంధిత అధికారులు వెంటనే దర్యాప్తు ప్రారంభించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. సరైన పత్రాలు, అనుమతులు లేకుండా డబ్బులు వసూలు చేసే సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.(ఈ దొంగ రియల్ ఎస్టేట్ బాగోతంపై పూర్తి వివరాలు... తదుపరి సంచికలో!)

# పాపయ్య కుంటను మురికి నీటి నుండి రక్షించాలి : ఆకుల సతీష్








**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 14, (పీపుల్స్ న్యూస్ ) :** పాపయ్య కుంటను మురికి నీటి నుండి రక్షించాలని ఆకుల సతీష్ అన్నారు. తుర్కచెరువు వద్ద కాలనీ ప్రజలు ఆకుల సతీష్ , అల్లాడి మహేష్ ఆధ్వర్యంలో ధర్నా చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాపయ్య కుంటలోకి తుర్కచెరువు నుంచి మురికి నీళ్లు డైవర్షన్ చేసి గత నాలుగు సంవత్సరాలుగా మంచినీటి చెరువుని మురికినీటి చెరువు చేయడమే కాకుండా భూగర్భ జలాలు కలుషితం గుర్రపు డెక్క సమస్యతో కాలనీ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తక్షణమే తురకచెరువు నుండి వచ్చే మురికినీరు రాజధాని స్కూల్ నుంచి బండారు లేఔట్ లో ఎస్ ఎన్ డి పి కల్పాలన్నారు. నిజాంపేట్ సర్కిల్ పరిధిలో సర్వే నంబర్ 105లో దాదాపు 10 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న పాపయ్య కుంట 2021 వరకూ ప్రజల వినియోగానికి అనుకూలమైన మంచినీటి చెరువుగా ఉండేదన్నారు. నిజాంపేట మున్సిపల్ కార్పోరేషన్గా ఏర్పడిన అనంతరం నిర్వహించిన ఎస్ఎన్డీపీ పనుల కారణంగా చెరువులోకి మురికి నీరు చేరి తీవ్రంగా కలుషితమైందని కాలనీ వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దాదాపు 50 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న తురుక చెరువు నుండి బండారు లేఔట్, రెడ్డి అవెన్యూ మార్గంగా అంబీర్ చెరువులోకి వెళ్లే వర్షపు నీరు, మురికి నీటి ప్రవాహ మార్గాలను మార్చడంతో గ్రీన్ ఫీల్డ్, మధుర నగర్ ప్రాంతాల మీదుగా పాపయ్య కుంటలోకి డ్రైనేజ్ నీరు చేరుతోందని తెలిపారు. 2021లో ఎస్ఎన్డీపీ పనుల పేరుతో చేపట్టిన మార్పుల వల్ల పాపయ్య కుంట మంచినీటి చెరువుగా ఉండాల్సిన స్థితి నుంచి మారి మురికినీటి చెరువుగా మారిందని ఆరోపించారు.ప్రస్తుతం సర్వే నంబర్ 109 ప్రాంతంలో ప్రతిరోజూ ఓపెన్ డ్రైనేజ్ రూపంలో మురికినీరు ప్రవహించడం వల్ల దోమల పెరుగుదల, భూగర్భ జలాల కాలుష్యం వంటి సమస్యలు తీవ్రతరం అయ్యాయి. గత నాలుగేళ్లుగా పాపయ్య కుంట చెరువులో గుర్రపు డెక్క పేరుకుపోవడంతో దోమల సమస్య పెరిగింది. అదేవిధంగా చెరువు చుట్టుపక్కల ప్రాంతాలు కూడా డ్రైనేజ్ నీటితో నిండిపోవడం ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా మారిందన్నారు. తురుక చెరువు నుండి వచ్చే మురికి నీటిని రాజధాని స్కూల్ వద్ద నుండి బండారు లేఔట్ ఎస్ఎన్డీపీ నాలాకు మళ్లించాలన్నారు. మధుర నగర్ ప్రాంతం నుండి వచ్చే డ్రైనేజ్ నీటిని పాపయ్య కుంటలోకి రాకుండా ఎస్ఎన్డీపీ లైన్లోకి డైవర్షన్ చేయాల న్నారు. పాపయ్య కుంటలో పేరుకుపోయిన గుర్రపు డెక్కను తక్షణమే తొలగించాలన్నారు. చెరువును 2021కు ముందు ఉన్నట్లుగా మంచినీటి చెరువుగా పునరుద్ధరించా లన్నారు. పాపయ్య కుంట నుండి సిరి బాలాజీ వరకు రూ. 4 కోట్ల వ్యయంతో 367 స్క్వేర్ మీటర్ల కొత్త ఎస్ఎన్డీపీ డ్రైనేజ్ ఏర్పాటు చేయడం కన్నా, రాజధాని స్కూల్ నుంచి బండారు లేఔట్ వరకు 324 స్క్వేర్ మీటర్ల నాలా నిర్మాణం చేపట్టడం ఉత్తమమని సూచించారు.చెరువు కట్టపై శుభ్రత చర్యలు తీసుకొని వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలన్నారు. పాపయ్య కుంటను రక్షించేందుకు సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆకుల సతీష్ డిమాండ్ చేశారు. ప్రజల ఆరోగ్యం, భూగర్భ జలాల పరిరక్షణ దృష్ట్యా ఈ సమస్యను అత్యవసరంగా పరిష్కరించాల్సిన అవసరం ఉందని కాలనీ ప్రజలు పేర్కొన్నారు.. అల్లాడి మహేష్ గుప్తా,కోటగిరి రాంబాబు గుప్త,కృష్ణమోహన్,రంజిత్, మాధవ రావు, అరుణ్ రావు, శ్రీనివాస్, సతీష్, పాండు, సుబ్బరాజు గుప్తా, సునీల్ గుప్తా, కళ్యాణ్ గుప్తా, అల్లం రాము, నాగరాజు, అమలేశ్వరి,శ్రీహరి గుప్తా,సునీల్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# ఐటీ కారిడార్లో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు రోడ్ల విస్తరణకు కసరత్తు







**సైబరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, ఫిబ్రవరి 14, (పీపుల్స్ న్యూస్ ) :** ఐటీ కారిడార్లో ట్రాఫిక్ రద్దీని తగ్గించి, వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించడమే లక్ష్యంగా వివిధ శాఖల అధికారులు సమన్వయంతో రోడ్డు విస్తరణ పనులపై దృష్టి సారించారు. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని కీలక మార్గాల్లో నెలకొన్న బాటిల్నెక్లను తొలగించి, రోడ్డు భద్రతను మెరుగు పరిచేందుకు శనివారం సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శ్రీజన, జలమండలి అధికారి అశోక్ రెడ్డి, శేరిలింగం పల్లి జోనల్ కమిషనర్ భోర్కడే హేమంత్ సహదేవరావు , ట్రాఫిక్-1 డీసీపీ జె. రంజన్ రతన్ కుమార్తో పాటు టీజీఐఐసీ జోనల్ మేనేజర్ ఎం. కవిత వివిధ శాఖల ఉన్నతాధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మాదాపూర్ లెమన్ ట్రీ హోటల్ నుంచి సైబర్ టవర్స్ వరకు, అక్కడి నుంచి మెడికోవర్ ఆస్పత్రి వరకు ఉన్న రహదారులను అధికారులు పరిశీలించారు. మాదాపూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దుర్గం చెరువు, నెక్టర్ గార్డెన్ ప్రాంతాల్లో ట్రాఫిక్ సాఫీగా సాగకుండా అడ్డుపడుతున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. రహదారి వెడల్పునకు ఆటంకంగా ఉన్న ఆక్రమణలు, విద్యుత్ స్తంభాలు, నీటి పైప్లైన్ల వంటి యుటిలిటీల మార్పుపై ఆయా శాఖల మధ్య సమన్వయం ఉండాలని అధికారులు ఆదేశించారు. పనులు జరిగే సమయంలో వాహనదారులకు ఇబ్బంది కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ విస్తరణ పనుల ద్వారా ఐటీ కారిడార్లో మౌలిక సదుపాయాలు మెరుగుపడటమే కాకుండా, ప్రయాణికుల భద్రత కూడా పెరుగుతుందని అధికారులు వెల్లడించారు.

# లోకేశ్ సర్ మా పాఠశాలను కాపాడండి



**మదనపల్లె(చిత్తూరు):** 'లోకేశ్ సర్..నేను చదువుకున్న పాఠశాల స్థలాన్ని కొందరు ఆక్రమించుకుంటున్నారు..మీరైనా కాపాడండి సార్' అంటూ పూర్వ విద్యార్థిని బి.నాగలక్ష్మి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్(కు వాట్సాప్ ద్వారా లేఖ రాసింది. మదనపల్లె మండలం కొత్తవారిపల్లె పంచాయతీ పాలెంకొండలో 1991లో సీఎం చంద్రబాబు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల మంజూరు చేశారని, ఇక్కడ 20 మంది విద్యార్థులు చదువుకుంటున్నారని తెలిపింది. ఇదే పల్లెలో వైసీపీ నేత ఒకరు పాఠశాల ఆవరణలోని 2కుంటల స్థలాన్ని ఆక్రమించేందుకు కుట్రలు పన్నారని పేర్కొంది.కొండ నీళ్లను పాఠశాల ఆవరణలోకి మళ్లించాడని, బయో ఫెన్సింగ్ మొక్కలను ఆవులతో మేపించేశాడని వివరించింది. ఈ విషయమై తాలూకా పోలీసులకు ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదని తెలిపింది. పాఠశాల మూతపడితే స్థలాన్ని ఆక్రమించడం సులువు అవుతుందని భావించి టీచర్లను బెదిరిస్తున్నాడని తెలిపింది. విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్న ఇలాంటి వారిపై చర్యలు తీసుకుని తమ ఊరి పాఠశాల స్థలానికి రక్షణ కల్పించి, పాఠశాల మూతపడకుండా చూడాలని కోరింది.

# ఏపీ అసెంబ్లీకి ఒకే రంగు చీరలో మహిళా ఎమ్మెల్యేలు సభకు ప్రత్యేక శోభ



**అమరావతి :** బడ్జెట్ సమావేశాల వేళ ఏపీ అసెంబ్లీలో అపురూప దృశ్యం ఆవిష్కృతమైంది. రేపటి మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని అధికార కూటమికి చెందిన మహిళా ప్రజా ప్రతినిధులు ఒకే రంగు చీరలు ధరించి సభకు రావడంతో అసెంబ్లీలో ఆధ్యాత్మిక, ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. మహిళా మంత్రులు, ఎమ్మెల్యేలు భారతీయ సంప్రదాయానికి ప్రతీకగా నిలుస్తూ ఒకే రకమైన వస్త్రధారణతో సభకు హాజరయ్యారు.ఆదివారం మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా.. నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగ మాధవి సహా పలువురు మహిళా ప్రజాప్రతినిధులు శివతత్వానికి ప్రతీకగా నిలిచే ప్రత్యేకమైన చీరలను ధరించి సభకు వచ్చారు. వారి రాకతో శాసన సభ ప్రాంగణం కళకళలాడింది. మంత్రులు గుమ్మిడి సంధ్యారాణి, ఎస్ సవితతోపాటు ఇతర మహిళా ఎమ్మెల్యేలు సైతం ఈ ప్రత్యేక డ్రెస్ కోడ్‌ను పాటించారు. ఒకే రంగు, ఒకే తరహా వస్త్రధారణతో కనిపించిన వారు సభలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ఈ సందర్భంగా మహిళా ఎమ్మెల్యేలంతా కలిసి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. మహిళా మంత్రులు, ఎమ్మెల్యేలు చూపిన ఉత్సాహాన్ని, వారి ఐక్యతా స్ఫూర్తిని పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా అభినందించారు. సంస్కృతీ సంప్రదాయాలకు విలువ ఇస్తూ.. పండుగ స్ఫూర్తిని సభకు తీసుకురావడంపై ఆయన హర్షం వ్యక్తంచేశారు. మహిళా శక్తికి, వారి సంఘటితతత్వానికి ఇది నిదర్శనమని కొనియాడారు.ఇదిలావుంటే రాజకీయాలకు అతీతంగా శాసనసభ వేదికగా మన సంప్రదాయాలను గౌరవించుకోవడం పట్ల సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి. ఈ ముందస్తు శివరాత్రి వేడుకల సందడి అసెంబ్లీకి కొత్త శోభను తీసుకొచ్చింది.


# కనక దుర్గమ్మ పాదాల చెంత ఏపీ బడ్జెట్ ప్రతులు.. పూజలు నిర్వహించిన అధికారులు

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ శాసనసభా బడ్జెట్ సమావేశాలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా 2026-27 సంవత్సరాని కిగాను ప్రవేశపెట్టిన బడ్జెట్ కాపీలను ముందుగా విజయవాడలోని కనకదుర్గమ్మ పాదల చెంత ఉంచారు. ప్రిన్సిపల్ ఫైనాన్స్ సెక్రటరీ పీయూష్ కుమార్, ఆర్తిక శాఖ కార్యదర్శి రోనాల్డ్ రోస్ తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు శాస్త్రోక్తంగా పూజలు చేశారు.అనంతరం అసెంబ్లీలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ బడ్జెట్‌ను ప్రవేశ పెట్టారు. రూ.3.32,205 కోట్లతో బడ్జెట్‌ను ప్రవేవ పెట్టారు. రెవెన్యూ వ్యయం రూ. 2,56,143 కోట్లు, మూలధన వ్యయం రూ. 53,915 కోట్లు, రెవెన్యూ లోటు రూ. 22,002 కోట్లు, ద్రవ్య లోటు రూ. .75,868 కోట్లు ఉంటుందని మంత్రి వెల్లడించారు.రాజధాని అమరావతి నిర్మాణానికి రూ. 6 వేల కోట్లు, రోడ్లు, పోర్టు, ఎయిర్‌పోర్టులకు రూ. 13,546 కోట్లు, విద్యుత్ రంగానికి రూ 13,934 కోట్లు , గృహ నిర్మాణ రంగానికి రూ. 5,451 కోట్లు , ఎన్టీఆర్ వైద్య సేవకు రూ.4 వేలు కోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. రాయలసీమ గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌కు

# మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారు

## పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి





**పటాన్ చెరు, ఫిబ్రవరి 14, (పీపుల్స్ న్యూస్ ) :** మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. జిన్నారం మున్సిపల్ ఎన్నికల్లో 9వ వార్డు నుండి స్వతంత్ర అభ్యర్థిగా విజయం సాధించిన శ్రీలత నాగరాజు. శనివారం సాయంత్రం పటాన్చెరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీ కండువా కప్పి సాదర స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. నియోజకవర్గ పరిధిలోని ఐదు మున్సిపాలిటీల సమగ్ర అభివృద్ధి.. సంక్షేమ పథకాల అమలు కోసం ప్రణాళికబద్ధంగా కృషి చేస్తున్నామని తెలిపారు. జిన్నారం మున్సిపల్ అభివృద్ధిలో భాగస్వాములు అయ్యేందుకు స్వతంత్ర అభ్యర్థి శ్రీలత నాగరాజు బిఆర్ఎస్ పార్టీలో చేరడం సంతోషకరమన్నారు... నియోజకవర్గ పరిధిలోని ఐదు మున్సిపాలిటీలలో బిఆర్ఎస్ పార్టీ అధికారం చేపట్టబోతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, నర్రా బిక్షపతి, రాజ్ కుమార్, మచ్చేందర్, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

# హార్టికల్చర్ హబ్‌కు 30వేల కోట్లు కేటాయించడంతో ఎమ్మెల్యేలంతా హ్యాపీ: సీఎం చంద్రబాబు



**అమరావతి, ఫిబ్రవరి 14:** రాయలసీమ ముఖచిత్రం మార్చింది తామేనని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు చెప్పారు. రాయల సీమ హార్టికల్చర్ హబ్‌కు 30వేల కోట్లు కేటాయించడం పట్ల ఎమ్మెల్యేలంతా సంతోషంగా ఉన్నారని సీఎం అన్నారు. ఇవాళ సీఎం చంద్రబాబు అసెంబ్లీ లాబీలో మీడియాతో మాటామంతీ జరిపారు. ఈ సంభాషణలో అమరావతి అభివృద్ధిపైనా, ప్రకాశం, రాయలసీమ అభివృద్ధి మీద కీలక వ్యాఖ్యలు చేశారు.రాష్ట్రం ఇంకా వైసీపీ పాలనలో వచ్చిన విధ్వంసం నుంచి పూర్తిగా కోలు కోవడానికి సమయం పడుతుందన్న చంద్రబాబు.. ప్రస్తుత బడ్జెట్ మెరుగైనది అయినప్పటికీ సమస్యలు ఎన్నో ఉన్నాయని అన్నారు. ఆదాయం తక్కువ, ఖర్చులు ఎక్కువ అనే వారసత్వ సమస్యను కేంద్ర సహకారంతో మేనేజ్ చేస్తున్నామని తెలిపారు. అమరావతి విషయంలో చంద్రబాబు మాట్లాడుతూ, రెండు, మూడేళ్లలో అమరావతికి ఒక రూపు వస్తుందని, రాజధానిని జాతీయ రహదారులకు అనుసంధానిస్తున్నామని చెప్పారు. దీంతో రాకపోకలు పెరిగి ఆదాయం వస్తుందని వివరించారు.రాజధాని అమరావతికి పశ్చిమ బైపాస్ వల్ల యాక్సెస్ పెరిగిందని, ఇన్నర్ రింగ్ రోడ్, ఔటర్ రింగ్ రోడ్‌లతో మరింత యాక్సెస్ మెరుగుపడుతుందని సీఎం పేర్కొన్నారు. 'ఇది అమరావతిని ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా ఉంటుంది. ఇది కేవలం రాజధాని నగర అభివృద్ధి మాత్రమే కాదు, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు కీలకం'. అని చంద్రబాబు చెప్పారు.కూటమి ప్రభుత్వం అమరావతిని గ్రీన్‌ఫీల్డ్ సిటీగా తీర్చిదిద్దుతోందని సీఎం తెలిపారు. ఇటీవల క్వాంటం వ్యాలీ భవనాలకు శంకుస్థాపన చేసి, అమరావతిని క్వాంటం టెక్నాలజీ హబ్‌గా మార్చాలనే లక్ష్యం ప్రకటించామని.. ఇది హైదరాబాద్ ఐటీ రివల్యూషన్‌తో పోల్చదగిన మరో విప్లవం అవుతుందని ఆయన అన్నారు.ప్రపంచంలో టాప్-3 క్వాంటం వ్యాలీల్లో అమరావతి ఒకటిగా నిలవాలనేది మన దీర్ఘకాలిక దృష్టి అని చంద్ర బాబు తెలిపారు. అదే సమయంలో, రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా మార్చడంపై సీఎం సంతోషం వ్యక్తం చేశారు. ఒకప్పుడు పశువులకు నీరు కూడా దొరకని రాయలసీమలో ఇప్పుడు దేశంలోనే ఉత్తమ పండ్లు (ముఖ్యంగా దానిమ్మ) పండుతున్నా యని, అప్పుడు తెచ్చిన హంద్రీ-నీవా ప్రాజెక్టు ఫలితాలు ఇప్పుడు కనిపిస్తున్నాయని చెప్పారు.రాయలసీమ, ప్రకాశం, మార్కాపురం ప్రాంతాలను గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు.. 500 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉత్పత్తి లక్ష్యంతో ప్రణాళికలు రూపొందిస్తున్నామని చంద్రబాబు వెల్లడించారు. వచ్చే 2-3 ఏళ్లలో మరింత మెరుగైన బడ్జెట్ ప్రవేశపెడతామని, రాష్ట్రం పూర్తిగా గాడిలో పడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. వ్యవసాయం, సేవా రంగాల నుంచి ఆదాయం పెరగాలని, ఒంగోలు పాలు, అనంతపురం పండ్లకు మంచి డిమాండ్ ఉందని చంద్రబాబు అన్నారు.

# ఏపీ ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభంగా వ్యవసాయ రంగం



**అమరావతి, ఫిబ్రవరి 14:** 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వ్యవసాయ బడ్జెట్‌ను మంత్రి అచ్చెన్నాయుడు ఏపీ అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. వ్యవసాయం లాభసాటిగా మారితేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతుందని, దాని ద్వారానే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని వివరించారు. రైతులను రాజులుగా చేయడమే లక్ష్యంగా 'రైతన్న మీ కోసం' కార్యక్రమాన్ని ప్రవేశపెట్టామని అచ్చెన్నాయుడు తెలిపారు. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటల సాగు, అగ్రి టెక్నాలజీ, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభంగా వ్యవసాయ రంగాన్ని గుర్తించామన్నారు.యువత వ్యవసాయం వైపు మళ్లాలంటే రంగం లాభదాయకంగా మారాలని మంత్రి చెప్పుకొచ్చారు. అధిక పోషక విలువలు ఉండే పంటల సాగుతో రైతులకు మెరుగైన ఆదాయం కల్పిస్తామని చెప్పారు. దేశ వ్యవసాయ రంగంలో ఆంధ్రప్రదేశ్ వాటా 10 శాతం ఉందని, 11 పంటలను గ్రోత్ ఇంజిన్లుగా గుర్తించామని వెల్లడించారు. వ్యవసాయ రంగం వృద్ధి రేటు 7.83 శాతం సాధించిందని తెలిపారు. పంటలను కాపాడేందుకు రైతులకు అన్ని విధాలుగా సాయం అందిస్తామని తెలిపారు.సాగునీటి సౌకర్యాల కల్పనకు బిందు సేద్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామన్నారు మంత్రి. ప్రభుత్వం రైతులకు వివిధ రూపాల్లో సాయం అందిస్తోందని వివరించారు. 24 గంటల్లో 9 వేల కోట్ల రూపాయలకు పైగా రైతుల ఖాతాల్లో జమ చేశామని చెప్పారు. పీఎం కిసాన్ పథకం కింద రూ.6,309 కోట్లు చెల్లించామన్నారు. 2026-27లో దానిని రూ. 6,600 కోట్లకు పెంచామని చెప్పారు. ధాన్యం సేకరణ బకాయిలుగా రూ.1,674 కోట్లు చెల్లిం చామని తెలిపారు.భూసార పరీక్షల ద్వారా 6 లక్షల భూసార పరీక్ష పత్రాలు అందజేశామని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. 'పొలం పిలుస్తో ంది' కార్యక్రమంతో 18 లక్షల మంది రైతులకు విస్తరణ సేవలు అందించామని పేర్కొన్నారు. పెట్టుబడి రాయితీ కింద రూ.310 కోట్లు కేటాయి ంచినట్లు తెలిపారు. యాంత్రీకరణలో 50 శాతం రాయితీతో రూ.136 కోట్లు కేటాయించామని వివరించారు. 80 శాతం రాయితీతో రూ.90.4 కోట్లతో.. 1,130 డ్రోన్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. గతేడాది రూ.182 కోట్ల రాయితీతో విత్తనాల సరఫరా చేశామని మంత్రి పేర్కొన్నారు.

# ఏపీ బడ్జెట్‌లో గత ప్రభుత్వ ఆర్థిక విధ్వంసంపై ప్రస్తావన



**అమరావతి, ఫిబ్రవరి 14:** ఏపీ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టేందుకు కూటమి ప్రభుత్వం తీసుకున్న వివిధ చర్యలను బడ్జెట్‌లో ప్రత్యేకంగా ప్రస్తావించారు మంత్రి పయ్యావుల కేశవ్ (. గత ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిన బిల్లుల చెల్లింపులు, కేంద్ర ప్రాయోజిత పథకాల పునరుద్ధరణ, ఆర్థిక కార్యాకలాపాల పునరుజ్జీవన చర్యలను ఆర్థిక మంత్రి బడ్జెట్‌లో వివరించారు. స్థానిక సంస్థలకు బదలాయించిన నిధులు, అధిక రుణాలపై వడ్డీలను తగ్గించేందుకు జరిపిన సంప్రదింపుల వివరాలను కూడా బడ్జెట్‌లో పొందుపరిచారు. ఆర్థిక శాఖ వర్గాలు ఇలాంటి అంశాలను బడ్జెట్‌లో ప్రస్తావించడం ఇదే తొలిసారి. గత ప్రభుత్వ ఆర్థిక విధ్వంసాన్ని ప్రజలకు తెలియజేయడం కోసమే ఈ వివరాలను చేర్చామని ప్రభుత్వ వర్గాలు పేర్కొంటున్నాయి. వడ్డీలను తగ్గించాలని..ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వం అధిక వడ్డీలకు తీసుకున్న రుణాలపై వడ్డీలను తగ్గించామని వివిధ ఆర్థిక సంస్థలతో సంప్రదింపులు జరిపామని తెలిపారు. 12.3 శాతం వడ్డీని 9 శాతానికి తగ్గించేలా ఆ సంస్థలను ఒప్పించామని వివరించారు. ఇప్పటి వరకు రూ. 43,298 కోట్ల మేర రుణాలకు వడ్డీలు తగ్గించాలని సంప్రదింపులు జరిగాయని అన్నారు. దీని ఫలితంగా ఏడాదికి రూ. 327 కోట్లు ఆదా అవుతోందని చెప్పారు. మరో రూ. 1.20 లక్షల కోట్లకు వడ్డీ రేట్లు తగ్గించేందుకు సంప్రదింపులు కొనసాగుతున్నాయని, ఇవి ఫలిస్తే ఏడాదికి రూ. 1658 కోట్లు ఆదా అవుతుందని అంచనా వేశారు ఆర్థిక మంత్రి.నిధుల విడుదల పెరిగింది..గత ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిన బిల్లుల్లో రూ. 24,811 కోట్లు చెల్లించామని పయ్యావుల కేశవ్ వెల్లడించారు. ఆర్థిక కార్యకలాపాల పునరుద్ధరణకు ఇరిగేషన్, రహదారుల పనుల కోసం కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి రూ.37,030 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. పంచాయతీలు, మున్సిపాల్టీల బలోపేతం కోసం ఫైనాన్స్ కమిషన్ నిధులను రూ. 3,797 కోట్ల మేర బదలాయించామని చెప్పారు. గత ప్రభుత్వం నిలిపేసిన కేంద్ర ప్రాయోజిత పథకాల్లో 85 స్కీమ్‌ల పునరుద్ధరణకు రూ. 18,701 కోట్లు వెచ్చించామని చెప్పారు. దీని ఫలితంగా కేంద్రం నుంచి మరిన్ని నిధులు విడుదల అవుతున్నాయని మంత్రి పయ్యావుల వివరించారు.రూ.100 కోట్లతో ఏపీ హెల్త్ ఫండ్ .సంపద సృష్టి లక్ష్యంగాఏపీ వెల్త్ ఫండ్ ఏర్పాటును బడ్జెట్‌లో ప్రతిపాదించినట్టు ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. రూ.100 కోట్ల కార్పస్‌తో ఈ ఫండ్ ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. ఈ ఫండ్ ద్వారా దేశంలోని వివిధ ప్రాజెక్టుల్లో పెట్టుబడులు పెట్టనున్నామని చెప్పారు. ప్రైవేట్ ఇన్వెస్టర్లను భాగస్వాములుగా ఆహ్వానిస్తున్నామని బడ్జెట్‌లో వెల్లడించారు. ఈ పెట్టుబడుల ద్వారా రాష్ట్ర ఖజానాకు ఆదాయం చేకూరేలా ప్రణాళికలు రూపొందించామని తెలిపారు. వివిధ దేశాలు సావరిన్ ఫండ్‌ల ద్వారా ప్రాజెక్టుల్లో పెట్టుబడులు పెడుతున్నట్టు, అదే విధానాన్ని ఏపీలోనూ కూటమి ప్రభుత్వం అవలంబిస్తోందని మంత్రి వివరించారు.ఆర్థిక సంస్కరణలపై.రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని పునరుద్ధరించడానికి తీసుకొచ్చిన సంస్కరణలను బడ్జెట్ ప్రసంగంలో ప్రస్తావించారు ఆర్థిక మంత్రి. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, ట్రెడ్స్ డిజిటల్ ప్లాట్‌ఫాం అందుబాటులోకి తెచ్చామని చెప్పారు. సాస్కి కింద ఇప్పటి వరకు రూ. 6,544 కోట్ల నిధులను వినియోగించు కున్నామని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి మరో రూ. 1,438 కోట్లు వినియోగించుకునే అవకాశం ఉందని వెల్లడిం చారు. పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్ సక్సెస్‌ఫుల్‌గా జరిగిందని, ఏపీ లాజిస్టిక్స్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు. పారిశ్రామిక వృద్ధి కోసం ఇప్పటి వరకు 26 పాలసీలు రూపొందించామని మంత్రి పేర్కొన్నారు.

# పార్టీ నిర్ణయమే ఫైనల్ నేతలకు మంత్రి నారా లోకేశ్ దిశానిర్దేశం



అమరావతి, ఫిబ్రవరి 14 : టీడీపీ నేతలకు ఏపీ విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. పార్టీ పరంగా నేతలంతా ఏబీసీ ఫార్ములా అనుసరించాలన్నారు. సరైన ప్రణాళిక(ఏబీసీ) అనే ఈ సూత్రంతో నిత్యం ప్రజల్లో ఉండాలని సూచించారు. పార్టీ నిర్ణయం తీసుకునే ముందు వరకూ ఎవరు ఎంతైనా తమ అభిప్రాయాలను బలంగా వినిపించవచ్చని పేర్కొన్నారు. ఒకసారి పార్టీ నిర్ణయం జరిగాక నేతలు ఎవరైనా దానికి కట్టుబడి ఉండాల్సిందేనని స్పష్టం చేశారు. ఈనెల 28న యలమంచిలిలో శంకుస్థాపన చేసే బ్లూ జెట్ పరిశ్రమ ద్వారా రూ.2300 కోట్ల పెట్టుబడి ఏపీకి రానుందని చెప్పుకొచ్చారు.మానవీయ సంబంధాలు ముఖ్యం.ఏఐ, క్వాంటం ఎంత ముఖ్యమో మానవీయ సంబంధాలూ అంతే ముఖ్యమని మంత్రి నారా లోకేశ్ వ్యాఖ్యానించారు. యువగళం పాదయాత్ర ముగిశాక టీడీపీ నేతలందరితో సరదాగా మాట్లాడేవాడినని, అధికారంలోకి వచ్చాక కూడా ఆ హ్యూమన్ రిలేషన్ మిస్ కాకూడదని చెప్పారు. తనకు నాయకులు అంతా తెలుసు.. కానీ వారి కుటుంబ సభ్యులు కొంతమంది తెలీదని చెప్పుకొచ్చారు. నేతల కుటుంబాలతో బంధం బలోపేతం కోసమే డిన్నర్ సమావేశాలు నిర్వహించామని స్పష్టం చేశారు. ఏపీ బడ్జెట్ సమావేశాలప్పుడైనా ఇలా నేతలందరితో ఏటా కలిసేలా ప్రణాళిక చేసుకున్నానని తెలిపారు.ఇంకో 2కిలోలు బరువు తగ్గాలి.రాత్రి 9:30 దాటినా ఆత్మీయ సమావేశం నుంచి కదిలేందుకు నేతలు ఇష్టపడలేదని లోకేశ్ అన్నారు. అంత సరాదాగా తెలియకుండానే సమయం గడిచిపోయిందన్నారు. బరువు మరీ ఎక్కువ తగ్గుతున్నానని అంతా అంటున్నారని, ఇంకో 2 కిలోల వరకు బరువు తగ్గితే తన లక్ష్యం పూర్తవుతుందని తెలిపారు. సంక్షోభంలో అవకాశాలు సృష్టించుకోవటం ప్రతిపక్షంలో అలవాటైందని పేర్కొన్నారు. రాజకీయంగా సిద్ధాంతాలు ఎంత అవసరమో.. నేతలతో హ్యూమన్ టచ్ అంతే అవసరమన్నారు. ఈ విషయం ప్రధాని మోదీ నుంచే నేర్చుకున్నానని వివరించారు. మోదీ ప్రధానిగా ఎంత బిజీగా ఉన్నా నేతలు ఎవరికైనా బాగోపోతే పర్సనల్‌గా ఫోన్ చేసి వారి బాగోగులు తెలుసుకుంటారనేది కొందరికే తెలుసునని చెప్పుకొచ్చారు. క్వాంటం, ఏఐలని సీఎం చంద్రబాబు చూసుకుంటారని, తాను మానవీయ సంబంధాలు చూసుకుంటానని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు.

# చంద్రబాబుపై బండ్ల గణేశ్ అభిమానం మరువలేనిది



**అమరావతి, ఫిబ్రవరి 14:** తిరుమలకు చేపట్టిన 'సంకల్ప యాత్ర' పూర్తి అయిన సందర్భంగా సినీ నిర్మాత, నటుడు బండ్ల గణేశ్ (కుటుంబసమేతంగా సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరిని కలిశారు. ఈ విషయాన్ని భువనేశ్వరి సోషల్ మీడియా ఎక్స్ వేదికగా తెలియజేశారు. చంద్రబాబుపై బండ్ల గణేశ్ చూపిన అభిమానం మరువలేనిదని భువనేశ్వరి పోస్టు చేశారు.భువనేశ్వరి ట్వీట్..'సంకల్ప పాదయాత్ర విజయవంతంగా పూర్తి చేసి.. కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వరస్వామి ఆశీస్సులు తీసుకుని వచ్చిన సినీ నిర్మాత బండ్ల గణేశ్.. కుటుంబసమేతంగా కలవడం సంతోషం కలిగించింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిపై ఆయన చూపిన అభిమానం మరువలేనిది. ఆ దేవదేవుడి కరుణాకటాక్షాలు వారిపై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను' అని భువనేశ్వరి ట్వీట్ చేశారు. కాగా, సంకల్ప పాదయాత్రను బండ్ల గణేశ్ విజయవంతంగా పూర్తి చేసుకున్న విషయం తెలిసిందే. జనవరి 19న తెలంగాణలోని షాద్‌నగర్‌లో ప్రారంభమైన ఈ 'సంకల్ప యాత్ర' 23 రోజుల్లో సుమారు 535-537 కిలోమీటర్ల మేర సాగింది. ఫిబ్రవరి 10న తిరుమల చేరుకున్న బండ్ల గణేశ్.. శ్రీ వేంకటేశ్వరస్వామి దర్శనం చేసుకున్నారు. ఈ యాత్రను 2023లో గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అప్పటి ప్రతిపక్ష నేత, ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్ట్ అయిన సమ యంలో మొక్కుకున్న మొక్కుగా బండ్ల గణేశ్ తెలిపారు. జైలు నుంచి చంద్రబాబు బయటకు వచ్చి అధికారం చేపడితే.. పాద యాత్ర చేస్తానని సంకల్పం చేశారు బండ్ల గణేశ్. ఆ మొక్కు తీరినందుకు భక్తిభావంతో ఆయన ఈ యాత్రను పూర్తి చేసి, తిరుమలలో స్వామివారిని దర్శించుకున్నారు. ' నా జన్మలో ఇది గొప్ప ఘట్టం. ఈ జన్మంతా శ్రీవారికి సేవ చేస్తాను' అని బండ్ల గణేశ్ పేర్కొన్నారు.

# ఇటుక బట్టి నిర్వహణతో

# జబ్బున్న పడ్డ చెరువు.!

## కాలుష్యంతో చెరువు విలవిల.. వ్యాపారికి డబ్బులు గలగల

**కుత్బుల్లాపూర్ : ఫిబ్రవరి 14 (పీపుల్స్ న్యూస్)**
దుండిగల్ గండి మైసమ్మ రెవెన్యూ పరిధిలోని గాగిల్లాపూర్ లో కోతినారు చెరువు కాలుష్యం బారిన పడింది. చెరువుకు సమీపంలో నిర్వహిస్తున్న అక్రమ ఇటుక బట్టి కార్యకలాపాల వ్యర్థాలు చెరువులో చేరడంతో చెరువులో ఉన్న నీరు రంగు మారి బయానక దృశ్యాలు కనిపిస్తున్నాయి. పశువులు కూడా నీరు తాగేందుకు వెనకడుగు వేస్తున్న పరిస్థితులు అక్కడ కనిపిస్తున్నాయి. ఇలాంటి పరిస్థితులలో బాధ్యత కలిగిన ప్రభుత్వ అధికారులుగా అక్రమ ఇటుక బట్టీలను అక్కడి నుండి తరలించాల్సిన అధికారులు, తమకేం










పట్టదనట్లు వ్యవహరిస్తున్నట్లు కనిపిస్తోంది.

**డబ్బు సంపాదనే లక్ష్యంగా బట్టి నిర్వాహకులు.**
కోతినారు చెరువు ప్రాంతంలో కొందరు వ్యాపారులు కేవలం ధనార్జనే లక్ష్యంగా ఇటుక బట్టీలను నిర్వహిస్తూ ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తోంది. ప్రభుత్వ నిబంధనలను పక్కనపెట్టి నివాస ప్రాంతాల సమీపంలోనే బట్టీలు నడపడం వల్ల తీవ్ర కాలుష్యం వ్యాపించి స్థానికులు శ్వాసకోశ సమస్యలు, చర్మ వ్యాధులతో ఇబ్బందులు పడుతున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.బట్టీల నుంచి వెలువడుతున్న దుమ్ము, పొగల కారణంగా చిన్నపిల్లలు, వృద్ధులు ఎక్కువగా అనారోగ్యానికి గురవుతున్నారని స్థానికులు చెబుతున్నారు. పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన మార్గదర్శకాలు ఉన్నప్పటికీ వాటిని పట్టించుకోకుండా వ్యాపారులు లాభాల కోసం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు వ్యక్తమవుతున్నాయి.ఇటుక బట్టీల నిర్వహణపై సంబంధిత అధికారులు సరైన పర్యవేక్షణ చేయకపోవడం పరిస్థితిని మరింత దిగజారుస్తుందని ప్రజలు అంటున్నారు. అనుమతులు, భద్రతా ప్రమాణాలు, కాలుష్య నియంత్రణ చర్యలపై సమగ్ర విచారణ జరిపి నిబంధనలు ఉల్లంఘిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.



**చెరువు కుంటలను కాపాడాల్సిన హైడ్రా మౌనం...! ?**
చెరువులు, కుంటలను కాపాడాల్సిన బాధ్యత ఉన్న హైడ్రా మౌనం పాటిస్తున్నదా...? అనే ప్రశ్న స్థానిక ప్రజల్లో తీవ్రంగా వినిపిస్తోంది. పట్టణ విస్తరణ, అక్రమ ఆక్రమణలు, మురుగునీటి కలుషణంతో అనేక చెరువులు నశిస్తున్న వేళ కోతి నారు చెరువు పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారిందని ప్రజలు వాపోతున్నారు.స్థానికుల కథనం ప్రకారం, చెరువు పరిమితుల్లో అక్రమ చెత్త పారబోత, మట్టి పూడిక పెరుగుదల వంటి సమస్యలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ స్పష్టమైన చర్యలు కనిపించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెరువును పరిరక్షించకపోతే భూగర్భ జలాలపై తీవ్ర ప్రభావం పడటంతో పాటు వర్షాకాలంలో వరద ముప్పు పెరిగే అవకాశముందని నిపుణులు హెచ్చరిస్తున్నారు."కోతి నారు చెరువును నిజంగా హైడ్రా కాపాడాలంటే తప్పనిసరిగా ఈ ప్రాంతంలో నిర్వహిస్తున్న ఇటుక బట్టీలపై కఠిన చర్యలు తీసుకోవాలి. ఆక్రమణలను తొలగించి చెరువుకు పూర్వ వైభవం తీసుకురావాలి" అని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. చెరువు సంరక్షణలో నిర్లక్ష్యం కొనసాగితే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరిస్తున్నారు.

# మహాశివరాత్రి నాడు మీ రాశి ప్రకారం శివుడికి ఈ వస్తువులను సమర్పిస్తే.. సిరిసంపదలకు లోటే ఉండదు..!




సనాతన ధర్మంలో మహా శివరాత్రి అత్యంత పవిత్రమైన పండుగగా భావించబడుతుంది. పంచాంగం ప్రకారం 2026 సంవత్సరంలో మహా శివరాత్రి ఫిబ్రవరి 15, ఆదివారం నాడు జరగనుంది. పురాణాల ప్రకారం ఈ పవిత్ర రాత్రినే పరమేశ్వరుడు, పార్వతి దేవి వివాహం జరిగినట్లు విశ్వసిస్తారు. ఈ రాత్రి ఉపవాసం, జాగరణ, అభిషేకం, మంత్రజపం చేయడం ద్వారా భక్తులు కష్టాల నుంచి విముక్తి పొందడంతో పాటు వృత్తి, కుటుంబ జీవితం, ఆధ్యాత్మిక ప్రగతిలో శుభ ఫలితాలను పొందుతారని నమ్మకం. జ్యోతిష్యశాస్త్రం ప్రకారం, తమ తమ రాశులకు అనుగుణంగా పూజలు చేస్తే శివుని ప్రత్యేక అనుగ్రహం లభిస్తుంది. ఇప్పుడు 12 రాశుల వారికి అనుసరించవలసిన పూజా విధానాలు తెలుసుకుందాం.మేష రాశి ఉదయం స్నానం చేసి గాయత్రీ మంత్రాన్ని జపించండి. శివలింగానికి పాలు, తేనె కలిపిన నీటితో అభిషేకం చేయండి. బెల్లంతో చేసిన తీపి వంటకాలు నైవేద్యంగా సమర్పిస్తే అదృష్టం కలుగుతుంది.వృషభ రాశి“ఓం నమః శివాయ” మంత్రాన్ని భక్తితో జపించాలి. పెరుగు, చెరకు రసంతో అభిషేకం చేయండి. నందికి పచ్చిమేత తినిపించి, రేగు పండ్లు సమర్పించడం శుభప్రదం.మిథున రాశి తెల్లని వస్త్రాలు ధరించి పూజ చేయండి. పంచామృతంతో (పాలు, పెరుగు, తేనె, నెయ్యి, చక్కెర) అభిషేకం చేసి, స్వచ్ఛమైన నీటితో శుభ్రం చేయాలి. “ఓం మహేశ్వరాయ నమః” జపించండి.కర్కాటక రాశి సూర్యోదయ సమయంలో సూర్యునికి ప్రార్థన చేసి, శివుడికి పాలు, తేనె, నీటితో అభిషేకం చేయండి. గంధం, బియ్యం సమర్పించడం మనశ్శాంతి ఇస్తుంది.సింహ రాశి “ఓం జటాధా రాయ నమః” మంత్రాన్ని జపించండి. దానిమ్మ రసంతో అభిషేకం చేసి, నెయ్యి దీపం వెలిగించండి. ఇది గౌరవం, ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుం ది.కన్య రాశి “ఓం శూలపాణయే నమః” జపిస్తూ చెరకు రసంతో అభిషేకం చేయండి. బిల్వదళాలు సమర్పించడం శ్రేయస్కరం.తులా రాశి గంగా జలంతో అభిషేకం చేయండి. ధాతుర వంటి శివప్రియ పదార్థాలు సమర్పించి, “ఓం నమః శివాయ” జపించండి. ఇది ఆర్థిక శ్రేయస్సుకు దోహదం చేస్తుంది.వృశ్చిక రాశి పచ్చి పాలతో అభిషేకం చేసి, శివ మంత్రాలు జపించండి. ఇది జీవితంలోని అడ్డంకులను తొలగిస్తుంది.ధనుస్సు రాశి కుంకుమపువ్వు కలిపిన పాలతో అభిషేకం చేయండి. బిల్వపత్రాలు, జిల్లేడు పువ్వులు సమర్పించి “ఓం నాగేశ్వరాయ నమః” జపించండి. మకర రాశి మహామృత్యుంజయ మంత్రాన్ని పఠించండి. పాలు, పెరుగు, ధాతురం సమర్పించడం ద్వారా కష్టాల నుంచి ఉపశమనం పొందవచ్చు. కుంభ రాశి “ఓం భూమేశ్వరాయ నమః” జపించండి. కుంకుమ కలిపిన పాలు అరించి, శమీ ఆకులు సమర్పించడం శని ప్రభావాలను తగ్గిస్తుంది.మీన రాశికొబ్బరి నీటితో అభిషేకం చేయండి. గంధం, ధాన్యాలు సమర్పించడం ద్వారా వృత్తిలో పురోగతి కలుగుతుంది. భక్తి, విశ్వాసంతో చేసిన పూజే అత్యంత ఫలప్రదం. శివుని స్మరణ, ఉపవాసం, రాత్రి జాగరణ చేయడం ద్వారా మహాశివరాత్రి పర్వదినాన్ని మరింత పవిత్రంగా జరుపుకోవచ్చు. ఈ వార్తలోని సమాచారం మత సంబంధమైన అంశాలపై ఆధారపడి ఉంది. పాఠకుల ఆసక్తి మేరకు అందించడం జరిగింది. దీనిని సంస్థ ధృవీకరించదు.)

# శివరాత్రి రోజు ఆలయానికి వెళ్తున్నారా ఈ ఒక్కటీ తెచ్చుకుంటే మీ జీవితం ధన్యమే!



మహా శివరాత్రి వెచ్చచేస్తోంది. అత్యంత పవిత్రమైన దినాలలో ఈ రోజుకు కూడా ఒకటి. ఈ రోజున శివ భక్తులు అందరూ పరమ శివుడిని మారేడు దళాలతో పూజిస్తుంటారు. అంతే కాకుండా మహాభిషేకాలు చేస్తూ.. శివ నామస్మరణ చేస్తుంటారు. ముఖ్యంగా ఉపావసం ఉంటూ జాగరణ చేస్తారు.ముఖ్యంగా ఈ రోజున చాలా మంది, ఉదయాన్నే బ్రహ్మముహూర్తంలో నిద్ర లేచి, స్నానం ఆచరించి, శివ పూజ చేస్తారు. అంతే కాకుండా తప్పకుండా శివాలయానికి వెళ్లి పరమశివుడుని పూజిస్తారు. అయితే ఈ రోజు ఆలయానికి వెళ్ళి ఒక వస్తువు మీ వెంట తెచ్చుకుంటే, మీ జన్మ ధన్యం అయినట్లేనంట. ఇంతకీ ఆ వస్తువు ఏంటో ఇప్పుడు చూసేద్దాం.ముఖ్యంగా ఈ రోజున చాలా మంది, ఉదయాన్నే బ్రహ్మముహూర్తంలో నిద్ర లేచి, స్నానం ఆచరించి, శివ పూజ చేస్తారు. అంతే కాకుండా తప్పకుండా శివాలయానికి వెళ్లి పరమశివుడుని పూజిస్తారు. అయితే ఈ రోజు ఆలయానికి వెళ్ళి ఒక వస్తువు మీ వెంట తెచ్చుకుంటే, మీ జన్మ ధన్యం అయినట్లేనంట. ఇంతకీ ఆ వస్తువు ఏంటో ఇప్పుడు చూసేద్దాం.మహా శివరాత్రి ఫిబ్రవరి 15న వస్తుంది. అయితే ఈ రోజున ఎవరు అయితే శివలింగానికి అభిషేకం చేస్తారో వారికి శివుడి అనుగ్రహం కలుగుతుందంట. అంతే కాకుండా అభిషేకం తర్వాత కొన్ని వస్తువుల ఇంటికి తెచ్చుకుంటే దారిద్ర్యం దూరమై ఐశ్వర్యాలు కలుగుతాయంట. ఇంతకీ ఏం చేయాలో ఇప్పుడు చూద్దాం.మహా శివరాత్రి ఫిబ్రవరి 15న వస్తుంది. అయితే ఈ రోజున ఎవరు అయితే శివలింగానికి అభిషేకం చేస్తారో వారికి శివుడి అనుగ్రహం కలుగుతుందంట. అంతే కాకుండా అభిషేకం తర్వాత కొన్ని వస్తువుల ఇంటికి తెచ్చుకుంటే దారిద్ర్యం దూరమై ఐశ్వర్యాలు కలుగుతాయంట. ఇంతకీ ఏం చేయాలో ఇప్పుడు చూద్దాం.అభిషేకం తర్వాత శివుడికి సమర్పించిన బిల్వ పత్రం ఇంటికి తెచ్చుకోవడం చాలా శుభ ప్రదం. ముఖ్యంగా ఆర్థిక సమస్యలతో బాధపడే వారు ఈ పత్రాన్ని బీరువాలో లేదా, పర్సులో పెట్టుకోవడం వలన అప్పుల సమస్యలు తీరిపోయి. ఆర్థికంగా కలిసి వస్తుందంట.అభిషేకం తర్వాత శివుడికి సమర్పించిన బిల్వ పత్రం ఇంటికి తెచ్చుకోవడం చాలా శుభ ప్రదం. ముఖ్యంగా ఆర్థిక సమస్యలతో బాధపడే వారు ఈ పత్రాన్ని బీరువాలో లేదా, పర్సులో పెట్టుకోవడం వలన అప్పుల సమస్యలు తీరిపోయి. ఆర్థికంగా కలిసి వస్తుందంట.అదే విధంగా శివాలయంలో పూజ చేసినప్పుడు, పార్వతీ దేవికి సమర్పించిన పూలు, గాజులు, సింధూరం తీసుకొచ్చుకొని, మీరు ధరించడం వలన అదృష్టం కలిసి వస్తుందంట. వైవాహిక జీవితంలోని సమస్యలు తొలిగిపోయి, దంపతుల మధ్య ప్రేమ పెరుగుతుందంట. ఆ జంటపై అమ్మవారి ఆశీస్సులు ఉంటాయంట.అదే విధంగా శివాలయంలో పూజ చేసినప్పుడు, పార్వతీ దేవికి సమర్పించిన పూలు, గాజులు, సింధూరం తీసుకొచ్చుకొని, మీరు ధరించడం వలన అదృష్టం కలిసి వస్తుందంట. వైవాహిక జీవితంలోని సమస్యలు తొలిగిపోయి, దంపతుల మధ్య ప్రేమ పెరుగుతుందంట. ఆ జంటపై అమ్మవారి ఆశీస్సులు ఉంటాయంట.అలాగే శివుడికి అభిషేకం చేసిన నీటిని ఇంటికి తీసుకొచ్చు కొని, వాటిని ఇంటిలో చల్లడం వలన ప్రతి కూల శక్తి దూరం అవుతుందంట. ఇంటిలో ఉన్న సమస్యలన్నీ దూరమై, సంతోషకర వాతావరణం నెలకుంటుంది. నోట్ : పై సమాచారం కేవలం ఇంటర్నెట్ ఆధారంగా మాత్రమే ఇవ్వడం జరిగింది. నోట్ : ఈ వార్తలలో ఇవ్వబడిన సమాచారం మత విశ్వాసాలపై ఆధారపడి ఉంది. పాఠకుల ఆసక్తి మేరకు.. పలువురు పండితుల సూచనలు, వారి తెలిపిన అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే.. వీటిలో ఎలాంటి శాస్త్రీయ ఆధారాలు లేవని పాఠకులు గమనించాలి. టీవీ9 తెలుగు దీనిని ధృవీకరించలేదు.అలాగే శివుడికి అభిషేకం చేసిన నీటిని ఇంటికి తీసుకొచ్చు కొని, వాటిని ఇంటిలో చల్లడం వలన ప్రతి కూల శక్తి దూరం అవుతుందంట. ఇంటిలో ఉన్న సమస్యలన్నీ దూరమై, సంతోషకర వాతావరణం నెలకుంటుంది. నోట్ : పై సమాచారం కేవలం ఇంటర్నెట్ ఆధారంగా మాత్రమే ఇవ్వడం జరిగింది. నోట్ : ఈ వార్తలలో ఇవ్వబడిన సమాచారం మత విశ్వాసాలపై ఆధారపడి ఉంది. పాఠకుల ఆసక్తి మేరకు.. పలువురు పండితుల సూచనలు, వారి తెలిపిన అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే.. వీటిలో ఎలాంటి శాస్త్రీయ ఆధారాలు లేవని పాఠకులు గమనించాలి. టీవీ9 తెలుగు దీనిని ధృవీకరించలేదు.

# సోషల్ మీడియాలో నయా ట్రెండ్? – “జీరో పోస్టింగ్”తో హీరోలుగా యువత!



ఈతరం యువతకు ఫొటోలు, వీడియోలు, స్టేటస్ అప్‌డేట్‌లు, లైక్స్, కామెంట్లు ఇవే లోకం. గుడి, కొత్త ప్రదేశాలు, ఫంక్షన్లు ఇలా ఫ్రెండ్స్?తో బయటకు వెళ్లితే చాలు, ప్రతిదాన్నీ స్టేటస్?గా పెట్టుకోవడం అలవాటుగా మారిపోయింది. అయితే, ఇటీవల యువతలో ఒక ఆసక్తికరమైన మార్పు కనిపిస్తోంది. అదే, ‘జీరో పోస్టింగ్?’. ఈ నయా ట్రెండ్?ను డిజిటల్ మెచ్యూరిటీగా భావిస్తున్నారు. ఈ క్రమంలో జీరో పోస్టింగ్? ఎందుకు ట్రెండ్?గా మారిందో ఇప్పుడు తెలుసుకుందాం!జీరో పోస్టింగ్ అంటే : సోషల్ మీడియాలో అకౌంట్ ఉన్నఎఅయితే, జీరో పోస్టింగ్ అంటే సోషల్ మీడియా నుంచి పూర్తిగా దూరమవడం కాదు, దాన్ని అదుపులో పెట్టుకోవడం. ఇది యువతలో డిజిటల్ మెచ్యూరిటీని కూడా సూచిస్తుంది. మన జీవితాన్ని నిరంతరం ప్రదర్శించాల్సిన అవసరం లేదని యువత గ్రహిస్తున్నారు. అందువల్ల ఇది ఒక ట్రెండ్‌గా మాత్రమే కాకుండా, డిజిటల్ సమతుల్యత వైపు యువత వేస్తోన్న ఒక చైతన్యమైన అడుగుగా చూడొచ్చని నిపుణులు చెబుతున్నారుప్పటికీఫొటోలు పోస్టు చేయకపోవడం, వ్యక్తిగత జీవితం బయటపెట్టకపోవడం, లైక్స్, కామెంట్ల కోసం ప్రయత్నించకపోవడమే ‘జీరో పోస్టింగ్’. యువత సోషల్ మీడియాను ఉపయోగిస్తున్నప్పటికీ తమ గురించి ఏమీ పోస్టు చేయకుండడమే ఈ కొత్త ధోరణి ప్రత్యేకత.ప్రైవసీపై అవగాహన : ఇప్పుడు ఫొటోలు, పర్సనల్ ఇన్ఫర్మేషన్ ఎంత ఈజీగా దుర్వినియోగానికి గురవుతోందో యువతకు స్పష్టంగా తెలుసు. ఏఐ వచ్చిన తర్వాత ఈ పరిస్థితి ఇంకాస్తా ఎక్కువైంది. ఫేక్ అకౌంట్లు, ట్రోలింగ్, ఫొటోలను మార్ఫింగ్ చేయడం, డేటా దుర్వినియోగం వంటి విషయాల కారణంగా యువత తమ వ్యక్తిగత విషయాలను పంచుకోవడానికి వెనకాడటం మొదలైంది.డబ్బు విషయంలో ఈ పొరపాట్లు చేస్తున్నారా? – మహిళలూ ఇలా జాగ్రత్త పడండి!మానసిక ఒత్తిడి : మానసిక ఆరోగ్యంపై పెరిగిన అవగాహన కూడా జీరో పోస్టింగ్‌కు దారి తీస్తోంది. లైక్స్ తగ్గితే కలిగే నిరాశ, కామెంట్ల వల్ల వచ్చే ఆందోళన నుంచి బయటపడేందుకు కొంతమంది పూర్తిగా పోస్టింగ్ మానేశారు. వారు సోషల్ మీడియాను కేవలం సమాచారం తెలుసుకునే సాధనంగా, లేదా ఇతరుల కంటెంట్ చూడడానికి మాత్రమే పరిమితం చేస్తున్నారు.ఫేక్ జీవితం చూపించడంపై విసుగు : సోషల్ మీడియాలో చాలా మంది ఫేక్ జీవితాన్ని చూపిస్తారు. దీంతో వారి ప్రదర్శనలపై యువత విసిగిపోతోంది. సోషల్ మీడియాలో కనిపించే ‘పర్‌ఫెక్ట్ లైఫ్’ వాస్తవం కాదని అర్థం చేసుకున్న యువత, జీరో పోస్టింగ్ వైపు మొగ్గు చూపుతున్నారట.డిజిటల్ డిటాక్స్ : నిరంతరం స్క్రీన్‌లో ఉండడం వల్ల వచ్చే అలసటను తగ్గించుకోవడానికి యువత జీరో పోస్టింగ్‌ను ఎంచుకుంటున్నారు. అయితే, వారు సోషల్ మీడియాలో యాక్టివ్?గా ఉన్నప్పటికీ, తమ సమాచారాన్ని మాత్రం పంచుకోవడం లేదు. ఒకవేళ పోస్టు చేస్తే, మన ఫొటోకు ఎన్ని లైక్‌లు వచ్చాయి? ఎంత మంది కామెంట్ చేశారు? వంటి ఆలోచనలతో పదేపదే వాటిని చెక్ చేస్తోంటే, స్క్రీన్ సమయం పెరిగిపోతోంది.అయితే, జీరో పోస్టింగ్ అంటే సోషల్ మీడియా నుంచి పూర్తిగా దూరమవడం కాదు, దాన్ని అదుపులో పెట్టుకోవడం. ఇది యువతలో డిజిటల్ మెచ్యూరిటీని కూడా సూచిస్తుంది. మన జీవితాన్ని నిరంతరం ప్రదర్శించాల్సిన అవసరం లేదని యువత గ్రహిస్తున్నారు. అందువల్ల ఇది ఒక ట్రెండ్‌గా మాత్రమే

# ట్రెండింగ్ మైక్రో గ్రీన్స్ – ఇంట్లోనే ఇలా పెంచేద్దామా!



ప్రస్తుతం చాలా మందికి ఆరోగ్యం పట్ల అవగాహన పెరిగింది. తాజా పండ్లు, కూరగాయలు, మిల్లెట్స్?, డ్రై ఫ్రూట్స్?, ఫైబర్? ఫుడ్? ఇలా ప్రతి దానిపైనా అవగాహన తెచ్చుకుంటున్నారు. ముఖ్యంగా, దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారు మరిన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు. మొలకలు, గ్రాస్? జ్యూస్?, నట్స్? తీసుకోవడానికి మొగ్గు చూపుతున్నారు. ఈ క్రమంలో ఇంట్లోని పెరడు, గోడలు, కిచెన్ బాల్కనీలోనే మైక్రోగ్రీన్స్ పెంచేందుకు చాలామంది ప్రయత్నిస్తున్నారు. మరికొందరు వాటినెలా పెంచాలో తెలియక ఇబ్బందిపడుతున్నారు. అలాంటి వారికి నిపుణులు పలు సూచనలు చేస్తున్నారు. వాటిని తేలిగ్గానే పెంచుకోవచ్చని చెబుతున్నారు. మరి, ఆ వివరాలేంటో ఇప్పుడు చూద్దాం.
మైక్రోగ్రీన్స్ అంటే : వారం నుంచి రెండు వారాల మధ్య పండించిన మూడు అంగుళాల ఎత్తు వరకు పెరిగే ఆకుకూరలు, కాయగూరల మొక్కల్ని మైక్రోగ్రీన్స్?గా పరిగణిస్తారు. వీటిని పెంచుకోవడం చాలా సులభం. అధిక మొత్తంలో పోషకాలు ఉండడంతో వ్యాధినిరోధక శక్తిని పెంచుతాయంటున్నారు పోషకాహార నిపుణులు.మిద్దె పంటలకు ఇంటి ఎరువు – ఎలా తయారుచేసుకోవాలో తెలుసా?ఇంటి ఆవరణలోనే సాగు : ఎక్కువ మట్టి అవసరం లేదు. ఎలాంటి ఎరువులతోనూ పని ఉండదు. నామమాత్రపు పెట్టుబడితో తక్కువ రోజుల్లోనే ఇంటి వద్దే పెంచుకోవచ్చు.ట్రేలు, ప్లాస్టిక్ డబ్బాలు, ఖాళీ సీసాలు, కుండలు, తొట్టెలను ఉపయోగించుకోవచ్చు.వాటిలో మట్టి, కోకోపిట్, వర్మీకంపోస్టు తగిన మోతాదుల్లో వేసి విత్తనాలు నాటితే సరిపోతుంది. ఒక దాంట్లో ఒక రకమైనవే వేసుకోవాలి.ఈ మైక్రో గ్రీన్స్?ను హైడ్రోఫోనిక్ విధానం అంటే నీటిలోనూ పండించేలా పెంచుకోవచ్చు. ఈ విధానంలో జాగ్రత్తలు అవసరం. అందుకే, ఎక్కువ మంది మట్టిలో వేస్తారు. విత్తనాల ఆధారంగా వారం నుంచి రెండు వారాల్లోపు కట్ చేసుకోవాలి. కొన్నింటిని 21 రోజుల వరకు సమయం పడుతుంది.
వీటికి తప్పకుండా ఎండ తగిలేలా జాగ్రత్తగా చూసుకోవాలి. రోజుకు మూడు, నాలుగు గంటలు ఎండలో ఉంచి తర్వాత ఇంట్లో పెట్టుకోవచ్చు.మెండుగా :మైక్రో గ్రీన్స్?లో అధికంగా విటమిన్ సి ఉంటుంది. ఇ, ఎ, కె, బి3, బి6, బి12 ఉంటాయి. కెరోటినాయిడ్లు, లెమోనాయిడ్లు, పీచుపదార్థం, క్లోరోఫిల్ ఉంటుంది.సాధారణంగా పెరిగిన ఆకుకూరలతో పోల్చితే మైక్రోగ్రీన్స్?లో 4 నుంచి 40 శాతం వరకు అధిక పోషకాలు ఉంటాయని అమెరికా మేరిల్యాండ్ విశ్వవిద్యాలయం గుర్తించింది.ఇంతకీ ఏవి పండించుకోవచ్చు? : బ్రకోలి, ముల్లంగి, కొత్తిమీర, పాలకూర, తోటకూర, బచ్చలి, పుదీనా, పెసలు, నువ్వులు, వేరుశనగ, ఆవాలు, క్యారెట్, బీట్?రూట్, కాలీఫ్లవర్, క్యాబేజి, ఉల్లీ, వెల్లుల్లి, సన్?ఫ్లవర్, కాలే, మెంతులు ఇలా అన్ని రకాల ఆకుకూరలు, కాయగూరలు, దుంపలు, గింజలకు చెందిన విత్తనాలు నాటుకోవచ్చు. అవి మొలకెత్తి మూడు అంగుళాలు పెరిగాక వాటి వేళ్లను కత్తిరించి ఆహారంగా తీసుకోవచ్చు.ఎలా తినాలి? :మూడు అంగుళాలు పెరిగాక వేళ్లు కత్తిరించేసి, మిగతా భాగాన్ని మనం తీసుకునే ఆహారంలో నేరుగా ఉపయోగించుకోవచ్చు. వీటిని కర్రీలా వండకూడదు. అసలు ఉడికించకూడదు. మీరు తినే ఆహార పదార్థాల మీద వేసుకొని తినాలంటున్నారు నిపుణులు. మనకు ఇష్టమైన వంటకాల్లో వీటిని జోడించుకోవడం వల్ల ఆహార సమతుల్యతను రెట్టింపు చేసుకోవచ్చని చెబుతున్నారు.సాధారణంగా ఆకుకూరలు, కాయగూరలను ఉడికించి తింటాం. ఇలా చేయడం వల్ల సగానికి పైగా పోషకాలు, విటమిన్లు ఆవిరైపోతాయని తెలియజేస్తున్నారు.
మైక్రోగ్రీన్స్?ను పచ్చిగా తినడంతో పూర్తిస్థాయిలో పోషకాలందుతాయని పేర్కొంటున్నారు.ఉదయం అల్పాహారంలో సలాడ్?గా తీసుకోవచ్చు. మనం ఇంట్లో తయారు చేసుకునే సలాడ్స్, శాండ్?విచ్, ఆమ్లెట్?లో వేసుకుంటే రుచిగా ఉంటుందని చెబుతున్నారు.మనం వండుకునే కిచిడీ, ఉప్మా, అన్ని రకాల కూరలు, బిర్యానీ ఇతర అన్నీ వంటకాలపై కొత్తిమీర, పుదీనా చల్లినట్లు చల్లుకొని తినేయొచ్చని తెలియజేస్తున్నారు.ఏయూలో ప్రయోగాత్మకంగా పండించిన మైక్రోగ్రీన్స్?లో 60 ఎంజీ పోషకాలుంటే సాధారణ వంటకాల్లో సగాని కన్నా తక్కువున్నాయి. ఆయా ట్రేల పరిమాణం ఆధారంగా విత్తనాలు చల్లుకోవాలి. ఏ వయసు వారైనా తినొచ్చు. మధుమేహం, ఇతర ఆరోగ్య సంబంధ సమస్యలున్న వారు కూడా తీసుకోవచ్చు – డా.ఎం. రాజేశ్వరి, సహాయ ఆచార్యులు, ఏయు.

# తొలిదశ పార్లమెంట్ సమావేశాలు ముగింపు



పార్లమెంట్ బడ్జెట్ తొలిదశ సమావేశాలు ముగిసాయి. యధావిధిగా రాష్ట్రపతి ప్రసంగం, బడ్జెట్ ప్రసంగం, రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానం వంటివన్నీ యథాలాపంగా ముగించేశారు. నానాటికి తీసికట్టు నాగంబొట్లు అన్నట్లుగా..ఈ సమావేశాలను కూడా మొక్కుబడిగానే ముగించేశారు. బడ్జెట్ కేటాయింపుల్లో పెద్దగా మెరుపేలమీ లేవు. ప్రభుత్వం చెబుతన్నదే చర్వితచరణంగా చెబుతున్నారు. ఇకపోతే స్పీకర్ ఓంబిర్లాపై అవిశ్వాస తీర్మానం ఒకటి ఈ సమావేశాల్లో ప్రధాన అంశంగా మారింది. తమకు మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదన్నది ప్రధాన ప్రతిపక్షం ఆరోపణగా ఉంది. స్పీకర్, ప్రబుత్వానికి సంబంధించినంత వరకు ఇదో మరక లాంటిదే. చరిత్రలో ఫలానా స్పీకర్ తీరుపై అవిశ్వాసం పెట్టారని గుర్తుండిపోతుంది.నిజానికి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ఎంతో ముఖ్యమైనవి. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చలోనే అనేక విషయాలు ప్రస్తావనకు వస్తాయి. పాలకపక్షాన్ని విపక్షాలు నిలదీస్తాయి. విపక్షాలకు అలాంటి అవకాశం రావడం లేదు. అలాగే అవకాశం వచ్చేలా విపక్షం కూడా వ్యవహరించడం లేదు. చర్చ జరిగితే ప్రజల సమస్యలు దేశానికి తెలిసేవి. కానీ మొక్కుబడి సమావేశాలు సాగుతున్న తీరు దురదృష్టకరం. రాష్ట్రపతి ప్రసంగంపై రాజ్యసభలోనే ప్రధాని సమాదానం చెప్పి సరిపుచ్చారు. మోడీ అధికారంలోకి వచ్చాక విపక్షాల సమస్యలను ఆకళింపు చేసుకోవడమో లేదా, వారినుంచి చర్చను ఆహ్వానించడమో జరగడం లేదు. అర్థవంతమైన చర్చలను చూసి పార్లమెంట్ ఎన్నో ఏళ్లు గడిచి పోతున్నాయి. పార్లమెంటుకు ప్రధాని సమాధానం ఇవ్వకపోవడం చాలా బాధాకరం. ప్రతిపక్ష నేతగా రాహుల్ ప్రసంగానికి కూడా అవకాశం ఇవ్వడం లేదు. ఇకపోతే విపక్షనేతను పార్లమెంట్‌కు అనర్హుడిని చేయాలని బిజెపి సభ్యుడు కూడా ప్రతిపాదించడం కేవలం కక్షసాధింపు చర్యగానే చూడాలి. తమ తప్పుల్ని కప్పి పుచ్చుకోవడానికి, వాటి నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికి పాలకపక్షం చేస్తున్న ప్రయత్నాలు ఎంతోకాలం సాగవని గుర్తించాలి. అమెరికాతో ఒప్పందం కావచ్చు, యూరోపియన్ యూనియన్‌తో ఒప్పందం కావచ్చు..పార్లమెంటు చర్చించాల్సి ఉంది. ప్రభుత్వ తీసుకుంటున్న నిర్ణయాలపై చర్చ సాగాలి. కానీ అలా సాగడం లేదు. అధికార పార్టీ నేతలు అడుగడుగునా రాహుల్ గాంధీ నిలదీసి ప్రశ్నిస్తున్నారు. దానిబదులు అతను ఏం చెబుతాడో తెలుసుకుంటే బాగుండేది. రాహుల్ గాంధీ ఇస్తున్న వాయిదా తీర్మానాలు ఎలాగూ చర్చకు రావడం లేదు. కనీసం మరో విధంగా చర్చకు తీసుకునే అవకాశం గురించి రాహుల్ ఆలోచించడం లేదు. ఒకవేళ సమస్యలపై సిరయస్‌గానే చర్చ జరగాల్సి ఉంటే అందుకు అనేక రకాల మార్గాలు ఉన్నాయి. రూల్స్ పొజిషన్ ఉంది. అలా చర్చను కోరే అవకాశం సులువు. అమెరికాతో వాణిజ్య ఒప్పందం పేర నడుస్తున్న ప్రహసనంలో ఏం జరిగిందో దేశ ప్రజలకు తెలియాలి. అమెరికా మధ్యంతర ఒప్పందం కారణంగా దాని ప్రభావం మనదేశ రైతాంగంపై పడుతుందన్న భావన ఉంది. అలాంటిదేమీ లేదని పాలకవర్గం చెబుతోంది. అవే విషయం పార్లమెంట్ వేదికగా చెప్పివుంటే బాగుండేది. దేశ ఉత్పత్తులపై సుంకాన్ని జీరో శాతానికి తేవడం అంటే.. ఇక్కడి చిన్న, సన్నకారు వ్యవసాయదారుల్ని, వ్యాపారుల్ని రోడ్డున పడేయడమేనని అంటున్నారు. దేశాన్ని పట్టి పీడిస్తున్న అనేక సమస్యలకు పార్లమెంట్ చర్చల ద్వారా పరిష్కారం చూపాల్సి ఉంది. అమెరికాతో వాణిజ్య ఒప్పంద నిర్ణయం చిన్నవిషయం కాదు. ఇది కేవలం మోడీకి సంబంధించినది అస్సలే కాదు. పార్లమెంటును విశ్వాసం తీసుకోవాల్సింది. కీలకమైన విషయాల్లో ఈ దేశ పార్లమెంటును విశ్వాసంలోకి తీసుకోవడం అవసరం. కానీ అలా జరగడంలేదు. వాణిజ్య ఒప్పందం కోసం రష్యాతో చమురు కొనుగోళ్లు తగ్గించినా అమెరికా మనల్ని పాకిస్తాన్‌తో సమానంగా చూడడం దురదృష్టకరం. ఇప్పుడు ప్రధానిగా ఈ దేశ ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత మోడీపై ఉంది. అనేక సమస్యలను చర్చించడానికి పార్లమెంట్‌కు అవకాశం కల్పించాలి. ప్రజల అనుమానాలు నివృత్తి చేయాలి. దేశ ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నట్లు వస్తున్న ఆరోపణలకు సవివరమైన సమాధానం రావాల్సి ఉంది.

అప్పుడే పార్లమెంట్‌కు విలువ ఉంటుంది. ఇందుకు తాము అనుగుణంగా ఉన్నామా లేమా అన్నది ఇరుపక్షాలు బేరీజు వేసుకోవాల్సి సమయం కూడా.

# లాయర్ స్వప్న కేసులో నిందితుల అరెస్ట్

## హత్యకు ఉప యోగించిన కార్లు, ఫోన్లు స్వాధీనం

## భూ వివాదం నేపథ్యంలోనే హత్య జరిగినట్లు పోలీసుల వెల్లడి





**రంగారెడ్డి,ఫిబ్రవరి14:** మొయినాబాద్ కేతిరెడ్డిపల్లిలో న్యాయవాది స్వప్న హత్య కేసులో పోలీసులు కీలక విషయాలు వెల్లడించారు. చేవెళ్ల కోర్టులో ప్రాక్టీస్ చేస్తున్న అడ్వకేట్ గోటికె స్వప్న ఫిబ్రవరి 4న రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ సమీపంలో దారుణ హత్యకు గురైన సంగతి తెలిసిందే. ఈ కేసులో నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు శనివారం మీడియా ముందు ప్రవేశపె ట్టారు. న్యాయవాది స్వప్న హత్యకు భూ వివాదమే కారణమని నిర్ధారించారు. హత్యకు పాల్పడిన నలుగురు నిందితులలో ప్రధాన నిందితుడు స్వప్న సొంత అన్న గోటికె రాజు మరో ముగ్గురు సహచరులతో కలిసి హత్యకు కుట్ర చేసినట్లు ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ డీసీపీ యోగేష్ గౌతమ్ చెప్పారు. సర్వే నంబర్ 339లోని 4 ఎకరాల భూమిపై వివాదం. భూమి సర్వే కోసం వెళ్లిన సమయంలో నిందితులు స్వప్నపై దాడికి పాల్పడ్డారు. మొదటగా కారుతో ఢీకొట్టి, తర్వాత రాళ్లు,కర్రలతో దాడి చేసి అనంతరం కత్తితో గొంతు కోసి హత్య చేశారు. దీంతో ఘటన స్థలంలోనే స్వప్న మృతి చెందింది. హత్య అనంతరం ఇన్నోవా కార్, స్కూటీలో నిందితులు పరారయ్యారు. ఇన్నోవా కారు, స్కూటీ సీజ్ చేశారు. నలుగురు నిందితుల మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. హత్యకు ఉపయోగించిన కొడవలిని కూడా సీజ్ చేశాం అని డీసీపీ యోగేష్ తెలిపారు.చెల్లిని చంపిన సొంత అన్న కేసులో మరో వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఇప్పటికే స్వప్న అన్న రాజుతో పాటు ఇద్దరి పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. స్వప్న లొకేషన్ వివరాలు ఎప్పటికప్పుడు రాజుకు చేరవేసిన శేఖర్ అనే మరో వ్యక్తిని పోలీసులు పట్టుకున్నారు. గతంలోనూ రెండు సార్లు స్వప్నను హత్య చేసేందుకు ప్రయత్నించినట్టు రాజు విచారణలో ఒప్పుకున్నాడు. ఒకసారి కారుతో మరోసారి బుల్డోజర్‌తో స్వప్నను ఢీ కొట్టించే ప్రయత్నం చేశాడు రాజు. హత్య చేసి రోడ్డు ప్రమాదంగా మలిచేందుకు ప్లాన్ చేశాడు. రెండు ఘటనల నుంచి స్వప్న తప్పించుకుంది. సీసీ కెమెరాలు లేని ప్రదేశాలు చూసి స్వప్నను వెనుక నుంచి ఢీ కొట్టేందుకు రాజు ప్లాన్ చేశాడు. ప్లాన్ సక్సెస్ చేసేందుకు తన స్నేహితులు వీరేష్, శివ, శేఖర్ సహాయం తీసుకున్నాడు. ఈ రోడ్డు ప్రమాదం కేసులను హత్యాయత్నం కేసులుగా పోలీసులు మార్చనున్నారు.

# ప్రదోష కాలమే పరమశివుడికి ప్రీతికరం

- ఆ సమయంలోనే పూజలు చేస్తే మంచిది



**వేములవాడ,ఫిబ్రవరి14:** తిథులలో త్రయోదశి, చతుర్దశి చాలా ప్రత్యేకమైనవి. శివరాత్రికి సంబంధించినంత వరకు 'ప్రదోష' కాలం చాలా ముఖ్యం. అంటే రాత్రి కాలం అని అర్థం. రాత్రి వేళ ప్రదోషంతో ప్రారంభమవుతుంది. అంటే... సాయంత్రం ఆరు నుంచి ఏడు గంటల మధ్య సమయం అన్నమాట. ఈ సమయంలో పరమేశ్వరుడిని పూజించినా, శివ పంచాక్షరీ ధ్యానం చేసినా మానసిక ప్రశాంతత లభిస్తుంది. విద్యార్థుల్లో జ్ఞాపకశక్తి పెరుగుతుంది. ఇక, త్రయోదశికి మన్మథుడు, చతుర్దశికి కలి పురుషుడు అధిపతులు. వీరిరువురినీ నియంత్రించే శక్తి ఒక్క పరమేశ్వరుడికే ఉంది. అలాగే బుధ, గురువారాలు బుద్ధికీ, మాటకీ సంకేతం గనక... రోజూ కాకపోయినా ఈ రోజుల్లో, ఆ తిథుల్లో ప్రదోషకాలంలో శివారాధన చేయాలని చెబుతారు. 'ఓం నమః శివాయ' అని స్మరిస్తే చాలు కరిగిపోతాడు పరమశివుడు. భక్తితో ఓ సుమం సమర్పించినా సంతుష్టుడవుతారు. ఇక స్వామికెంతో ప్రీతి కరమైన ప్రదోష కాలంలో పూజిస్తే విశేష ఫలితాలు ఉంటాయి. ప్రదోషమంటే పాప నిర్మూలన. తెలిసీ తెలీక చేసే పాపకర్మల వల్ల ప్రతిబంధకాలను కొని తెచ్చుకున్నట్లవుతుంది. దాంతో పురోభివృద్ధికి ఉన్న అవకాశాలు పరిమితమౌతాయి. ఆ పాపకర్మలు నిర్జీవం కావాలంటే, దానికి తగ్గ పుణ్యకర్మలు చేయాలి. పరమశివుడు ప్రమథ గణాలతో కొలువయ్యుండే ప్రదోషకాలంలో శివుని స్మరిస్తే మన పాప కర్మల ఫలాన్ని తాను స్వీకరించి కష్టాలను తొలగిస్తాడనేది భక్తుల నమ్మకం. అందుకే ఉపవాసంత తరావత ప్రదోష కాలంలో అభిషేకాలు చేయాలి.

# శివరాత్రి రుద్రుడికి ప్రీతకరం

## ఉపవాసంతో స్వామికి అర్చన మంచిది



**ద్రాక్షారామం,ఫిబ్రవరి14:** శివుడికి ఎంతో ప్రీతికరమైన రోజు మహా శివరాత్రి. హిందువులు పెద్ద పండుగల్లో శివరాత్రి ఒకటి. పార్వతీదేవిని శివుడు పెళ్లాడిన రోజునే ఈ పండుగగా జరుపుకుంటారు. అలాగే శివపురాణంలో మహాశివరాత్రికి సంబంధించి ఇంకొన్ని కథలు కూడా ఉన్నాయి. మాఘమాసంలోని కృష్ణ పక్ష చతుర్దశి రోజున మహా శివరాత్రి వస్తుంది. ఈ రోజున శివుడిని భక్తి, పూజలతో కొలిస్తే అంతా మంచి జరుగుతుందని నమ్ముతారు. ఈ ఏడాది అలాంటి పవిత్రమైన రోజు ఫిబ్రవరి 15న వచ్చింది. దేశమంతటా శివాలయాల్లో పెద్ద ఎత్తున శివరాత్రి సంబరాలు జరుగుతుంటాయి. శివరాత్రి అనగానే అందరికీ వెంటనే గుర్తొచ్చేది. ఉపవాసం, జాగరణ. ఈ రోజున ఉపవాసం ఉండి, రాత్రి జాగరణ చేస్తే పుణ్యం దక్కుతుందని భక్తులు ప్రగాఢంగా నమ్ముతారు.శివరాత్రి నాడు తెల్లవారుజామునే లేచి, స్నానం చేసి ఆ తర్వాత శివరాత్రి వ్రతాన్ని మొదలుపెట్టాలి. ఈ వ్రతం చేసేటప్పుడు ఉపవాసం, జాగరణం, బ్రహ్మచర్యం అనే నియమాలు పాటించాలి. ఇంట్లోనే గానీ, ఆలయంలోగానీ వ్రతాన్ని ఆచరించవచ్చు. రాత్రంతా జాగరణం ఉండి, ఉదయాన్నే స్నానం చేశాక మళ్లీ పూజ చేసి వ్రతాన్ని విడవాలి. అన్నం లాంటి రోజూ తీసుకునే ప్రధాన ఆహారం కాకుండా పాలు, పండ్లు మాత్రమే, అదీ సాయంత్రం పూటనే తీసుకోవాలి. ఇతరులతో దైవ సంబంధమైన మాటలనే ఎక్కువగా మాట్లాడితే మంచిది. ఓం నమః శివాయ మంత్రాన్ని జపిస్తూ ఉండాలి.అనారోగ్యంతో ఉన్నప్పుడు ఉపవాసం ఉండకండి.మహా శివరాత్రి నాడు భక్తులు ఉపవాస దీక్షను పాటిస్తారు. చాలామంది కఠినంగా ఉండి.. కనీసం నీరు కూడా తాగరు. దీనిని నిర్జల ఉపవాసం అంటారు. కొంతమంది పాలు పండ్లు లాంటి సాత్విక ఆహారం తీసుకుంటారు. ప్రస్తుతం జీవన ప్రమాణాల దృష్ట్యా పెరుగు, మజ్జిగ, కొబ్బరి నీరు డ్రై ఫ్రూట్స్ వంటివి కూడా తినవచ్చు. శివరాత్రి మరుసటి రోజు సూర్యోదయం అయిన తరువాత ఉపవాస దీక్షను విరమించాలి. మహాశివరాత్రి ఉపవాస సమయంలో కొన్ని ఆహారాలను ఖచ్చితంగా తినకూడదు. వీటిలో గోధుమలు, బియ్యం, పప్పులు మరియు పప్పుధాన్యాలు వంటి ధాన్యాలు ఉన్నాయి. ఉల్లిపాయలు, వెల్లుల్లి , ఉడికిన పదార్థాలను తినకూడదు. ఇంకా వీటితో పాటుగా మద్యం, పొగాకు వంటి వాటికి దూరంగా ఉండాలని పండితులు చెబుతున్నారు. శివరాత్రికి చేసే జాగరణ మనలో ఉన్న శివత్వాన్ని జాగృతం చేస్తుంది. జాగరణం మనలో ఉన్న శివుడిని జాగృతం చేస్తుంది, తమస్సును తొలగిస్తుంది. సినిమాలు చూస్తునో, పిచ్చి కబుర్లు చెప్పుకుంటూనో, కాలక్షేపం చేస్తూనో చేసే జాగరణకు అది జాగరణ అవ్వదు, కాలక్షేపం మాత్రమే అవుతుంది. అప్పుడు పుణ్యం రాకపోగా, ఆ సమయంలో మట్లాడిన చెడు మాటల వలన పాపం వస్తుంది. శివరాత్రి మరునాడు ఉదయం శివాలయాన్నిసందర్శించి, ప్రసాదం తీసుకుని, ఇంటికి వచ్చి భోజనం చేసి ఉపవాస వ్రతం ముగించాలి.

# సమాచార హక్కు చట్టం 2005 ప్రస్తుత పరిస్థితుల్లో మన బాధ్యత

- ఆర్టీ ఐ యాక్ట్ స్టేట్ రిసోర్స్ పర్సన్, రాంటెంకి క్రిష్ణ



**కొమరంభీమ్ ఆసిఫాబాద్ :ఫిబ్రవరి 14 :** సమాచార హక్కు చట్టం 2005 అనేది భారతదేశంలో పారదర్శకత, జవాబుదారీతనం మరియు పౌర సాధికారతను ప్రోత్సహించే ఒక పరివర్తనాత్మక చట్టం. ఈ చట్టం ప్రకారం, ఏ పౌరుడైనా ప్రభుత్వ అధికారి నుంచి ఏదైనా సమాచారాన్ని అభ్యర్థించవచ్చు. సంబంధిత అధికారి అభ్యర్థించిన సమాచారానికి వెంటనే లేదా ముప్పై రోజుల్లోపు తగిన ప్రతిస్పందనను అందించాల్సి ఉంటుంది.ప్రస్తుత పరిస్థితుల్లో, సమాచార హక్కు చట్టం 2005 గురించి అవగాహన పెంచడం మరియు దానిని సమర్థవంతంగా అమలు చేయడం చాలా ముఖ్యం. ఈ చట్టం ద్వారా, పౌరులు తమ ప్రభుత్వాన్ని జవాబుదారీగా ఉంచడానికి మరియు పనితీరులో పారదర్శకతను కోరుకునే అధికారాన్ని పొందుతారు.

**మన బాధ్యత:**

- సమాచార హక్కు చట్టం 2005 గురించి అవగాహన పెంచడం మరియు దానిని సమర్థవంతంగా అమలు చేయడం.
- ప్రభుత్వ అధికారుల నుంచి సమాచారాన్ని అభ్యర్థించడం మరియు వారి ప్రతిస్పందనను పర్యవేక్షించడం.
- అవినీతి మరియు పారదర్శకత లోపాలను నివేదించడం మరియు వాటి పరిష్కారం కోసం కృషి చేయడం.
- సమాచార హక్కు చట్టం 2005 యొక్క ప్రాముఖ్యత గురించి ఇతరులకు అవగాహన కల్పించడం.సమాచార హక్కు చట్టం 2005 అనేది భారతదేశంలో పారదర్శకత మరియు జవాబు దారీతనాన్ని పెంపొందించడానికి ఒక శక్తివంతమైన సాధనం. ఈ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా, మనం మన ప్రభుత్వాన్ని మరింత పారదర్శకంగా, జవాబుదారీగా చేయవచ్చునని ఆర్టీ ఐ యాక్ట్ స్టేట్ రిసోర్స్ పర్సన్ రాంటెంకి క్రిష్ణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు..

# తాటిపల్లి లో 42వ మహాశివరాత్రి జాతర కు వచ్చిన భక్తులకు అన్నదానం ప్రసాదం వితరణ

- కౌటాల మండలంలోని పలు జీపీ ల సర్పంచుల ఆధ్వర్యంలో





**కొమరంభీమ్ఆసిఫాబాద్ :ఫిబ్రవరి 14 :**కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లాసిర్పూర్ నియోజకవర్గం కౌటాల మండల కేంద్రము లోని తాటిపల్లి కుర్తా దేవాలయం లో జరిగే 42వ మహాశివరాత్రి జాతరకు విచ్చేసే భక్తులకు అన్నదానం మహాప్రసాదం వితరణ కార్యక్రమం నిర్మలా, దామాజీ, పటేల్ బడగే,వా రిచే నిర్వహించారు.జాతరకు వచ్చిన మహారాష్ట్ర, తెలంగాణ రాష్ట్రాల భక్తులు మహాప్రసాదం స్వికరించారు. ఇట్టి అన్నదానం కార్యక్రమం లో తాటిపల్లి సర్పంచ్ బడగే సంతోష్, పార్డి సర్పంచ్ మాడవి చందు, శీర్ష సర్పంచ్ గాండ్ల మల్లేష్, గుండాయి పేట్ సర్పంచ్ ఏలేకర్ సంతోష్, మొగడ్ ధగడ్ సర్పంచ్ శ్రీ మతి ఏర్మా సుమన్ బాయి, గురుడుపేట సర్పంచ్ రాయిసిడం భీంరావు, భక్తులు,తదితరులు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# జూనియర్ లెక్చరర్ పోస్టులకు అభ్యర్థుల ఎంపిక జాబితా విడుదల..




**ఆంధ్రప్రదేశ్ : ఫిబ్రవరి 14, :**జూనియర్ లెక్చరర్ పోస్టులకు సంబంధించి అభ్యర్థుల ఎంపిక జాబి తాను ఏపీపీఎస్సీ విడుదల చేసింది. ఆంగ్లం, సంస్కృతం, గణితం, జంతుశాస్త్రం, చరిత్ర సబ్జెక్టు లకు 17 మంది అభ్యర్థుల ఎంపిక జాబితాను వెబ్ సైట్లో ఉంచింది. మొత్తం 47 పోస్టులకు 2023 డిసెంబరు 28న ఏపీపీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసింది. విద్యార్హతలు, కంప్యూటర్ నైపుణ్య పరీక్షలో అను త్తీర్ణులు కావడం, ఉర్దూ పోస్టులకు అభ్యర్థులు లేకపోవడంతో ఆరు సబ్జెక్టుల ఫలితాలను పెం డింగ్లో పెట్టింది. పాలిటెక్నిక్ లెక్చరర్ పోస్టులకు ఎంపికైన అభ్యర్థుల జాబితాను ఏపీపీఎస్సీ విడు దల చేసింది.10 సబ్జెక్టులకు సంబంధించి 25 మంది అభ్యర్థుల జాబితాను వెబ్సైట్లో ఉంచింది.

# రెండు వారాల్లో ఎన్నికలు.. నేడు నిర్ణయం



**హైదరాబాద్ : ఫిబ్రవరి 14,** తెలంగాణ పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చాటిన కాంగ్రెస్ పార్టీ ఇక ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలపై ఫోకస్ చేసింది. సీఎం రేవంత్ రెడ్డి శనివారం సాయ ంత్రం మంత్రులతో కీలక సమావేశం నిర్వహించనున్నారు. మున్సిపల్ ఫలితాలను సమీక్షించడంతోపాటు అసెంబ్లీ సమా వేశా లు, సంక్షేమ పథకాలకు నిధుల సమీకరణ, పరిషత్ ఎన్నికల నిర్వహణపైనా చర్చించనున్నారు. మరో రెండు వారాల్లోనే ఎన్నికలు నిర్వహించేలా ప్రణాళిక సిద్ధం చేయనున్నారు.

# పెళ్లికి మంచి ముహూర్తాలు ఇవే..



**ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ : ఫిబ్రవరి 14, :**తెలుగు రాష్ట్రాల్లో పెళ్లిళ్ల సందడి మొదలుకానుంది. ఈ నెల 17తో శుక్ర మౌఢ్యమి ముగియడంతో 19వ తేదీ నుంచి పెళ్లి ముహూర్తాలు ప్రారంభం కానున్నాయని పండితులు చెబుతున్నారు. ఫిబ్రవరి: 19, 20, 21, 24, 25, 26 మార్చి: 1, 3, 4, 7, 8, 9, 11, 12 ఏప్రిల్: 15, 20, 21, 25, 26, 27, 28, 29 మే: 1, 3, 5, 6, 7, 8, 13, 14 జూన్: 21, 22, 23, 24, 25, 26, 27, 29
జులై: 1, 6, 7, 11 నవంబర్: 21, 24, 25, 26 డిసెంబర్: 2, 3, 4, 5, 6, 11, 12.

# సీసీ రోడ్డు ప్రారంభం



**ఓదెల : ఫిబ్రవరి 14 :** పెద్దపెల్లి జిల్లా ఓదెల మండలంలోని హరిపురం గ్రామంలో శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు ఆదేశాల మేరకు తుమ్మల మల్లయ్య ఇంటి నుండి తుమ్మల శేషమ్మ ఇంటి వరకు తుమ్మల బాపు ఇంటి నుండి కర్రే స్వామి ఇంటి వరకుఐదు లక్షల రూపాయలతోటి సీసీ రోడ్డును ప్రారంభించడం జరిగినది .శాసనసభ్యులు రోడ్డును మంజూరు చేసినందుకు గ్రామస్తులందరూ కృతజ్ఞతలు తెలిపారు.

# తెలంగాణ మున్సిపల్ ఎన్నికల తుది ఫలితాలు.. అధికారిక ప్రకటన..

| Party | Votes Polled | Vote Share % |
|---|---|---|
| INC | 1122260 | 41% |
| BRS | 864209 | 32% |
| BJP | 373773 | 14% |
| IND | 229677 | 8% |
| AIMIM | 51829 | 2% |
| AIFB | 20877 | 0.8% |
| CPM | 19596 | 0.7% |
| CPI | 18024 | 0.7% |
| JSP | 8144 | 0.3% |
| BSP | 5809 | 0.2% |
| TRAP | 3162 | 0.1% |
| Grand Total | 2720204 | 100% |

**వార్డుల వారీగా.. మొత్తం (2995) :**కాంగ్రెస్ –1537 బీఆర్ఎస్ – 781బీజేపీ – 336 ఎంఐఎం – 70ఇతరులు –271పార్టీల వారీగా వచ్చిన ఓట్లు.. కాంగ్రెస్ – 11,22,260 బీఆర్ఎస్ – 8,64,209 బీజేపీ – 3,73,773

# బెజ్జూర్ డబ్బా ప్రధాన రహదారి లో ఘోర రోడ్డు ప్రమాదం

- బోలోరో, బైక్ ను డీ కొట్టగా ఒకరికి తీవ్ర గాయాలు



**కొమరంబీమ్ఆసిఫాబాద్ : ఫిబ్రవరి 14 :**కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం బెజ్జూర్ మండలం పరిధి లోని రెబ్బేన సమీపంలో బెజ్జూర్ నుండి డబ్బా వైపు వెళ్తున్నబోలోరో వాహనము రెబ్బేన నుండి బెజ్జురు వైపు బైక్ పై వస్తున్నా క్రమంలో బైక్ నుఆక్సిడెంట్ చేయగా వ్యక్తికీ తీవ్ర గాయాల(య్యాయి. వెంటనే స్థానికులు 108అంబులెన్సు కు సమాచారం అందించగా ఈ ఎం టీ మధు, పైలట్ షణ్ముఖ, అంబులెన్సు లో కాగజ్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారని, బోలోరో వాహనాన్ని గుర్తించలేపోయమని,క్షత్ర గాత్రన్నీ ఆసుపత్రికి తరలించుటకు ప్రయత్నిచుచుండగా గుర్తించలేకపోయాం అనిడబ్బా వైపు వెళ్లిందని గ్రామస్తులు తెలిపారు.

# చెన్నారావుపేట ప్రభుత్వ పాఠశాలకు 30 వేల విలువగల వాటర్ ప్యూరిఫైయర్ విరాళం



**చెన్నారావుపేట: 14 ఫిబ్రవరి** వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలకు గ్రామ సర్పంచ్ కంది శ్వేత కృష్ణ చైతన్య రెడ్డి రూ.30,000 విలువైన వాటర్ ప్యూరిఫైయర్‌ను విరాళంగా అందజేశారు.పాఠశాలలో శుద్ధమైన, సురక్షితమైన తాగునీరు అందుబాటులో ఉండేలా ఈ ప్యూరిఫైయర్‌ను ఏర్పాటు చేయడం జరిగింది.దీని ద్వారా విద్యార్థులు ప్రతిరోజూ పరిశుభ్రమైన నీటిని పొందగలరని తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మానుపాటి పాపమ్మ , ఉపాధ్యాయులు, విద్యార్థులు సర్పంచ్ కంది శ్వేత కృష్ణ చైతన్య రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# చెన్నారావుపేట ఫిజికల్ సైన్స్ ఫోరం ఆధ్వర్యంలో మండల స్థాయి టాలెంట్ టెస్ట్ ఏర్పాటు


**–విద్యార్థులు నూతన సాంకేతికతను అందిపుచ్చుకోవాలి: ఎంఈఓ సరళ**

**–జిల్లా స్థాయికి ఎంపికైన రిత్విక, హర్షిత్ సాయి, ద్రాక్షాయని**





**చెన్నారావుపేట: 14 ఫిబ్రవరి** వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండల విద్యా వనరుల కేంద్రంలో చెన్నారావుపేట ఫిజికల్ సైన్స్ ఫోరం ఆధ్వర్యంలో సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. చెన్నారావుపేట ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంఈఓ బైరి సరళ మాట్లాడుతూ: విద్యార్థులు నూతన సాంకేతికతను అందిపుచ్చు కోవాలని, విద్యార్థి దశ నుండే శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని కోరారు. నేటి బాలలే రేపటి శాస్త్రవేత్తలుగా ఎదగాలన్నారు. భవిష్యత్తు అంతా సాంకేతికమయం అవుతున్నందున విద్యార్థులు సైన్స్ పై మక్కువ పెంచుకోవాలన్నారు. చెన్నారావుపేట మండలంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి వరంగల్ జిల్లా స్థాయికిఎంపికైన విద్యార్థుల వివరాలు ప్రకటించారు.కేజీబీవీ చెన్నారావుపేట విద్యార్థిని ఏ. రిత్విక, జెడ్పిహెచ్ఎస్ జల్లి విద్యార్థి, బి. హర్షిత్ సాయి, జడ్పీహెచ్ఎస్ ఉప్పరపల్లి విద్యార్థిని సిహెచ్. ద్రాక్షయని జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫిజికల్ సైన్స్ ఫోరం రాష్ట్ర బాధ్యులు పిన్నింటి బాలాజీ రావు పాల్గొని మాట్లాడుతూ: జిల్లాస్థాయి టాలెంట్ టెస్ట్ వచ్చేవారం వరంగల్ లో నిర్వహిస్తారని, తదుపరి వారం రాష్ట్రస్థాయి పోటీలను నిర్వహిస్తామని తెలిపారు. మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు సన్నద్ధులు కావాలన్నారు.ఆర్గనైజర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ: ఫిజికల్ సైన్స్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన టాలెంట్ టెస్ట్ కు 15 మంది విద్యార్థులు హాజరయ్యారన్నారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థులను జిల్లా స్థాయికి ఎంపిక చేసామన్నారు. కార్యక్రమంలో ఫిజికల్ సైన్స్ రిసోర్స్ పర్సన్ కొండ కృష్ణమూర్తి, ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు గొలుసు లక్ష్మయ్య, పల్లవి,దారా అశోక్ మండల విద్యా వనరుల సిబ్బంది పాల్గొన్నారు.

# చామలేడు శ్రీశ్రీశ్రీ ఉమా మహేశ్వరస్వామి దేవాలయంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం



**గుర్రంపోడు, ఫిబ్రవరి 14, :**నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండల పరిధిలోని చామలేడు గ్రామంలో వెలసిన శ్రీశ్రీశ్రీ ఉమా మహేశ్వరస్వామి దేవాలయ తృతీయ వార్షికోత్సవం మహాశివరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఈ వేడుకల్లో భాగంగా శనివారం ఆలయ ప్రాంగణంలో భక్తులకు భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కీ.శే. పగడాల సాయిలు ముదిరాజ్ – ముత్తమ్మ మరియు కీ.శే. పగడాల అచ్చయ్య ముదిరాజ్ స్మారకార్థం, కుటుంబ సభ్యులు పగడాల దేవేందర్ – నాగేశ్వరి (సాత్విక్ శరణ్య) పగడాల పద్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం దిగ్విజయంగా జరిగింది.ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం ప్రారంభమైంది. గ్రామంలోని భక్తులతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల నుండి ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. రేపు ఆదివారం మహాశివరాత్రి పర్వదినం కావడంతో ఆలయంలో మరిన్ని ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు కొనసాగుతాయని నిర్వాహకులు తెలిపారు.

# మహాశివరాత్రి సందర్భంగా చాక్ పీస్ పై శివలింగం





**ఓదెల : ఫిబ్రవరి 14 :** పెద్దపెల్లి జిల్లా ఓదెల మండలంలోని మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మడక గ్రామానికి చెందిన ప్రభుత్వ చిత్రకళ ఉపాధ్యాయుడు ఆడెపు రజనీకాంత్ తన ప్రత్యేక ప్రతిభను మరోసారి చాటిచెప్పారు. కేవలం 1.3 సెంటీమీటర్ల ఎత్తు, 1.5 సెంటీమీటర్ల వెడల్పు కలిగిన శివలింగాన్ని సాధారణ చాక్‌పీస్‌పై గుండు పిన్ను సహాయంతో సుమారు గంటన్నర పాటు శ్రమించి సూక్ష్మ రూపంలో మలిచారు. అత్యంత నైపుణ్యం, ఓర్పు, ఏకాగ్రతతో రూపొందించిన కళాఖండం మహాశివరాత్రి సందర్భంగా భక్తులకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఇంతకుముందు కూడా శివరాత్రి సందర్భంగా 1.5 సెంటీమీటర్ల ఎత్తు గల 109 శివలింగాలను చాక్‌పీస్‌లపై తయారు చేసి ప్రశంసలు అందుకున్నారు. అదేవిధంగా ప్రపంచంలోనే అతి చిన్న జాతీయ జెండాను రూపొందించి "క్రెడెన్స్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్"లో స్థానం సంపాదించడం ఆయన ప్రతిభకు నిదర్శనం.గ్రామీణ ప్రాంతం నుంచి వెలుగొందుతున్న కళాకారుడు తన సృజనాత్మకతతో యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు. మహాశివరాత్రి శుభాకాంక్షలను తన కళారూపంలో వ్యక్తపరచిన రజనీకాంత్‌కు స్థానికులు అభినందనలు తెలిపారు.

## మహా శివరాత్రికి ముస్తాబయిన వెంకటేశ్వర స్వామి ఆలయం



**కొందుర్గు ఫిబ్రవరి 15 :** శివరాత్రి ఉత్సవాలకు ముస్తాబయిన సంజీవపురం వెంకటేశ్వర స్వామి వారి ఆధ్వర్యంలో గల కాశి విశ్వేశ్వర వారి ఆలయం 14/02/2026 శనివారం నుండి 16/02/2026 వరకు నిర్వహించడం జరుగుతుంది ఇట్టి ఉత్సవాలలో భాగంగా మొదటి రోజు గణపతి పూజ ద్వాజారోహనం అఖండ దీపారాధన స్వామి వారికి అభిషేకం జరుగుతుంది రెండవరోజు ఉదయం 5గంటల నుండి అభిషేకాలు అర్చనలు శ్రీ కాశి విశ్వేశ్వర స్వామి వారి దర్శనం జరుగుతుంది తదుపరి సాయంత్రం నుండి భక్తుల ఉపవాస విరమణ అనంతరం రాత్రి 8 గంటల నుండి భజనలు కోలాట కార్యక్రమం ఉంటుంది రాత్రి 10 గంటలకు శివరాత్రి చరిత్ర గురించి సందేశం ఇవ్వడానికి అధ్యాత్మిక వేత్త కుమారస్వామి, రావడం జరుగుతుంది తదుపరి రాత్రి 12 గంటలకు శ్రీ స్వామి వారికి అన్నమాభిషేకం అనంతరం శివ పార్వతుల కళ్యాణం ఉంటుంది 16వ తేదీన ఉదయం 6 గంటలకు అన్నదాన కార్యక్రమం జరుగుతుంది ఇట్టి కార్యక్రమం లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని దేవాలయ కమిటీ చైర్మన్ రాఘవేందర్ గౌడ్, కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు తెలిపారు.


## అందే మోహన్ కు మున్సిపల్ చైర్మన్ అవకాశం కల్పించాలి

**- చౌదర్ గూడెం కాంగ్రెస్ పార్టీ యూత్ వైస్ ప్రెసిడెంట్ పిట్ట దానెల్**



**షాద్ నగర్ ఫిబ్రవరి 15 :** మున్సిపల్ ఎన్నికలలో అత్యధిక సీట్లను గెలుచుకొని కాంగ్రెస్ మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకుంది. మున్సిపల్ ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులు చైర్మన్ ను ఎన్నుకోవాల్సి ఉంటుంది. షాద్ నగర్ పట్టణ కాంగ్రెస్ లో యువ నాయకుడు అందేమోహన్ కీలక పాత్ర పోషిస్తున్నారు. నిరంతరం షాద్నగర్ శాసనసభ్యులు ఎమ్మెల్యే శంకర్ వెంబడి ఉంటూ ఎలాంటి కార్యక్రమాలు, జరిగిన యువకులను భారీ మొత్తంలో చేర్చడంలో ముఖ్య పాత్ర పోషిస్తూ కార్యక్రమాలు విజయవంతం చేస్తున్నాడు. అదేవిధంగా మున్సిపల్ ఎన్నికల్లో 15 మంది గెలిచిన కాంగ్రెస్ అభ్యర్థులలో నుండి అత్యధిక మెజార్టీతో యువ నాయకుడు అందేమోహన్ సంచలనం సృష్టిస్తూ విజయం సాధించారు. మున్సిపల్ చైర్మన్ పదవి యువకులకే ఇవ్వాలని చౌదర్ గూడెం కాంగ్రెస్ పార్టీ యూత్ వైస్ ప్రెసిడెంట్ పిట్ట దానెల్, కోరారు. భారీ ఎత్తున యువకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, పట్టణ నాయకులు ప్రతి ఒక్కరూ అందే మోహన్ కె మున్సిపల్ పీఠం దక్కాలని పెద్ద ఎత్తున వారి అభిప్రాయం వ్యక్తం చేస్తున్నట్టు పిట్ట దానెల్ తెలిపారు,

## మహాశివరాత్రికి ముస్తాబైన ఆలయాలు



**వికారాబాద్ ఫిబ్రవరి 15 :** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని వికారాబాద్ జిల్లాలోని పలు గ్రామాలలో శివాలయాలు ముస్తాబయ్యాయి. ఈనెల 15న ఆదివారం మహాశివరాత్రి సందర్భంగా ఆలయాలలో శివరాత్రి వేడుకలకు ఆలయాలన్ని పలు గ్రామాల సర్పంచులు, అధికారులు సర్వంగా సుందరంగా ముస్తాబు చేస్తున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పోటెత్తే అవకాశం ఉండడంతో ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. శివరాత్రి రోజున ఉపవాస దీక్షలతో వచ్చే భక్తుల కోసం ఆలయాల వద్ద త్రాగునీరు, చలవ పందిళ్లు, లైటింగ్ క్యూలు ఏర్పాటు చేస్తున్నారు. కార్పొరేట్ల తో పాటు ఆలయాల చుట్టూ విద్యుత్తు దీపాలతో అందంగా ముస్తాబు చేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పటిష్ట చర్యలు తీసుకుంటున్నారు. శివరాత్రి ఉత్సవాల సందర్భంగా భారీగా భక్తులు తరలివస్తారు. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు అభిషేకాలు జరిపిస్తారు. వేల సంఖ్యలో శివ పార్వతుల కళ్యాణం మహోత్సవాన్ని తిలకిస్తారు. పలు ఆలయాల ఆవరణలో భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేయనున్న కాఫీ, టీ, చిన్న పిల్లల బొమ్మలు, చిత్రపటాలు, మిఠాయిలు, తదితరాలు విక్రయించే స్టాళ్ల ఏర్పాటు, భక్తుల వాహనాల పార్కింగ్ కు పంచాయితీ సిబ్బందితో ఆలయం వెలుపల ఉన్న స్థలాలను యంత్రాలతో చదును చేశారు. శివరాత్రికి పెద్ద సంఖ్యలో భక్తులు వస్తారని అంచనాతో ఆలయాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు పనుల్లో నిమగ్నమయ్యారు. ప్రత్యేక పార్కింగ్, పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయనున్నారు..

## 64 యేళ్ల తర్వాత 2 రాజయోగాలు.. ఈ రాశులు పట్టిందల్లా బంగారమే



జ్యోతిష్య శాస్త్రం ప్రకారం ఫిబ్రవరి నెలలో 64 సంవత్సరాల తర్వాత అరుదైన పరిణామం సంభవించబోతోంది. శనిదేవుడి సొంత రాశి అయిన కుంభరాశిలో 4 శక్తివంతమైన గ్రహాల కలయిక ఉండబోతోంది. సూర్యుడు ప్రస్తుతం కుంభరాశిలో ఉన్నాడు. శుక్రుడు, రాహువు, బుధుడు కూడా ఇదే రాశిలో సంచారం చేస్తున్నారు. వీటివల్ల శుక్రాదిత్య యోగం, త్రిగ్రాహి యోగం ఏర్పడుతున్నాయి. ఈ యోగాలతో ఏయే రాశులకు, ఎలా కలిసిరానుందనే వివరాలను తెలుసుకుందాం.మిథున రాశివిదేశాలకు వెళ్లాలనుకుంటున్నవారికి ఇప్పుడు అవకాశాలున్నాయి. గతంలో పెట్టిన పెట్టుబడుల నుంచి లాభాలున్నాయి. పిల్లలకు సంబంధించిన శుభవార్తలు అందుకుంటారు. కష్టాలన్నీ తొలగిపోతాయి. వ్యాపారస్తులు తమ వ్యాపారాలను విస్తరించడంతోపాటు కొత్త కొత్త ఒప్పందాలను కుదుర్చుకుంటారు. అలాగే పనికోసం కూడా విదేశాలకు వెళ్తారు. వృత్తిపరమైన జీవితంలో అనేక ప్రయోజనాలు దక్కుతాయి.

# ఆస్పత్రి సిబ్బంది నిర్లక్ష్యం ఓ మహిళ అదృశ్యం

**-ఆచూకీ లభించకపోవడంతో కుటుంబ సభ్యుల ఆందోళన**




**తాండూర్ ఫిబ్రవరి 14:** ఉచిత చికిత్స కొరకు వెళ్లిన ఓ మహిళ అదృశ్యమైన ఘటన వికారాబాద్ జిల్లాలో చోటుచేసుకుంది. వికారాబాద్ జిల్లా యాలాల మండలం, కిష్టాపూర్, గ్రామంలో జనవరి 29న ఓ ఆసుపత్రి సిబ్బంది ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి గ్రామ ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి కొందరిని హైదరాబాద్ రావాలి ఉచితంగా వైద్యం వైద్యం చేసి పంపిస్తామని చెప్పడంతో కిష్టాపూర్ గ్రామానికి చెందిన 15 మంది. జనవరి 30న ఆసుపత్రి వారు ఏర్పాటుచేసిన బస్సులో హైదరాబాద్ నగరంలోని బాచుపల్లి హాస్పిటల్కు వెళ్లి వైద్యం చేయించుకొని తిరిగి ఇంటికి వచ్చారు కానీ వారితో పాటు వెళ్లిన పల్లె అనంతమ్మ, అనే ఓ మహిళ (56) రాకపోవడంతో ఆందోళనకు గురైన కుటుంబ సభ్యులు వెంటనే హైదరాబాద్ నగరంలోని ఆసుపత్రికి వెళ్లి సీసీటీవీ ఫుటేజ్ పరిశీలించగా ఈ నెల 5వ తేదీన అనంతమ్మ, హాస్పిటల్ నుంచి బయటకు వెళ్లినట్లు తెలిసింది. ఆస్పత్రి యాజమాన్యం సిబ్బంది. నిర్లక్ష్యం వల్లే.. ఆమె బయటకు వెళ్లి అదృశ్యమైనట్లు కుటుంబ సభ్యులు, ఆరోపిస్తున్నారు. ఈ ఘటనపై సంబంధిత పోలీస్ స్టేషన్లో కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. అనంతమ్మ తప్పిపోయి వారం రోజులు అయినప్పటికీ ఆమె ఆచూకీ లభించకపోవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బంధువులతో కలిసి ఆస్పత్రి ఎదుట నిరసన చేపట్టిన కుటుంబ సభ్యులు, అనంతమ్మ, ఆచూకీ లభించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని కుటుంబ సభ్యులు హెచ్చరించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేట్టారు.

# పరిగిలో కాంగ్రెస్‌కు ధీటుగా నిలిచిన బీఆర్ఎస్

- ఫలించని సీఎం సభ
- గులాబీ పార్టీ వైపే ప్రజల చూపు
- 8 స్థానాలకే పరిమితమైన కాంగ్రెస్
- కాంగ్రెస్ దిగజారుడు రాజకీయాలు మానుకోవాలి
- కౌన్సిలర్ బి రవికుమార్



**పరిగి ఫిబ్రవరి 13 :** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా వికారాబాద్ జిల్లా నాలుగు మున్సిపాలిటీలకు సంబంధించి పరిగి లో భారీ బహిరంగ సభ నిర్వహించినప్పటికీ ఫలించని ఫలితం 10,వ కౌన్సిలర్ బి రవికుమార్, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరిగి, అసెంబ్లీ నియోజకవర్గంలో అధికార కాంగ్రెస్ ప్రాతినిధ్యం వహిస్తున్నది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అధికార, ధన బలాన్ని ప్రదర్శించినా కీలకమైన పరిగి మున్సిపాలిటీలో బీఆర్ఎస్, కాంగ్రెస్, కు భారీ షాక్ ఇచ్చింది. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పరిగిలో రేవంత్‌రెడ్డి పరోక్షంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. జిల్లాకు అనేక హామీలు, ప్రకటించారు. అయినప్పటికీ మున్సిపాలిటీలో 18 వార్డులు ఉండగా బీఆర్ఎస్ ఎనిమిది. స్థానాలను గెలుచుకున్నారు. మరో రెండు స్థానాల్లో బీఆర్ఎస్‌కు చెందిన రెబల్ అభ్యర్థులే విజయం సాధించారు. దీంతో కాంగ్రెస్ ఎనిమిది స్థానాలను మాత్రమే గెలుచుకుంది. ఇక్కడ ఎవరికీ స్పష్టమైన మెజార్టీ రాకపోవడంతో అధికార కాంగ్రెస్ నాయకులు, దౌం ్జన్యానికి పాల్పడుతూ కౌంటింగ్ కేంద్రం వద్దనే స్వతంత్ర అభ్యం ్థులను బెదిరించి క్యాంపునకు తరలించేందుకు తీవ్రంగా ప్రయ త్నించారు. అడ్డుకునేందుకు ప్రయత్నించినా బీఆర్ఎస్ నాయ కులపై దాడి చేసేందుకు ప్రయత్నించరంటూ మండిపడ్డారు.

**- 8 స్థానాలను 10 అని చెప్పుకుంటున్న స్థానిక ఎమ్మెల్యే**

పరిగి మున్సిపాలిటీలో ఇటీవలే జరిగిన ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీని కాదని ప్రజలు మళ్ళీ కేసీఆర్ సార్ రావాలంటూ గులాబీ పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారు. దీనిలో భాగంగానే బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థులకు ఓటు వేసి భారీ మెజార్టీతో 8 స్థానాలను గెలిపించుకున్నారు. మరో 8 స్థానాలు స్వల్ప ఓట్ల తేడాతో బిఆర్ఎస్ అభ్యర్థులు ఓటమి పాలయ్యారు. అతి తక్కువ ఓట్ల మెజార్టీతో గెలుపొందిన కాంగ్రెస్ అభ్యర్థులను వెంటేసుకొని మేము పది గెలిచామంటూ ర్యాలీలు తీయడం సిగ్గుచేటని తాజా కౌన్సిలర్ బి రవికుమార్, అన్నారు. ఇద్దరూ స్వాతంత్ర అభ్యర్థులు సైతం బిఆర్ఎస్ పార్టీ వారే వారి మద్దతు మాకే ఉంటుందని ఓటమి భయంతో పోలీసులను అడ్డుపెట్టుకొని వారిని ఎత్తుకెళ్లడం ఎమ్మెల్యే దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని రవి కుమార్, మండిపడ్డారు. ఇకనైనా స్థానిక ఎమ్మెల్యే ఇలాంటి చిల్లర రాజకీయాలు మానుకొని ప్రజలకు సరైన పాలన అందించాలని ఆయన డిమాండ్ చేశారు.

**- మరో అభ్యర్థిని ఎత్తుకొచ్చేందుకు ఎమ్మెల్యే పోలీసులతో మరో హైడ్రామా**

మరో స్వాతంత్ర అభ్యర్థిని ఎత్తుకు రావాలని పోలీసులపై ఒత్తిడి పెంచి అర్ధరాత్రి పరిగి మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి ఇంటికి పోలీసులను పంపడం నీచమైన చర్య, స్వాతంత్ర అభ్యర్థులను ఎత్తుకెళ్లడం కాదు వారి సంపూర్ణ మద్దతు ఎవరికి ఇవ్వాలో వారికి తెలుసన్నారు. మా పార్టీ అధికారంలో ఉండి మా మహేష్ రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు పరిగిలో ఎన్నడు ఇలాంటి దిగజారుడు రాజకీయాలు చేయలేదన్నారు. 30 ఏళ్లు మా పెద్ద సారు పరిగిని పాలించినప్పుడు పరిగి ఎంత ప్రశాంతంగా ఉందో గత ఐదేళ్లు మా చిన్న సారు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అంతే ప్రశాంతంగా ఉందన్నారు. మీరు అధికారంలోకి వస్తే పరిగి మొత్తం రౌడీ రాజకీయంగా మారుతుంది. మీ రౌడీ రాజకీయాలకు మీ గుండా రాజకీయాలకు భయపడే వారు లేరు ఎవరు ఇక్కడ తెలంగాణ ఉద్యమంలో భయమెరుగని పోరాటం చేసిన వాళ్ళం మీలాంటి వారు అధికారులను అడ్డుపెట్టుకొని భయపెట్టాలని చూస్తే భయపడతామా అంటూ రవికుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

**- 2014 నుండి సాగునీరు తెస్తామంటున్నారే తప్ప తేలేరు - తేరు కూడ**

2014 అసెంబ్లీ ఎన్నికలకు ముందు పరిగి నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో బ్యానర్, లు కట్టి పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు ద్వారా పరిగి ప్రాంతానికి సాగునీరు తెస్తామని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తీరా గెలిచాక ఏ గ్రామంలో అయినా ఏ సభలో అయినా ఆ ప్రస్తావనే తీసుకురాలేరు. మరోసారి పరిగి ప్రజలను మభ్య పెట్టేందుకు మళ్లీ అదే మాట చెబుతున్నారు. సిగ్గుండాలి. పదేపదే ఆ మాట చెప్పడానికి గత బిఆర్ఎస్ పార్టీ హాయంలో 90 శాతం పనులు పూర్తి చేశారు. మిగిలిన 10 శాతం పనులను పూర్తి చేయని నీచమైన పార్టీ మీ కాంగ్రెస్ అన్నారు. ఇకనైనా మీ ఉద్దెర ముచ్చట్లు మానుకొని పరిగి ప్రజలకు ఉపయోగపడే మాటలు మాట్లాడి ప్రజలకు చేస్తామన్న పనులు చేయండి. ఏద్దేవా చేశారు.

# రెగ్యులర్ గా పరోటాలను తింటున్నారా దెబ్బైపోతారండీ బాబు

పరోటా అంటే ఇష్టపడనివారు ఉండరు. రెండు తెలుగు రాష్ట్రాల్లో అనేకమంది దీన్ని చాలా ఇష్టంగా తింటారు. హైదరాబాద్ వంటి నగరాల్లో రెడీమేడ్ గా కూడా లభిస్తుంటాయి. పరోటా- ఆమ్లెట్ కాంబినేషన్ అదుర్స్. రాత్రివేళ ఓ పరోటా, అందులో ఓ ఆమ్లెట్ వేసుకుని తింటే ఇక మరేమీ అవసరం ఉండదు. ధాబాల్లో ఎక్కువగా లభిస్తుంటాయి పరోటాలు. అవి లేని ధాబాలు బహుశా ఉండవు. నేటి జీవనశైలిలో రెడీమేడ్ ఫుడ్ అలవాటు పడటం వల్ల దీనికి మంచి ఆదరణ ఉంటోంది.

నిజానికి- పరోటాల్లో క్యాలరీలు అధికం. ఎక్కువగా తినడం ఆరోగ్యానికి హానికరమే. పరోటా ప్రమాదకరంగా మారడానికి మైదానే ముఖ్య కారణం. బేకరీలలో మైదా వాడినా, పరోటాలో ట్రాన్స్‌ఫ్యాట్లున్న నూనెతో పిండి కలపడం మరింత హానికరంగా మారుతుందది. దీనిలో ఫైబర్, ప్రొటీన్ అసలు ఉండవు. అధిక క్యాలరీలు ఉంటాయి. ఇవి రక్తంలో చక్కెరను వేగంగా పెంచుతుంది. ఇవి జీర్ణక్రియను కష్టతరం చేస్తుంది. ఆరోగ్య సమస్యలకు దారితీస్తాయి. మైదాను మితంగా తీసుకోవాలి.చపాతీ, కాయిన్ పరోటాలు వంటివి లభిస్తాయి. మధ్యస్థ పరోటా (85 గ్రాములు) 245 క్యాలరీలు, కాయిన్



పరోటా (45 గ్రాములు) సగం క్యాలరీలు కలిగి ఉంటుంది. అధిక పరోటా తినడం వల్ల మధుమేహం, వాపులు, కొలెస్ట్రాల్, ఊబకాయం వంటి సమస్యలకు దారితీస్తుంది. నాన్ వెజ్, ఆమ్లెట్ వంటి అధిక క్యాలరీలు గల కూరలతో కలిపి తింటే క్యాలరీలు మరింత ఎక్కువగా పెరుగుతాయి.ఈ నేపథ్యంలో పరోటాల సంఖ్యపై జాగ్రత్త వహించక తప్పదు. ఊబకాయులు, డైట్‌లో ఉన్నవారు, రోగులు ఒక పరోటాకు మాత్రమే పరిమితం కావాలి. కరకరలాడే పరోటాలు ట్రాన్స్‌ఫ్యాట్లతో వేయించినవి కావడం వల్ల ఆరోగ్యానికి అత్యంత హానికరం. ట్రాన్స్‌ఫ్యాట్‌ల ప్రమాదాన్ని తగ్గించడానికి ఇటువంటి వాటికి దూరంగా ఉండాలి. బాగా ఆకలిగా ఉన్నప్పుడు పరోటాను ప్రధాన భోజనంగా తీసుకోకండి. ముందు ఏదైనా తిని, తర్వాత దానికి తోడుగా పరోటాను తీసుకోండి.పగటిపూట పని చేస్తుంటాం కాబట్టి ఆ సమయంలోనే పరోటాలను తినడం మంచిది. రాత్రి 6 గంటల తర్వాత దీనిని మానుకోవడం మంచిది. పరోటాలో ఫైబర్ ఉండదు. కాబట్టి ఉల్లిపాయలు, సలాడ్‌లు, పీచున్న పండ్లను ఎక్కువగా తినండి. ఇది జీర్ణక్రియను వేగవంతం చేసి, గ్యాస్ సమస్యలను నివారిస్తుంది. ఒక పరోటాకు సగం ఉల్లిపాయతో పాటు, కాయిన్ పరోటా అయితే రెండు తీసుకోవచ్చు.పరోటాలతో కలిపి తినడానికి నాన్‌వెజ్ ఫ్రై బదులు గ్రేవీ కూరలు ఎంచుకోండి. తిన్నాక వెంటనే విశ్రాంతి తీసుకోకూడదు. కొంత నడవాలి. దీన్ని తినేటప్పుడు బాగా నమలాలి. నెమ్మదిగా నమిలి తినండి. పరోటా కన్నా కూర-సలాడ్ ఎక్కువిగా తీసుకోండి. వారంలో ఒక్క రోజు మాత్రమే పరోటా తినండి, అది ఆకలికి కాకుండా కోరిక తీర్చుకోవడానికి మాత్రమే.

# శరీరంలో ఈ లక్షణాలు కనిపిస్తే, మీకు ఈ లోపం ఉన్నట్లే

శరీరంలో జరిగే అనేక చర్యలకు విటమిన్లు అవసరం. విటమిన్ బీ-కాంప్లెక్స్‌లోని ఒక కీలక విటమిన్ బీ-12. శరీరంలోని ప్రతీ కణానికి విటమిన్ బీ-12 అవసరం. ఆహారాన్ని శక్తిగా మార్చడం, కొత్త అణువులను తయారు చేయడం, కణాల్లో జరిగే రసాయన చర్యల్లో విటమిన్ బీ-12 కీలక పాత్ర పోషిస్తుంది. శరీరమంతా ఆక్సిజన్ సరఫరా చేసే ఎర్ర రక్త కణాలు ఏర్పడటానికి బీ-12 అవసరం. ఈ విటమిన్ లోపాన్ని నిర్లక్ష్యం చేయడం వల్ల మనం తీవ్ర అనారోగ్యానికి గురయ్యే అవకాశం కూడా ఉంది.శరీరంలో విటమిన్ బి12 లోపిస్తే కొన్ని సంకేతాలు స్పష్టంగా తెలుస్తాయి. వీటిని ముందుగానే గుర్తించడం వల్ల తీవ్ర అనారోగ్యానికి గురి కాకుండా మనల్ని మనం కాపాడుకోవచ్చు.



విటమిన్ బి12 లోపించడం వల్ల గాయాలు త్వరగా నయం అవ్వవు. ఎర్రరక్తకణాల ఉత్పత్తి తగ్గుతుంది. దీంతో శరీరానికి ఆక్సిజన్, రక్తం సరఫరా తగ్గుతాయి. దీంతో గాయాలు నయం అవ్వడానికి సమయం ఎక్కువగా పడుతుంది. విటమిన్ బి 12 లోపించడం వల్ల పాదాల్లో జలదరింపు ఎక్కువగా ఉంటుంది. పాదాల్లో తిమ్మిర్లు, నరాలు దెబ్బతినడం, నడవడం కష్టంగా మారడం వంటి లక్షణాలు విటమిన్ బి12 లోపంలో ప్రధాన లక్షాలు. వీటితో పాటుగా అలసిపోయినట్టుగా, శరీరం బలహీనంగా ఉన్నట్టు ఉంటుంది. నోరు నొప్పిగా ఉండడం, చర్మం సున్నితంగా మారడం, నాడీ సంబంధిత సమస్యలు తలెత్తడం, కంటిచూపు మందగించడం వంటి లక్షణాలు కూడా కనిపిస్తాయి. విటమిన్ బి12 లోపించడం వల్ల మానసిక సమస్యలు కూడా తలెత్తుతాయి.

ఈ విటమన్ లోపిస్తే ఆందోళనగా, గందర గోళంగా ఉంటుంది. చికాకు, డిప్రెషన్ వంటి సమస్యలు మరింత ఎక్కువ అవుతాయి. జ్ఞాపకశక్తి తగ్గుతుంది. మనం ప్రవర్తించే తీరు కూడా మారుతుంది. దీంతో, బీ12 తగ్గిందని గుర్తిస్తే వెంటనే అప్రమత్తం కావాల్సి ఉంటుంది. వైద్యుడిని సంప్రదించి తగిన చికిత్స తీసుకోవాలి. ఈ సమస్యతో బాధపడే వారికి ముందుగా సప్లిమెంట్స్ ను వైద్యులు సూచిస్తారు. సమస్య తీవ్రతను బట్టి వారానికి ఒక విటమిన్ బి12 ఇంజెక్షన్ ను కూడా సిఫార్సు చేస్తారు. ఇక వీటితో పాటు విటమిన్ బి12 ఎక్కువగా ఉండే ఆహారాలను కూడా తీసుకోవాలి. విటమిన్ బి12 ఎక్కువగా మాంసాహారంలో ఉంటుంది. గుడ్లు, చేపలు, మాంసం, లివర్, పీతలు, పుట్టగొడుగులు, పాలు, పాల పదార్థాలు, టోఫు వంటి ఆహారాల్లో విటమిన్ బి12 ఉంటుంది. ఈ ఆహారాలను తీసుకోవడం వల్ల విటమిన్ బి12 లోపం తగ్గడంతో పాటు భవిష్యత్తులో కూడా రాకుండా సూచిస్తున్నారు.

# పాకిస్తాన్‌తో కీలక మ్యాచ్ కోసం టీమిండియా కసరత్తు



## సమాలోచనలో హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్

## నలుగురు కీలక ప్లేయర్లను బరిలోకి దిగే చాన్స్

## నేడు కొలంబోలో పాక్‌తో ఇండియా మ్యాచ్

2026 టీ20 ప్రపంచ కప్‌లో పాకిస్థాన్‌తో జరిగే కీలక పోరుకు భారత జట్టు సిద్ధంగా ఉంది. ఈ బ్లాక్‌బస్టర్ మ్యాచ్ కోసం కోచ్ గౌతమ్ గంభీర్ ఓ మాస్టర్ ప్లాన్ రూపొందించాడు. ప్లేయింగ్ ఎలెవెన్‌లో ఒకేసారి నలుగురు మ్యాచ్ విన్నింగ్ స్పిన్నర్లను రంగంలోకి దింపేందుకు సిద్ధమయ్యాడు. అంటే, ఫిబ్రవరి 15న కొలంబోలో జరిగే మ్యాచ్‌లో కోచ్ గౌతమ్ గంభీర్ తన స్పిన్ అస్త్రాలను పాకిస్థాన్ జట్టుపై ప్రయోగించేందుకు సిద్ధమయ్యాడు. భారత స్పిన్ ఆల్ రౌండర్ వాషింగ్టన్ సుందర్ పూర్తిగా ఫిట్ గా ఉన్నాడు. జట్టులో చేరాడు. నమీబియాతో జరిగిన మ్యాచ్‌లో సుందర్‌కు ఆడే అవకాశం రాలేదు. కానీ, కోచ్ గౌతమ్ గంభీర్ ఈ యువ స్పిన్ ఆల్ రౌండర్‌ను పాకిస్థాన్‌తో జరిగే మ్యాచ్‌లో నేరుగా బరిలోకి దించవచ్చని భావిస్తున్నారు. సుందర్ తన బౌలింగ్ తోనే కాదు, బ్యాటింగ్ ఆర్డర్‌లో భారీ షాట్లు కూడా కొట్టగలడు. ఇది మ్యాచ్‌లో కీలకం అవుతుంది. 2026 టీ20 ప్రపంచ కప్‌లో తొలి రెండు మ్యాచ్‌ల్లో భారత చైనామన్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌కు అవకాశం ఇవ్వలేదు. అయితే, కుల్దీప్ యాదవ్ ఆర్. ప్రేమదాస స్టేడియంలో పాకిస్థాన్‌పై ఆడే ఛాన్స్ ఉంది. పాకిస్తాన్‌తో జరిగిన 3 టీ20 మ్యాచ్‌ల్లో కుల్దీప్ 8 వికెట్లు పడగొట్టాడు. అదే సమయంలో 6.58 ఎకానమీ రేటును కూడా కొనసాగించాడు. అందుకే కోచ్ గౌతమ్ గంభీర్ కుల్దీప్‌ను ఎలాగైనా ఆడించాలని కోరుకుంటాడు. గతంలో పాకిస్తాన్ బ్యాట్స్‌మెన్‌ను ఇబ్బంది పెట్టిన ఆర్. ప్రేమదాస పిచ్‌పై కుల్దీప్ యాదవ్ భారత్‌కు గేమ్ ఛేంజర్‌గా నిరూపించబడవచ్చు. భారత జట్టు వైస్ కెప్టెన్ అక్షర్ పటేల్ పాత్ర పాకిస్తాన్ పై చాలా ముఖ్యమైనది కానుంది. ఎందుకంటే, అక్షర్ తన ఎడమ చేతి వేలు స్పిన్ తో పాకిస్తాన్ ను ఇబ్బంది పెట్టడమే కాకుండా, బ్యాట్ తో భారీ ఇన్నింగ్స్ ఆడే సామర్థ్యం కూడా కలిగి ఉన్నాడు. పాకిస్థాన్‌తో జరిగే బిగ్ మ్యాచ్‌లో అక్షర్ పటేల్ తన నాలుగు ఓవర్లలో వీలైనన్ని ఎక్కువ వికెట్లు తీయాలని లక్ష్యంగా పెట్టుకుంటాడు. కోచ్ గౌతమ్ గంభీర్ మాస్టర్ ప్లాన్ ప్రకారం, అక్షర్ ఈ ప్రయత్నంలో కీలక ఆటగాడు కావొచ్చు.కుడిచేతి వాటం మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి స్పిన్ చాలా మంది బ్యాట్స్‌మెన్‌లకు అర్థం కాదు. అయితే, స్పిన్-ఫ్రెండ్లీ ఆర్. ప్రేమదాస పిచ్‌పై, వరుణ్ మరింత ప్రమాదకరమైన బౌలర్‌గా మారవచ్చు. పాకిస్థాన్‌తో జరిగిన నాలుగు టీ20ఐలలో వరుణ్ కేవలం మూడు వికెట్లు మాత్రమే తీసుకున్నప్పటికీ, 2026 ప్రపంచ కప్‌లో తన గణాంకాలను మార్చుకోవాలని చూస్తున్నాడు. 2026లో భారతదేశం తరపున ఐదు మ్యాచ్‌ల్లో వరుణ్ ఎనిమిది వికెట్లు పడగొట్టాడు. అతని ఎకానమీ రేటు కేవలం 7.72 మాత్రమే.



## దమ్ముంటే అభిషేక్ శర్మను ఆడించండి'

### - సూర్యకు పాక్ కెప్టెన్ సల్మాన్ అలీ ఆఘా సవాల్!

టీ20 ప్రపంచ కప్ 2026లో భాగంగా ఆదివారం కొలంబో వేదికగా జరగనున్న భారత్-పాకిస్థాన్ మ్యాచ్‌కు ముందు మైండ్ గేమ్స్ మొదలయ్యాయి. పాకిస్థాన్ కెప్టెన్ సల్మాన్ అలీ ఆఘా, టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌కు ఓ ఆసక్తికరమైన సవాల్ విసిరారు. టీమిండియా యువ ఓపెనర్ అభిషేక్ శర్మ గత నమీబియా మ్యాచ్‌కు ముందు కడుపులో నొప్పి కారణంగా దూరమైన సంగతి తెలిసిందే. అయితే పాక్ కెప్టెన్ సల్మాన్ ఆఘా మాత్రం అభిషేక్ కోలుకోవాలని, అతను భారత్ తుది జట్టులో ఉండాలని కోరుకుంటున్నట్లు వెల్లడించాడు. “అభిషేక్ శర్మ రేపటి మ్యాచ్ ఆడాలని నేను కోరుకుంటున్నాను. అతను త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నాను. మేము అత్యుత్తమ ఆటగాళ్లతోనే పోటీ పడాలనుకుంటున్నాము” అని పాక్ కెప్టెన్ సల్మాన్ అలీ ఆఘా మీడియా సమావేశంలో పేర్కొన్నాడు.గత ఆసియా కప్‌లో పహల్గాం దాడికి నిరసనగా భారత జట్టు పాక్ ఆటగాళ్లకు షేక్ హ్యాండ్ ఇచ్చేందుకు నిరాకరించిన సంగతి తెలిసిందే. ఇది అప్పట్లో పెద్ద వివాదానికి దారితీసింది. దీనిపై స్పందిస్తూ సల్మాన్ ఆఘా.. “రేపటి మ్యాచ్‌లో క్రీడా స్ఫూర్తి కనిపిస్తుందని ఆశిస్తున్నాను” అని వ్యాఖ్యానించాడు. అయితే మరి పాక్ జట్టు షేక్ హ్యాండ్ ఇవ్వడానికి సిద్ధంగా ఉందా అని అడగ్గా.. “అది రేపు తెలుస్తుంది” అంటూ దాటవేశాడు.పాక్ బౌలర్ ఉస్మాన్ తారిఖ్ విభిన్నమైన బౌలింగ్ యాక్షన్ ఇప్పుడు హాట్ టాపిక్ అయింది. అతని బౌలింగ్ యాక్షన్ అక్రమమని వార్తలు వస్తున్న నేపథ్యంలో పాక్ కెప్టెన్ సల్మాన్ అలీ ఆఘా అతనికి మద్దతుగా నిలిచాడు. “అతని యాక్షన్ ఇప్పటికే రెండుసార్లు క్లియర్ అయ్యింది. మీడియా అనవసరంగా హైప్ చేస్తోంది. యాక్షన్ క్లియర్ అయినప్పుడు ఇక చర్చ ఎందుకు” అని సల్మాన్ ప్రశ్నించాడు. ఉస్మాన్ తారిఖ్ తన వింత యాక్షన్‌తో భారత బ్యాటర్లను ఇబ్బంది పెడతాడని భావిస్తున్నారు.

## ప్రియురాలికి హార్ధిక్ పాండ్యా మరిచిపోలేని జ్ఞాపకం





ఫిబ్రవరి 15న పాకిస్తాన్‌తో హైవోల్టేజ్ ఉన్నప్పటికీ భారత స్టార్ క్రికెటర్ హార్దిక్ పాండ్యా తన గర్ల్‌ఫ్రెండ్ మహికా శర్మకు ఈ వాలెంటైన్స్ డేని మరింత ప్రత్యేకంగా మార్చారు. తన గర్ల్‌ఫ్రెండ్ పేరులోని మొదటి అక్షరం ‘వీ’ని తన మెడ వెనుక భాగంలో పాండ్యా టాటూ వేయించుకున్నాడు. ఈ టాటూను సెలబ్రిటీ టాటూ ఆర్టిస్ట్ సన్నీ భానుశాలి, లీడ్ ఆర్టిస్ట్ తుషార్ మరానే రూపొందించారు. హార్దిక్ ఎం అక్షరంతో కొత్త టాటూ మహికా శర్మపై తన ప్రేమను వ్యక్తం చేస్తోంది. ఈ వాలెంటైన్స్ డే ఆమెకు ఎప్పటికీ గుర్తుండిపోతుందని ఫ్యాన్స్ సైతం కామెంట్లు చేస్తున్నారు. టీమ్ సమాచారం ప్రకారం, హార్దిక్ పాండ్యా మొదట మహికా కోసం కేవలం ఒక చిన్న టాటూ వేయించుకోవాలని అనుకున్నాడు. కానీ వారు తమ రిలేషన్, ఒకరి గురించి ఒకరు మాట్లాడుకుంటున్నప్పుడు, ఆ ఐడియా పెద్దదిగా మారింది. చివరికి వాలెంటైన్స్ డే గిఫ్ట్ గా మారింది. టాటూలో మీరు గమనిస్తే.. 2 చిరుతపులులు ఉన్నాయి. మొదటి చిరుతపులి చాలా పవర్‌ఫుల్, నేచురల్‌గా కనిపిస్తుంది. ఇది హార్దిక్ పాండ్యా బలాన్ని, శ్రమను సూచిస్తుంది. రెండో చిరుతపులి లైన్ ఆర్ట్‌లో రూపొందించారు. ఇది మొదటి చిరుత చుట్టూ తిరుగుతున్నట్లు ఉంటుంది. తన గాళ్‌ఫ్రెండ్ మహికా పేరులోని మొదటి అక్షరం ‘వీ’ స్పష్టంగా కనిపిస్తుంది. హార్దిక్ మొదట కేవలం మహికా పేరులోని మొదటి అక్షరాన్ని మాత్రమే టాటూ వేయించుకోవాలని భావించాడని సన్నీ భానుశాలి తెలిపారు. కానీ మాట్లాడుతున్న సమయంలో వారి బంధంలోని ఒక స్పెషల్ స్టోరీ బయటకు వచ్చింది. వారు ఒకరికొకరు బలాన్ని అందించే పార్ట్‌నర్స్ కావాలని భావించారని పేర్కొన్నారు. ఈ విషయాన్ని అర్థవంతంగా చూపించడానికి చిరుతపులి టాటూ సరైన చిహ్నంగా మారింది. ఈ టాటూ కేవలం ఫ్యాషన్ కోసం మాత్రమే కాదు. కొన్ని టాటూలు కేవలం అడిగితే, లేక ఎవరైనా సూచిస్తే వేసుకుంటారు.

## కుల్దీప్ లేకుండా భారత్ మ్యాచ్ గెలవలేదు

### - టీమిండియా లిటిల్ మాస్టర్ సునీల్ గవాస్కర్

ఫిబ్రవరి 15న పాకిస్థాన్‌తో భారత్ తదుపరి మ్యాచ్ జరగనున్న నేపథ్యంలో, రెండు దేశాల అనుభవజ్ఞులు తమ తమ జట్లపై సలహాలు ఇవ్వడం ప్రారంభించారు. పాకిస్థాన్‌తో జరిగే హై-వోల్టేజ్ టీ20 ప్రపంచ కప్ మ్యాచ్ కోసం టీమిండియా తన ప్లేయింగ్ ఎలెవెన్‌లో కీలక మార్పు చేయాలని సునీల్ గవాస్కర్ సూచించారు. స్పిన్‌కు అనుకూలమైన కొలంబో పిచ్‌పై భారత్ గెలవాలంటే, అర్ష్‌దీప్ సింగ్ స్థానంలో ఈ పవర్ ఫుల్ స్పిన్నర్‌ను ఖచ్చితంగా జట్టులోకి తీసుకోవాలని స్పష్టం చేశారు.పాకిస్థాన్‌తో జరిగే మ్యాచ్‌కు ముందు భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్, లెజెండరీ వ్యాఖ్యాత సునీల్ గవాస్కర్ భారత జట్టు యాజమాన్యానికి ఒక ప్రధాన సూచన చేశారు. ఎడమచేతి వాటం ఫాస్ట్ బౌలర్ అర్ష్‌దీప్ సింగ్ ప్రస్తుతం ఫామ్‌లో లేడని గవాస్కర్ అభిప్రాయపడ్డారు. నమీబియాతో జరిగిన చివరి మ్యాచ్‌ను వివరిస్తూ, నమీబియా బ్యాట్స్‌మెన్స్ అర్ష్‌దీప్‌ను ఓడించిన విధానం, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ పూర్తి ఓవర్లు కూడా బౌలింగ్ చేయించలేకపోయాడని, పాకిస్తాన్‌తో జరిగిన మ్యాచ్‌లో అతని స్థానంలో స్పిన్నర్‌ను ఆడించాలని ఇది సూచిస్తుందని అన్నారు. హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే బౌలింగ్ చేస్తున్నప్పుడు అర్ష్‌దీప్ తన నాలుగు ఓవర్లు పూర్తి చేయలేదని సునీల్ గవాస్కర్ తెలిపారు. కెప్టెన్‌కి అతనిపై ఉన్న నమ్మకం సన్నగిల్లిందని స్పష్టంగా తెలుస్తుంది. పాకిస్తాన్ లాంటి బలమైన జట్టుతో పోటీ పడేటప్పుడు, ఒత్తిడిలో పరుగులు లీక్ చేసే బౌలర్‌తో మీరు రిస్క్ తీసుకోలేరంటూ ఎత్తిచూపాడు. గవాస్కర్ ప్రకటన సాధారణమైనది కాదు, ఎందుకంటే అతను తరచుగా జట్టు ప్రదర్శనను నిశితంగా పర్యవేక్షిస్తుంటాడు. పాకిస్థాన్‌తో జరిగే మ్యాచ్‌లు ఎల్లప్పుడూ ఒత్తిడితో కూడిన ఆట అని, శ్రీలంక పిచ్‌లు, ముఖ్యంగా కొలంబోను స్పిన్నర్లకు స్వర్గధామంగా భావిస్తారని సునీల్ గవాస్కర్ అభిప్రాయపడ్డారు. కుల్దీప్ యాదవ్ మణికట్టు స్పిన్ పాకిస్తాన్ మిడిల్ ఆర్డర్‌ను నాశనం చేసే అవకాశం ఉందని గవాస్కర్ నొక్కి చెప్పాడు.భారత్ ముగ్గురు స్పెషలిస్ట్ స్పిన్నర్లతో ఆడినప్పుడల్లా వారు విజయం సాధించారని చరిత్ర చూపిస్తుందని ఆయన అన్నారు. కుల్దీప్ యాదవ్ మ్యాచ్ విన్నర్ అని, అతను లేకుండా పాకిస్థాన్‌ను ఓడించడం కష్టమని ఆయన అన్నారు. హార్దిక్ పాండ్యా మొదటి ఓవర్ వేయడం చూస్తే, పాకిస్తాన్ మ్యాచ్ కోసం అర్ష్‌దీప్ స్థానంలో జట్టు యాజమాన్యం ఇప్పటికే ఎవరిని ఎంపిక చేస్తుందో అర్థం అవుతుందని గవాస్కర్ అన్నారు. జట్టులో కుల్దీప్ ఉండటం బౌలింగ్ కు వైవిధ్యాన్ని జోడించడమే కాకుండా వరుణ్ చక్రవర్తి, అక్షర్ పటేల్ లతో కలిసి పాకిస్తాన్ ఆటగాళ్లను ట్రాప్ చేయగలడు. దీనిని పాకిస్తాన్ బ్యాటర్స్ అధిగమించడం కష్టమని నిరూపించవచ్చు.



## ఉత్కంఠ పోరులో స్కాట్లాండ్‌పై ఇంగ్లాండ్ విజయం



టీ20 వరల్డ్ కప్‌లో భాగంగా నేడు కోల్‌కతాలో జరిగిన మ్యాచ్‌లో స్కాట్లాండ్‌పై ఇంగ్లాండ్ అద్భుత విజయం సాధించింది. 5 వికెట్ల తేడాతో స్కాట్లాండ్‌ను చిత్తుచేసింది. వెస్టిండీస్ చేతిలో ఓటమి తర్వాత డీలా పడ్డ ఇంగ్లాండ్‌కు ఈ గెలుపు టానిక్‌లా పనిచేసింది. మొదట బౌలింగ్లో అదిల్ రషీద్ మాయ చేయగా, ఛేజింగ్ లో టామ్ బాంటన్ వీరోచిత ఇన్నింగ్స్ తో జట్టును గెలిపించాడు. స్కాట్లాండ్ నిర్దేశించిన 153 పరుగుల లక్ష్యాన్ని ఇంగ్లాండ్ మరో 10 బంతులు మిగిలి ఉండగానే, 18.2 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి ఛేదించింది. ఈ గెలుపుతో ఇంగ్లాండ్ తన సూపర్-8 అవకాశాలను సజీవంగా ఉంచుకుంది. టాస్ గెలిచిన ఇంగ్లాండ్ సారథి హ్యారీ బ్రూక్ బౌలింగ్ ఎంచుకోవడంతో స్కాట్లాండ్ బ్యాటింగ్ కు దిగింది. ఇంగ్లీష్ బౌలర్ల కట్టుదిట్టమైన బౌలింగ్ ముందు స్కాట్లాండ్ బ్యాటర్లు నిలవలేకపోయారు. ఆ జట్టు నిర్ణీత 19.4 ఓవర్లలో 152 పరుగులకే ఆలౌట్ అయ్యింది. స్కాట్లాండ్ తరపున రిచీ బెరింగ్టన్ 49 పరుగులతో ఒంటరి పోరాటం చేయగా, టామ్ బ్రూస్ 24 పరుగులు జోడించాడు.

## వరుణ్ చక్రవర్తి వర్సెస్ పాకిస్థాన్..



భారత జట్టు టీ20 ప్రపంచకప్‌లో హ్యాట్రిక్ విజయాల లక్ష్యంతో శ్రీలంకలో అడుగుపెట్టింది. ఆదివారం పాకిస్థాన్‌తో జరగనున్న మ్యాచ్‌లో అందరి కళ్లు వరుణ్ చక్రవర్తిపైనే ఉన్నాయి. ప్రస్తుతం ఐసీసీ టీ20 బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో నెంబర్-1 స్థానంలో ఉన్న వరుణ్, గత ఏడాది ఆసియా కప్ ఫైనల్‌లో పాకిస్థాన్‌ను చిత్తు చేయడంలో కీలక పాత్ర పోషించి ఈ స్థానాన్ని దక్కించుకున్నాడు. అయితే, 2021లో పాక్‌తో జరిగిన ఒక చేదు జ్ఞాపకం అతడిని ఇప్పటికీ వెంటాడుతూనే ఉంది. 2021 టీ20 ప్రపంచకప్‌లో వరుణ్ చక్రవర్తి తన అరంగేట్రం మ్యాచ్‌ను పాకిస్థాన్‌పైనే ఆడాడు. అప్పట్లో అతడు కేవలం 3 అంతర్జాతీయ మ్యాచ్‌ల అనుభవంతో బరిలోకి దిగాడు. ఆ మ్యాచ్‌లో పాక్ బ్యాటర్లను కట్టడి చేయలేకపోవడమే కాకుండా ఒక్క వికెట్ కూడా తీయలేకపోయాడు. ఆ సమయంలో ఐసీసీ ర్యాంకింగ్స్‌లో అతడి స్థానం 151. ఆ టోర్నీ తర్వాత అతడి కెరీర్ దాదాపు ముగిసిపోయిందని అంతా అనుకున్నారు. వరుసగా మూడు ఏళ్లు జట్టుకు దూరమై, ఎన్నో విమర్శలు ఎదుర్కొన్నాడు.

# అట్లీ-అల్లు అర్జున్ మూవీ

## సినిమా షూటింగ్ డిలేపై అల్లు అసహనం



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తమిళ స్టార్ డైరెక్టర్ అట్లీ కుమార్ తో చేస్తున్న భారీ పాన్ ఇండియా సినిమా గురించి ఇండస్ట్రీలో ఆసక్తికరమైన చర్చ నడుస్తోంది. దాదాపు రూ.800 కోట్ల భారీ బడ్జెతో హాలీవుడ్ రేంజ్‌లో రూపొందుతున్న ఈ ప్రాజెక్ట్‌పై ఇప్పటికే ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. విజువల్ వండర్‌గా, హైఎండ్ గ్రాఫిక్స్‌తో ఈ సినిమాను తీర్చిదిద్దుతున్నట్లు సమాచారం. అందుకే ఈ సినిమాకు సంబంధించిన చిన్న న్యూస్ అయినా సోషల్ మీడియాలో క్షణాల్లో వైరల్ అవుతోంది. ట్రేడ్ వర్గాల అంచనాల ప్రకారం, ఈ సినిమా విడుదల తర్వాత ఇండియన్ సినిమా మేకింగ్ స్టైల్‌లో కొత్త ట్రెండ్ సెట్ అవుతుందని భావిస్తున్నారు. లార్జ్ స్కేల్ ప్రాజెక్ట్స్‌కు ఈ సినిమా ఫౌండేషన్‌గా మారే అవకాశం ఉందని సినీ విశ్లేషకులు చెబుతున్నారు. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా కొనసాగుతుందనే వార్తలు వినిపిస్తున్నప్పటికీ, తాజాగా ఈ ప్రాజెక్ట్‌పై మరో టాక్ ఇండస్ట్రీలో చక్కర్లు కొడుతోంది. అదేంటంటే? సినిమా షూటింగ్ అనుకున్న దానికంటే నెమ్మదిగా సాగుతుండటంతో అల్లు అర్జున్ అసంతృప్తిగా ఉన్నాడని గాసిప్స్ వినిపిస్తున్నాయి. ఎ÷–లాన్ చేసిన రిలీజ్ డేట్‌కు సినిమా పూర్తి అవుతుందా లేదా అన్న ఆందోళన కూడా బన్నీకి ఉన్నట్లు టాక్. ఈ నేపథ్యంలో మేకర్స్‌తో మాట్లాడి, మేకింగ్‌ను మరింత పక్కాగా ప్లాన్ చేసి షూటింగ్ వేగవంతం చేయాలని సూచించినట్టు ఇండస్ట్రీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. ఈ న్యూస్ ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. ఇక ఈ సినిమా తర్వాత అల్లు అర్జున్ మరో తమిళ స్టార్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ తో కూడా సినిమా చేయనున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఆ ప్రాజెక్ట్‌కు సంబంధించిన అధికారిక ప్రకటన రావడంతో ఫ్యాన్స్‌లో మరింత ఎగ్జైట్మెంట్ పెరిగింది. ఆ సినిమా కూడా భారీ పాన్ ఇండియా లెవల్‌లో తెరకెక్కనుందని టాక్ వినిపిస్తోంది. మొత్తంగా చూస్తే, అట్లీ – అల్లు అర్జున్ కాంబినేషన్ మూవీ 2027లో ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. ఈ రెండు ప్రాజెక్ట్స్ పూర్తయ్యే సరికి అల్లు అర్జున్ రేంజ్ గ్లోబల్ లెవల్‌కు వెళ్లే అవకాశం ఉందని సినీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఫ్యాన్స్ మాత్రం ఈ భారీ సినిమాల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# రూమర్స్‌పై చమత్కరించిన మృణాల్ ఠాకూర్



## ఏప్రిల్ 1న పెళ్లి నిజమే

సినీ ఇండస్ట్రీలో రూమర్స్ అనేవి కొత్త విషయం కాదు. ఇద్దరు నటీనటులు కలిసి ఒక ఈవెంట్‌లో కనిపించినా, సోషల్ మీడియాలో వారిద్దరి మధ్య ఏదో సంబంధం ఉందనే వార్తలు చక్కర్లు కొడుతుంటాయి. ఇదే పరిస్థితి ప్రస్తుతం కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ మరియు బాలీవుడ్ హీరోయిన్ మృణాల్ ఠాకూర్ విషయంలో కూడా కనిపిస్తోంది. గత కొద్ది రోజులుగా వీరిద్దరూ డేటింగ్‌లో ఉన్నారన్న ప్రచారం సోషల్ మీడియా నుంచి మెయిన్ స్ట్రీమ్ మీడియా వరకూ హాట్ టాపిక్‌గా మారింది. ఈ రూమర్స్‌కు అసలు కారణం ఒక పార్టీ. ఓ ప్రైవేట్ ఈవెంట్‌లో ధనుష్, మృణాల్ ఇద్దరూ కలిసి కనిపించడంతో మొదట సోషల్ మీడియాలో చర్చ మొదలైంది. దానికి తోడు మృణాల్ నటించిన ఓ సినిమా ఈవెంట్‌కు ధనుష్ హాజరుకావడం ఈ అనుమానాలకు మరింత బలం చేకూర్చింది. అప్పటి నుంచి వీరిద్దరూ రిలేషన్‌లో ఉన్నారని, త్వరలో పెళ్లి చేసుకోబోతున్నారనే వార్తలు వరుసగా వినిపించాయి. మృణాల్ గతంలో 'మేము కేవలం మంచి స్నేహితులమే' అని చెప్పినా కూడా ఈ ప్రచారానికి బ్రేక్ పడలేదు. కొందరు అయితే మరో అడుగు ముందుకేసి వాలెంటైన్స్ డే రోజున అంటే ఫిబ్రవరి 14న వీరిద్దరూ పెళ్లి చేసుకోబోతున్నారని కథనాలు సృష్టించారు. ఇటీవల తన హిందీ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న మృణాల్ ఠాకూర్‌ను ఈ విషయంపై ప్రశ్నించారు. ఫిబ్రవరి 14న ధనుష్‌తో పెళ్లి చేసుకుంటున్నారా?' అని అడగగా మృణాల్ నవ్వుతూ వ్యంగ్యంగా సమాధానం ఇచ్చింది. ఫిబ్రవరి 14 కాదు ఏప్రిల్ 1న చేసుకుంటానేమో. ఎందుకంటే అది ఏప్రిల్ ఫూల్స్ డే కదా!' అంటూ చమత్కరించింది. ఈ వ్యాఖ్య సోషల్ మీడియాలో వెంటనే వైరల్ అయింది. అదే ఇంటర్వ్యూలో మృణాల్ మాట్లాడుతూ, 'ఈ రూమర్స్ ఎక్కడి నుంచి వచ్చాయో కూడా నాకు తెలియదు. కొందరు 'మృణాల్ పెళ్లి అధికారికంగా ఖరారు అయింది' అంటూ ప్రచారం చేస్తున్నారు. ఇది నిజంగా భయంకరంగా ఉంది' అని చెప్పింది. ఇలా క్లియర్ క్లారిటీ ద్వారా ధనుష్‌తో పెళ్లి వార్తలకు మృణాల్ పూర్తిగా చెక్ పెట్టినట్టే అయ్యింది.

# మెగాస్టార్ మూవీ.. అనస్వరకు లక్కీ ఛాన్స్!




వరుస ఫ్లాపులతో సతమతమైన మెగాస్టార్ చిరంజీవి ఈ సంక్రాంతికి బ్లాక్ బస్టర్ హిట్‌ని సొంతం చేసుకుని మళ్లీ ట్రాక్‌లోకి వచ్చేసిన విషయం తెలిసిందే. ఆయన కథానాయకుడిగా హిట్ మెషీన్ అనిల్ రావిపూడి డైరెక్షన్‌లో తెరకెక్కిన ఫ్యామిలీ యాక్షన్ డ్రామా -మన శంకరవరప్రసాద్ గారు-. లేడీ సూపర్ స్టార్ నయనతార హీరోయిన్‌గా నటించిన ఈ మూవీ జనవరి 12న సంక్రాంతి బరిలో నిలిచిన ఫస్ట్ డే ఫస్ట్ షో నుంచే బ్లాక్ బస్టర్ హిట్ టాక్‌ని సొంతం చేసుకుని ఫ్యామిలీ ఆడియన్స్ తో పాటు మెగా ఫ్యాన్స్‌ని సమ్మోహన పరిచింది.సంక్రాంతి బరిలో ఎన్ని సినిమాలు పోటీపడినా వాటన్నింటినీ వెనక్కినెట్టి సంక్రాంతి విన్నర్‌గా నిలిచింది. చిరు కెరీర్‌లోనే అత్యధిక వసూళ్లని రాబట్టి ట్రేడ్ వర్గాలని ఔరా అనిపించింది. ఫస్ట్ షో నుంచే మంచి టాక్‌ని సొంతం చేసుకున్న ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద వరల్డ్ వైడ్‌గా రూ.300 కోట్లు రాబట్టి ఈ స్థాయిలో ఈ ఏడాది ప్రారంభంలో అత్యధిక వసూళ్లని రాబట్టిన తొలి రీజనల్ మూవీగా నిలిచింది. అంతే కాకుండా మెగాస్టార్‌లో సరికొత్త ఉత్సాహాన్ని అందించింది.ఇదిలా ఉంటే ఈ మూవీ తరువాత మెగాస్టార్ నటించిన -విశ్వంభర- రిలీజ్‌కు రెడీ అవుతోంది. త్వరలోనే దీని రిలీజ్ డేట్‌ని మేకర్స్ అధికారికంగా ప్రకటించబోతున్నారు. ఈ సినిమా రిలీజ్‌కు సిద్ధమవుతున్న నేపథ్యంలో చిరు మరో క్రేజీ మాస్ మసాలా యాక్షన్ సినిమాకు శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. డైరెక్టర్ బాబి కొల్లి డైరెక్షన్‌లో మెగాస్టార్ చిరంజీవి ఓ భారీ యాక్షన్ డ్రామా చేయబోతున్నారు. దీన్ని దళపతి విజయ్‌తో -జన నాయగన్-, యష్‌తో -టాక్సిక్- మూవీలని నిర్మిస్తున్న కె.వి.ఎన్ ప్రొడక్షన్స్ అధినేత వెంకట్ కె. నారాయణ నిర్మించబోతున్నారు.దీనికి సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ వర్క్ చాలా రోజులుగా జరుగుతోంది. -జన నాయగన్- చుట్టూ సెన్సార్ ఇబ్బందులు తలెత్తడంతో ఈ ప్రాజెక్ట్ ఆలస్యం అవుతూ వస్తోంది. ఇటీవల సెన్సార్ వివాదం ఫైనల్‌కు చేరడంతో నిర్మాత చిరు సినిమాపై దృష్టి పెట్టినట్టుగా తెలిసింది. ఈ మూవీని తండ్రీ కూతుళ్ల అనుబంధం నేపథ్యంలో పవర్ ఫుల్ స్టోరీగా తెరపైకి తీసుకొస్తున్నారు. ఇందు కోసం చిరుకు కూతురుగా ఎవరైతే బాగుంటుందని ఇప్పటికే కొంత మంది యంగ్ క్రేజీ హీరోయిన్‌ల పేర్లను పరిశీలించిన టీమ్ ఫైనల్‌గా -రేఖా చిత్రం-, ఛాంపియన్, విత్ లవ్ చిత్రాల ఫేమ్ అనస్వర రాజన్‌ని ఫైనల్ చేసినట్లుగా ఇన్ సైడ్ టాక్.కథలో కూతురు పాత్రకు అత్యంత ప్రాధాన్యత ఉండటంతో ఆ క్యారెక్టర్‌లో బాగా పాపులర్ అయిన నటి అయితే బాగుంటుందని భావించిన మేకర్స్, డైరెక్టర్ బాబి చాలా జాగ్రత్తలు తీసుకుని భావోద్వేగాలకు ప్రాధాన్యత

# ఘట్టమనేని మరో వారసుడు జయకృష్ణ ఎంట్రీ

## శ్రీనివాస మంగాపురం మూవీ పోస్టర్ విడుదల

వాలంటైన్స్ డే సందర్భంగా తెలుగు సినీ ప్రియులకు ఒక క్రేజీ అప్‌డేట్ వచ్చింది. సూపర్ స్టార్ కృష్ణ మనవడు, రమేష్ బాబు కుమారుడు జయకృష్ణ ఘట్టమనేని హీరోగా పరిచయమవుతున్న చిత్రం 'శ్రీనివాస మంగాపురం'. ఈ చిత్రానికి సంబంధించిన ఫస్ట్ లుక్ మరియు టైటిల్ పోస్టర్‌ను చిత్ర బృందం నేడు విడుదల చేసింది. విడుదలైన పోస్టర్‌లో 'ఏ భాషలో చెప్పాలి నా ప్రేమని, వెయ్యేళ్ళ నా ఈ ఎడబాటుని' అంటూ కథానాయకుడు శ్రీను మంగతో చెప్పిన డైలాగ్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఘట్టమనేని కుటుంబం నుంచి మరో వారసుడు ఈ సినిమాతో టాలీవుడ్‌లోకి అడుగుపెడుతుండడంతో మూవీపై భారీ అంచనాలు నెలకొన్నాయి. బాలీవుడ్ సీనియర్ నటి రవీనా టాండన్ కుమార్తె రాషా తడాని ఈ చిత్రంతో హీరోయిన్‌గా తెలుగు ప్రేక్షకులకు పరిచయం కాబోతుంది. ఇక ఈ సినిమాకు ఆర్ ఎక్స్ 100, మంగళవారం చిత్రాల దర్శకుడు అజయ్ భూపతి దర్శకత్వం వహిస్తున్నాడు. వైజయంతీ మూవీస్, స్వప్న సినిమా మరియు ఆనంది ఆర్ట్స్ క్రియేషన్స్ వంటి ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు.




# రోషన్ హీరోగా ఏమో ఏమో ఇది మూవీ

ఛాంపియన్ హీరో రోషన్ మేక టాలెంటెడ్ డైరెక్టర్ శైలేష్ కొలను కాంబినేషన్‌లో రూపొందుతున్న సరికొత్త చిత్రానికి 'ఏమో ఏమో ఇది' అనే క్లాసిక్ టైటిల్‌ను ఖరారు చేశారు మేకర్స్. వాలెంటైన్స్ డే సందర్భంగా శనివారం ఈ సినిమా టైటిల్‌తో పాటు 'ద ఫస్ట్ బ్రీజ్' పేరుతో ఒక చిన్న గ్లింప్స్‌ను చిత్ర యూనిట్ విడుదల చేసింది. ఇప్పటివరకు 'హిట్' సిరీస్, 'సైంధవ్' వంటి ఇంటెన్స్ క్రైమ్ థ్రిల్లర్లతో మెప్పించిన శైలేష్ కొలను, ఈసారి పూర్తి భిన్నంగా రొమాంటిక్ కామెడీ జానర్‌ను ఎంచుకోవడం విశేషం. ఈ గ్లింప్స్‌లో హీరో రోషన్ (అభయ్) తన తల్లితో అమ్మాయిల గురించి, నేటి తరం రిలేషన్ షిప్స్ గురించి చేసే కామెడీ సంభాషణలు ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. ఈ సినిమాలో రోషన్ సరసన 'కన్నప్ప' ఫేమ్ ప్రీతి ముకుందన్ (అపూర్వ పాత్రలో) కథానాయికగా నటిస్తోంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ మరియు ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 'ఖుషి', 'హాయ్ నాన్న' వంటి చిత్రాలకు అద్భుతమైన మ్యూజిక్ అందించిన హేషామ్ అబ్దుల్ వహాబ్ ఈ సినిమాకు సంగీతం సమకూరుస్తున్నారు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రాన్ని 2026 దసరా కానుకగా థియేటర్లలోకి తీసుకురావాలని నిర్మాతలు ప్లాన్ చేస్తున్నారు.




# ఫ్రీగా సినిమా చూస్తూ.. అదే సినిమాను చంపేస్తున్నారు



టాలీవుడ్ లో అద్భుతమైన చిత్రాలను తెరకెక్కించి, ప్రేక్షకుల మదిలో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్న కొద్ది మంది దర్శకుల్లో కృష్ణవంశీ ఒకరు. ఆయన తెరకెక్కించిన ఎన్నో సినిమాలు ఘన విజయాలను సాధించాయి. ముఖ్యంగా ఫ్యామిలీ ఆడియెన్స్ ని ఆయన చిత్రాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఇటీవలి కాలంలో కృష్ణవంశీ జోరు తగ్గింది. మరోవైపు, ఏదైనా సినిమా విడుదల అయిన వెంటనే... రివ్యూలు వెల్లువెత్తుతున్నాయి. వాటిలో కొన్ని నెగెటివ్ రివ్యూలు కూడా ఉంటున్నాయి. ఇలాంటి రివ్యూలు ఇచ్చే వారిపై కృష్ణవంశీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సినిమా థియేటర్లోకి వచ్చిన వెంటనే సోషల్ మీడియాలో పోస్టులు పెట్టేస్తుంటారని... ఇలాంటి వారిలో 90 శాతం మంది మూర్ఖులేనని కృష్ణవంశీ అన్నారు. టికెట్ కూడా కొనకుండా వీళ్లు ఫ్రీగా సినిమాలు చూస్తారని... వెంటనే రివ్యూలతో ప్రేక్షకులను భయపెట్టేస్తారని విమర్శించారు. వారం రోజులు ఆగితే ప్రేక్షకులు సినిమా చూస్తారని... ఈలోగానే ఆడియన్స్ ను వీళ్లు భయపెడతారని మండిపడ్డారు. సినిమా లేకపోతే మీ బతుకే లేదు... అదే సినిమాను ఎలా నాశనం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీకు సిగ్గు అనిపించడం లేదా? అని ప్రశ్నించారు. సినిమా కోసం ఎంతో మంది కష్టపడతారని... వాళ్ల కష్టాన్ని తక్కువ చేయొద్దని అన్నారు.

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com